అలాగే early dialysis లో ఇక్కడ కాకుండా peritoneal dialysis ని ప్రోత్సహించమని కోరారు. Online summary care కూడా పెట్టమని రెకమెండ్ చేశారు. తప్పకుండా గౌరవ సభ్యులు మాట్లాడిన వారందరూ effected area వాళ్లు అధ్యక్షా. వీరందరూ ఆ ప్రాంతం వాళ్లు అధ్యక్షా. నిజంగా పేరు కూడా మారిపోయింది అధ్యక్షా. దానిపేరు ఉద్యానవనం, దానిని ఉద్ధానం అని కిడ్నీకి ఒక ప్లేస్‌లాగ తయారైంది. ఈ శాసనసభలో మాట్లాడిన వారందరూ ఆ ప్రాంతం వారు కాబట్టి వారితో కూర్చొని మాట్లాడి చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే చాలా చర్యలు తీసుకున్నాం, చర్యలు తీసుకోవాల్సి వస్తే వారితో కూర్చొని మాట్లాడి చర్యలు తీసుకుంటాం.

MR.SPEAKER : Question No: 3247 Minister for Endowments.

ప్రశ్ననెం. 3247 (13) **తి.తి.దే ఆధీనంలోకి ఆంజనేయ స్వామి ఆలయం**

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి –ఎమ్మెల్యే.

గౌరవనీయులైన దేవదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలంలోని రాయల చెరువు సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసా ;

ఆ) తిరుమల తిరుపతి దేవస్థానం ఎప్పటిలోగా సదరు దేవాలయాన్ని స్వాధీనం చేసుకొని పూజలు, సేవలను నిర్వహిస్తుంది ;

ఇ) రాయల చెరువు గట్టు పై 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మించడానికి టిటిడి బోర్డు అనుమతి ఇచ్చిందా ?

దేవదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాల రావు) గారి సమాధానం :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) అవునండీ. రాయల చెరువు వద్ద 108 అడుగుల ఎత్తుతో శ్రీ ఆంజనేయస్వామి సిమెంట్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనకు టిటిడి గతంలో సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. తదనంతరం స్థలాన్ని తనిఖీ చేసిన మీదట 02-08-2016వ తేదీగల తీర్మానం నెం. 105 ద్వారా 46 అడుగుల ఎత్తుతో సదరు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం రూ.32.00 లక్షల మంజూరుకు టిటిడి ఆమోదం తెలిపింది. అయితే, అటవీ శాఖ అనుమతి లేనందువలన పని పెండింగులో ఉన్నది.

మిస్టర్ స్పీకర్ః చాంద్ బాషా..

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి)ః ధన్యవాదాలు అధ్యక్షా. అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గంలో తిమ్మమ్మ మర్రిమాను అనేది World's biggest banyan tree అధ్యక్షా. దానిని ఎండోమెంట్‌కు సంబంధించి టీటీడి ఆధీనంలోకి తీసుకోవాలని చాలాసార్లు ప్రతిపాదనలు పంపించి టీటీడి అధికారులు చూసుకొనిపోవడం జరిగింది. ఆ విషయం గౌరవమంత్రి గారికి కూడా తెలుసు. మంత్రి గారితో కూడా మాట్లాడాం. కానీ అక్కడ ఏదో సమాధి ఉంది దానిని మేము హాండోవర్ చేసుకోలేమని చెబుతున్నారు. యాక్చువల్‌గా అక్కడ సమాధులు లేవు అధ్యక్షా. పూజ చేసుకోడానికి అక్కడ గుడికట్టి పూజచేస్తున్నారు. World biggest banyan tree కాబట్టి ప్రతిఒక్క సందర్శకులు, ఎన్నో రాష్ట్రాల నుండి ఆ చెట్టును చూడడానికి అక్కడికి వస్తున్నారు.

9.30AM

కాబట్టి సందర్శకులు ప్రతీ రాష్టం నుంచి వస్తారు కాబట్టి అందుకు టిటిడి ఆధీనంలోకి తీసుకొని చేయాలని టిటిడి వారికి అభ్యర్థించడం జరిగింది. అదేవిధంగా మంత్రిగారిని కూడా అభ్యర్థించడం జరిగింది. దయచేసి తిమ్మమ్మమర్రిమాను అనేది ప్రపంచంలోనే అతి పెద్ద banyan tree కాబట్టి ప్రపంచ వ్యాప్తంగా ఉండే ప్రతీఒక్కరూ కూడా, సందర్శకులు అక్కడకు వస్తారు కాబట్టి ఆ గుడిని టిటిడి ఆధ్వర్యంలోకి తీసుకొని అది అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః శ్రీధర్ గారూ.

శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ (పెదకూరపాడు)ః అధ్యక్షా, అమరావతి మండలం, వైకుంఠపురంలో వెంకటేశ్వరస్వామి ఆలయం ఉంది. అక్కడ కొండ ఉంది. ఆ కొండ మీద టిటిడి వారి ఆధ్వర్యంలో

అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా ఉంటే ఎప్పటిలోపల అది ప్రారంభిస్తారనేది గౌరవ మంత్రివర్యులు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః సూర్యారావు గారూ.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో అనేక దేవాలయాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఆదరిస్తుంది. కొన్ని దేవాలయాలను హిందూ దేవాలయాలను, హిందూ సాంప్రదాయలను పోషిస్తున్నటువంటి గొప్ప సంస్థ. 2009వ సంవత్సరంలో అప్పట్లో ఉన్న ప్రభుత్వం శాంక్షన్ లేకపోయినా ఒక కల్యాణ మంటపం కట్టడం కోసం తూర్పు గోదావరి జిల్లా అంతర్వేది లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఏదైతే ఉందో, ఆ దేవస్థానం ప్రాంగణంలో ఒక కల్యాణ మంటపం నిర్మించడానికి ఆనాడు శంకుస్థాపన చేయడం జరిగింది. దరిమిలా నేను వచ్చి, 2014వ సంవత్సరంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చేవరకు దానిమీద ఒక్క రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదు. మంజూరు కాకుండా కేవలం శంకుస్థాపన చేసినటువంటి నేపథ్యాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. దరిమిలా దానికి డబ్బు అలాట్ చేయడం, ఆ పనిని ప్రారంభిస్తారనే అనుకునేసరికి, దేవాలయానికి గానీ, ఆప్రాంగణానికి గానీ, ఆ ప్రాంతానికి గాని సంబంధం లేని ఒక ప్రైవేటు వ్యక్తి వెళ్లి కోర్టును ఆశ్రయించడం. కోర్టు నుంచి నిర్ధిష్టమైన డైరెక్షన్ లేకపోయినా ఆ పనిని టిటిడి వాళ్లు ఎందుచేత టేకప్ చేయడం లేదో, ఎందుకు అక్కడ స్థానికంగా ఉన్న చిన్న చిన్న రాజకీయాలకు దేవస్థానం వారు గానీ, లేకపోతే ఉన్నతమైనటువంటి దేవస్థానంలో పనిచేస్తున్న అధికారులు గానీ వారికి భయపడి ఆ చారిత్రక కల్యాణ మంటప నిర్మాణాన్ని ఎందుకు కొనసాగించడం లేదో ఇప్పటికైనా మంత్రిగారు చెప్పాలి. నేను అనేకమంది అధికారుల దృష్టికి తీసుకువెళ్లాను. దయచేసి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు, టిటిడికి సంబంధించిన అధికారులు ఎవరైతే ఉన్నారో వారికి మంత్రిగారు ఆదేశాలు ఇచ్చి త్వరితగతిన ఈ పనిని ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారు.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు (తాడేపల్లిగూడెం)ః అధ్యక్షా, తిమ్మమ్మ మర్రిమానుకి సంబంధించి టిటిడి వచ్చిన రిపోర్టు అయితే అక్కడ ఒక సమాధి ఉన్న కారణంగా టిటిడి టేకప్ చేయకూడదు. మిత్రులు అక్కడ లేదు అన్నారు. తప్పనిసరిగా మరొక్కసారి ఎంక్వైరీ చేసి, తగిన నిర్ణయం తీసుకుంటాం. అలాగే మిత్రులు శ్రీధర్‌గారు అడిగిన ప్రశ్నకు వైకుంఠపురంలో

వెంకటేశ్వరస్వామివారి దేవాలయం నిర్మాణం చేయాలని సంకల్పించడం జరిగింది. దానికి సంబంధించిన ఆర్కిటెక్చర్ వర్క్‌లకు ఆదేశించడం జరిగింది. ఇవి రాగానే కాలపరిమితితో కూడిన యాక్షన్ ప్లాన్‌తో సిద్ధంగా ఉంటామని తెలియజేస్తున్నాను. అలాగే పెద్దలు సూర్యారావు గారు టిటిడి కల్యాణ మంటపం గురించి అడిగారు. తప్పనిసరిగా దీనికి సంబంధించిన సమాచారం తీసుకొని వారికి కూడా తెలియచేసి, తగిన చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ ః క్వశ్చన్ నెం.3303 మినిస్టర్ ఫర్ హెల్త్ .

ప్రశ్ననెం. 3303 (14) **ఆసుపత్రి వ్యర్థాల తరలింపు**

డా॥ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి – ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఆరోగ్య & వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలోని అనేక ఆసుపత్రులలో శాస్త్రీయ విధానాలలో పరిష్కరించని వ్యర్థాలు పర్యావరణానికి మరియు ప్రజలకు హానికరంగా ఉన్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించిందా ;

బి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటీ ?

<u>ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (శ్రీ కామినేని శ్రీనివాస్) గారి సమాధానం</u>

ఎ) అవునండీ.

బి) శాస్త్రీయ పారిశుద్ధ్య విధానాన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అమలు చేయడమవుతున్నది. అందులో జీవ–వైద్య వ్యర్థాల పరిష్కారం ముఖ్యాంశాంగా ఉంది. జీవ–వైద్య వ్యర్థాల పరిష్కారం కోసం కాలుష్య నియంత్రణా మండలి ప్రమాణాల ప్రకారం సంబంధిత జిల్లాలలోని అన్ని ఆసుపత్రులను ఏజన్సీలతో అనుసంధానించడమయింది.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (కొండేపి) ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లుగా ఈ bio medical wastage అనేది జిల్లా ఆసుపత్రుల్లో అనుసంధానం అయినది. ఈ ప్రైవేటు నర్సింగ్ హోమ్స్‌లో ఇది ఎక్కువగా వస్తుంది. ప్రత్యేకంగా చూసినట్లయితే గుంటూరు జిల్లా వాళ్ళు మా జిల్లాలో రెండు రోజులకు ఒకసారి కలెక్షన్ చేసుకుంటున్నారు. వాళ్ళు రానిరోజుల్లో మూడురోజులకు Bio Medical wastage ముఖ్యంగా ఈ బాడీ వ్యర్థం అంతా నిల్వ ఉంటుంది. దీనితోబాటు, ఈ చిన్న

ఆసుపత్రులు మండల కేంద్రాల్లో ఉన్నటువంటి నర్సింగ్‌హోముల వాళ్లు కూడా ఈ wastage ను సక్రమంగా చేయడం లేదు. పట్టణాల్లో ఉన్న ఆర్‌ఎంపి, పిఎంపి వాళ్లు ఉపయోగించిన వ్యర్థాలన్నీ తీసుకువచ్చి మున్సిపాలిటీల్లో ఉన్న డస్ట్‌బిన్స్‌లో వేస్తున్నారు. ఇది remove చేసేటప్పుడు పారిశుధ్య కార్మికులకు ఆ needles గుచ్చుకోవడం, అవి అక్కడే రెండు మూడు రోజులు ఉంటున్నాయి. మీకు కూడా తెలుసు సర్.. బ్యాక్టీరియా మనం వాడినటువంటి soil soak చేసినటువంటి linen వల్ల బ్యాక్టీరియా మల్టీప్లికేషన్ పెరగడం వల్ల వస్తున్నాయి. మనకు సంబంధించి మంత్రిగారు చెప్పినట్లు ఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల విషయంలో స్టాఫ్ inceptions కావచ్చు, రీజన్స్ ఏమైనా కావొచ్చు దీని మీద వాళ్లు దృష్టి పెట్టింది పెద్దగా లేదు. ఇండస్ట్రీస్‌లో వాళ్లు చూస్తున్నారు గానీ, ఈ Bio Medical waste మీద పొల్యూషన్ డిపార్ట్‌మెంట్ వాళ్ల సూపర్‌విజన్ చాలా తక్కువగా ఉంది. ఈరోజు వైద్య ఆరోగ్య శాఖ DMHO గానీ, డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఇందులో సభ్యులుగా ఉండి గవర్నమెంట్ ఆసుపత్రుల వరకు మాత్రమే ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ ప్రైవేటు నర్సింగ్ హోమ్స్ నుంచి ఏదైతే waste వస్తుందో దానిని వీళ్లు సక్రమంగా చేయడం లేదు. ఈ ప్రైవేటు నర్సింగ్ హోమ్స్‌లో వాళ్లు రిజిస్టర్ మెయిన్‌టెయిన్ చేయాల్సింది, అది కూడా వాళ్లు ప్రాపర్‌గా మెయిన్‌టెయిన్ చేయడం లేదు. దీనితోపాటు సిబ్బంది ఎవరైతే handle చేస్తున్నారో వాళ్లకు ఈ wastage మీద awareness క్యాంపులను కండక్ట్ చేయడం లేదు. ట్రైనింగ్ లేని వ్యక్తులను అక్కడ ఉంచినందువలన ఎట్లా దీనిని handle చేయాలనే అవగాహన లేకుండా వాళ్లకు కూడా occupational hazards వచ్చిన సందర్భాన్ని చూస్తున్నాం. దీనిమీద సమగ్రంగా ప్రభుత్వం మానిటర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.

డా.కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ప్రైవేటు ఆసుపత్రుల మీద మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌తోనూ, అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తోనూ మాట్లాడి కంపల్‌సరీ చేస్తాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రం కొత్త శానిటేషన్ పాలసీ తీసుకువచ్చిన తరువాత, టీచింగ్ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు చాలా బాగున్నాయి. ముఖ్యమంత్రిగారు ఈ రిపోర్టును చూశారు. మేము Sulabh International వాళ్లని నాలెడ్జ్ పార్టనర్స్‌గా తీసుకున్నాం. ఆ గ్యాప్‌లు గురించి చెప్పారు. 70 percent better than earlier. Public satisfaction levels are hygiene. Sanitation 95percent. Security 88percent. Pest and rodent control 84 వచ్చింది. కానీ, వీటిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌ని 35 beds, 55 beds ఆసుపత్రులకు కూడా సిఎంగారు తీసుకోమని అన్నారు. ఇప్పుడు దీనిమీద ప్రభుత్వం 200కోట్ల రూపాయలు... ఆసుపత్రుల్లో పూర్వం వెళితే లేనిపోని జబ్బులు

వస్తాయనుకునేవారు. ప్రస్తుతం శుభ్రంగా ఉన్నాయి. ఇంకా కింద లెవల్ ఆసుపత్రులకు, ప్రైవేటు ఆసుపత్రులకు కూడా తప్పకుండా తీసుకువచ్చి, మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌తోనూ అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతోనూ మాట్లాడి వాటిని కూడా ఇన్‌క్లూడ్ చేసి వాళ్ల బయో మెడికల్ వ్యర్థాలు కూడా proper గా dispose అయ్యేలా చూస్తాం.

మిస్టర్ స్పీకర్: అప్పలనాయుడు గారు.

డా. కొండపల్లి అప్పల నాయుడు (గజపతినగరం): అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అనేది మన వైద్య ఆరోగ్య శాఖలో మేజర్ పార్ట్‌గా ఉంది. ఇప్పటికే మూడున్నర సంవత్సరాల్లో మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాల్ల వల్ల ఎన్టీఆర్ ఆరోగ్య సేవ అయితేనేమి, అలాగే తల్లీ – బిడ్డ ఎక్స్‌ప్రెస్ అయితేనేమి, అనేక పథకాల వలన ప్రజలు ఒక భరోసాతో ఉన్నారు. అలాగే మన వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు కూడా ప్రతీసారి ఆసుపత్రులను inspection చేయడంలో క్వాలిటీ ఆఫ్ ట్రీట్‌మెంట్ అయితే మన రాష్ట్రంలో ఇంప్రూవ్ అయ్యిందని ఖచ్చితంగా చెప్పగలం. అందులో అనుమానం లేదు. అయితే ఇక్కడ ఈ బయో వేస్ట్ మెనేజ్‌మెంట్‌లో అయితే కొంచెం మనం concentrate చేయగలిగితే చాలా వరకు ఇబ్బందుల నుంచి బయట పడవచ్చు. జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రుల్లో చూసుకుంటే మంత్రిగారు చెప్పినట్లుగా అన్నీ కూడా సక్రమంగా జరుగుతున్నాయి. సిహెచ్‌సిల్లో అడుగుదామని అనుకున్నాను. వారు రిప్లైలో చెప్పారు. సిహెచ్‌సిలో ఉంది. అలాగే పిహెచ్‌సిల్లో కూడా ఈ బయో వేస్ట్ మెనేజ్‌మెంట్ కంపల్‌సరీ రావాల్సినవసరం ఉంది. ఎందుకంటే, మీకు కూడా తెలుసు. మీరు కూడా వృత్తి రీత్యా మా అందరికన్నా మంచి ప్రాక్టీస్ చేసిన డాక్టర్ మీరు. ఏదైతే ఈ బయోవేస్ట్ వల్ల మనం ప్రాపర్‌గా మేనేజ్‌మెంట్ చేయకపోతే hospital associational deceases రావడానికి అవకాశం ఉంది.

ఉ.9.40

అందుకే ఇన్‌స్టిట్యూషన్స్‌నుంచి పిహెచ్‌సిలవరకు కచ్చితంగా ప్రాపర్ మేనేజ్‌మెంట్ జరగాలి. ఒకవైపు ప్రభుత్వ ఆసుపత్రులలో వేస్ట్ మేనేజ్‌మెంట్ జరగాల్సి ఉన్నా ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లలో చాలావరకు వేస్ట్ మేనేజ్‌మెంట్ కచ్చితంగా జరగడంలేదనే భావన ఉంది. దీనివలన హాస్పిటల్ అసోసియేటెడ్ వ్యాధులు వస్తే మేనేజ్‌మెంట్ కూడా కష్టమే. గత మూడున్నర సంవత్సరాలలో వైద్య ఆరోగ్య శాఖ బాగా పనిచేసినందువల్ల ప్రజలు భరోసాతో ఉంటున్నారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ కూడా సక్రమంగా చేస్తే ప్రజలు ఇంకా భరోసాగా ఉండగలుగుతారని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

ప్రైవేట్ ఆసుపత్రులలో పది నుంచి ఇరవై పడకల ఆసుపత్రులు మండల కేంద్రాలలో చాలా ఉన్నాయి. కానీ అక్కడ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏమీ జరగడంలేదు. కచ్చితంగా వారు వేస్ట్ మేనేజ్‌మెంట్ చేయాల్సిన బాధ్యత ఉందని మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో పసుపు రంగు, ఎరుపు రంగు, నీలిరంగు బాక్సులు ఉంటాయి. వాటిలో సాఫ్ట్ ఆబ్జెక్ట్‌లను చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేయాలి. నీడిల్స్‌ను మనం సరిగా హ్యాండిల్ చేయలేకపోతే వాటిని డిస్పోజ్ చేసేటప్పుడు వ్యాధులు రావడానికి అవకాశం ఉంది కాబట్టి ఆ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముంది. అలాగే ఈ మధ్య కాలుష్య నియంత్రణ మండలి నార్మ్స్ తీసుకుంటే డిస్పోజబుల్ వేస్ట్ విషయంలో కాలుష్య నియంత్రణ మండలి సరిగా నిర్వహించలేకపోతున్నదనే భావన ఉంది. ఎందుకంటే వారికి సరైన అవగాహన లేనందున పొల్యూషన్ బోర్డు ఈ విషయంలో కొంచెం కఠినంగా చర్యలు తీసుకొని ప్రైవేట్ ఆసుపత్రులు కూడా దీనిని తప్పనిసరిగా అమలుపరచాలనే విధానం రూపకల్పన చేస్తే బాగుంటుంది. గత మూడున్నర సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖ కృషి వలన మనం ప్రజలకు బాగా చేరువయ్యాం. ఇవి కూడా చేయగలిగితే ఇంకా బాగుంటుందని మీద్వారా మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

డా.బి.జయనాగేశ్వరరెడ్డి (ఎమ్మిగనూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు ముఖ్యమంత్రిగారి సంకల్పం ఆరోగ్యాంధ్రప్రదేశ్. గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ ఆసుపత్రులలో శానిటేషన్ విషయంలో జీవో జారీ చేశామని చెప్పారు. మా ఎమ్మిగనూరులోని 50 పడకల ఆసుపత్రి చాలా విశాలమైన ప్రాంగణంలో ఉంది. ఆ ఆసుపత్రిలో శానిటేషన్ విషయమై నేను పలుమార్లు మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను. శానిటేషన్‌ను ఔట్‌సోర్సింగ్ చేసినందున ఆ సంస్థకు ఎంత నిధులు కేటాయించాం, ఆ సంస్థలో శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారో లేదో కూడా అర్థం కావడంలేదు. ఈ విషయాన్ని పలుమార్లు జిల్లా కలెక్టర్‌గారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. హెచ్‌డిఎస్ మీటింగ్‌లో కూడా పలుమార్లు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా పెట్టాలని చెప్పినా కూడా వాటిలో మార్పు రావడంలేదు. జీవోలు జారీచేశామని మంత్రిగారు చెబుతున్నారు. ఔట్‌సోర్సింగ్ సంస్థ సక్రమంగా విధులు నిర్వర్తించకపోతే చర్యలు తీసుకొనే విషయంలో గానీ, చాలా నిధులు శానిటేషన్‌కు కేటాయిస్తున్నా కూడా శానిటేషన్ విషయంలో మార్పు లేదు. హాస్పిటల్ అప్‌లిఫ్ట్‌లో గానీ, పరిసరాల పరిశుభ్రతలో గానీ మార్పులేదు. మార్చురీలో డెడ్‌బాడీలతోబాటు శానిటేషన్ వేస్ట్ ఉంటుంది. ఆ వేస్ట్‌ను డిస్పోజ్ చేసే విషయంలో కూడా ఇంకా క్లారిటీ లేదు. గౌరవసభ్యులు చెప్పినట్లు ఆక్యుపేషనల్ హజార్డ్స్ వచ్చే అవకాశాలు చాలా ఉన్నాయి. ఔట్‌సోర్సింగ్ సంస్థలు శానిటేషన్ విషయంలో సక్రమంగా

పనిచేసేటట్లు చూడాల్సిన అవసరముంది. ఎంత నిధులు కేటాయించినదీ స్థానిక శాసనసభ్యులకు, హెచ్‌డిఎస్ సభ్యులకు తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్‌: బయోమెడికల్ వేస్ట్‌కు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రులకన్నా కూడా ప్రైవేట్ ఆసుపత్రులు, కార్పోరేట్ ఆసుపత్రులు ఎక్కువగా ఉన్నాయి. మీరు ప్రభుత్వ ఆసుపత్రుల విషయంలో చర్యలు తీసుకున్నా కూడా కార్పోరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల విషయంలో కొంత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరముంది.

డా.కామినేని శ్రీనివాస్‌: అధ్యక్షా, బయోమెడికల్ వేస్ట్ విషయలో ఆసుపత్రులన్నింటిలోనూ మూడు రకాల డస్ట్‌బిన్లు పెడతాం. బయోమెడికల్ వేస్ట్‌లో డెలివరీ అయ్యేటప్పుడు వచ్చే వేస్ట్ అంతా పసుపు డస్ట్‌బిన్‌లో వేయాలి. ఎరుపు బిన్‌లో ప్లాస్టిక్, ఇతర మెటీరియల్ వేయాలి. వైట్ బిన్‌లో నీడిల్స్‌లాంటివి వేస్తారు. ప్రైవేట్ ఆసుపత్రుల విషయంలో డిహెచ్‌ఎంఓలకు చెప్పి కాలుష్య నియంత్రణా మండలి అధికారులతో సమన్వయం చేసుకొని ఇతర అవసరమైన శాఖలతో ఒక సమావేశం నిర్వహించి పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

ప్రశ్ననెం. 3300 (15) **కల్తీ ఆహార పదార్థాలు**

శ్రీ కలమట వెంకట రమణ మూర్తి – ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో కల్తీ ఆహార ఉత్పత్తులను విక్రయిస్తున్నరన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

ఆ) కల్తీ ఆహార ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిపై ఇటీవల ఏవేని దాడులు నిర్వహించడం జరిగిందా ;

ఇ) కల్తీ ఆహార ఉత్పత్తుల విక్రయాన్ని నిరోధించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?

గౌ. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి (డా.కామినేని శ్రీనివాస్) గారి సమాధానం

అ) అవునండీ.

ఆ) అవునండీ, వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఇ) అన్ని రకాల ఆహార పదార్థాల కోసం నిర్ధారించిన లక్ష్యం ప్రకారం శాంపిళ్లను సేకరించి, విశ్లేషణ నివేదిక ప్రకారం చర్యను తీసుకోవాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారికి ఎప్పటికప్పుడు ఆదేశాలను జారీ చేయడమయింది. అంటే, నాసిరకం శాంపిళ్ల విషయంలో సంబధిత న్యాయనిర్ణయ అధికారి కోర్టులో ప్రాసిక్యూషన్‌ను ప్రారంభించడం, సురక్షితం కాని శాంపిళ్ల విషయంలో ప్రాసిక్యూషన్లను జారీ చేసి, సంబంధిత జ్యాడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులలో దాఖలు చేయడమయింది.

అనుబంధం -1

గౌరవనీయులైన శాసనసభ్యులు శ్రీ కలమట వెంకట రమణ మూర్తిగారు ఇచ్చిన ప్రశ్న నెం.3300 లోని (బి) ఖండానికి సమాధానం :

క్రమం తప్పని తనిఖీలతోపాటుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమలు అధికారుల సేవలను వినియోగించుకుంటూ బృందాలుగా ఏర్పడి, ప్రత్యేక దాడులను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ఆహార భద్రత కమీషనరును ఆదేశించడమయింది.

1. 2016, నవంబరు నెలలో, రాష్ట్రంలో ఎఫ్ఎస్ఓలు అందరినీ డిప్యూట్ చేస్తూ గుంటూరు పట్టణంలో ప్రత్యేక దాడులను నిర్వహించి, 97 కారం/మిర్చి శాంపిళ్లను సేకరించడమయింది. వాటిలో 17 శాంపిళ్లు సురక్షితం కానివని ప్రకటించి, గుంటూరు ఫస్ట్ జ్యాడీషియల్ మేజిస్ట్రేటు కోర్టులో కేసులను దాఖలు చేయడమయింది. జాయింట్ కలెక్టర్ కోర్టులో 37 కేసులను నాసిరకం/ బ్రాండెడ్‌వి కానివిగా ప్రకటించి దాఖలు చేయడమయింది.
2. 2016, డిసెంబరు నెలలో, అనకాపల్లి బెల్లం వ్యాపారులపై ప్రత్యేక దాడులను నిర్వహించి, 12 బెల్లం శాంపిళ్లను సేకరించడమయింది. వీటిలో 6 శాంపిళ్లు సురక్షితం కానివని ప్రకటించి, 3 శాంపిళ్లు నాసిరకమైనవిగా ప్రకటించడమయింది. సురక్షితం కాని 6 శాంపిళ్లలో ఫస్ట్ క్లాస్ జ్యాడీషియల్ మేజిస్ట్రేటు కోర్టులో కేసులను దాఖలు చేయడమయింది.
3. 2017, ఫిబ్రవరి నెలలో విజయవాడ పట్టణంలో 22 నెయ్యి శాంపిళ్లను సేకరించి, 3 శాంపిళ్లను సురక్షితం కానివిగా ప్రకటించి, ఫస్ట్ క్లాస్ జ్యాడీషియల్ మేజిస్ట్రేటు కోర్టులో కేసులను దాఖలు

చేయడమయింది. 7 శాంపిళ్లను నాసిరకమైనవిగా ప్రకటించి, జాయింట్ కలెక్టర్ కోర్టులో కేసులను దాఖలు చేయడమయింది.

4. 2017, ఆగస్టు నెలలో గుంటూరు పట్టణంలోని ఆహార భద్రతా అధికారులందరినీ డిప్యూట్ చేస్తూ తయారీ ప్యాకింగ్ యూనిట్ల నుండి 36 కారం శాంపిళ్లను సేకరించడమయింది. వాటిలో 2 శాంపిళ్లను నాసిరకమైనవిగానూ, 15 శాంపిళ్లు బ్రాండెడ్‌వి కానివిగా ప్రకటించడమయింది. చట్టంలో పేర్కొన్న శాసనబద్ధ కాలం పూర్తయిన తర్వాత, 17 కేసులన్నింటిలో తీర్పుల కోసం జాయింట్ కలెక్టర్ కోర్టు సమక్షంలో దాఖలు చేయడమవుతుంది.

అనుబంధం-2

01-04-2017 నుండి 30-09-2017 వరకు ఆహార భద్రత అధికార్లు నిర్వహించిన నిరంతర దాడుల వివరాలు

వరుస సంఖ్య	జిల్లా	సేకరించిన శాంపిళ్ల మొత్తం సంఖ్య	కనుగొన్న శాంపిళ్లు			జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేటు కోర్టులో దాఖలైన కేసుల సంఖ్య (క్రిమినల్ కేసులు)	జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేటు కోర్టులో పరిష్కారమైన కేసుల సంఖ్య (క్రిమినల్ కేసులు)	న్యాయ నిర్ణయ అధికారి (జెసి) కి దాఖలు చేసిన కేసుల సంఖ్య (సివిల్ కేసులు)	న్యాయ నిర్ణయ అధికారి పరిష్కరించిన కేసుల సంఖ్య (సివిల్ కేసులు)	విధించిన జరిమానా (రూ.లక్షలలో)
			సురక్షితం కానివి	నాసిరకం/ బ్రాండెడ్ వి కానివి	మొత్తం					
1	శ్రీకాకుళం	190	12	13	25	10	Nil	20	Nil	Nil
2	విజయనగరం	127	12	8	20	12	Nil	12	Nil	Nil
3	విశాఖపట్నం	281	21	37	58	15	Nil	45	45	2,00,00,00
4	తూర్పు గోదావరి	103	9	12	21	5	Nil	12	12	3,29,500
5	పశ్చిమ గోదావరి	188	15	23	38	11	Nil	17	17	8,00,000
6	కృష్ణా	192	27	34	61	6	Nil	40	35	25,00,000
7	గుంటూరు	203	18	25	43	13	Nil	10	3	60,000
8	ప్రకాశం	154	16	24	40	9	Nil	25	25	5,10,000
9	నెల్లూరు	110	9	9	18	5	Nil	10	Nil	Nil
10	చిత్తూరు	102	14	13	27	4	Nil	8	Nil	Nil
11	వైఎస్ఆర్ కడప	54	11	2	13	2	Nil	35	Nil	Nil
12	కర్నూలు	151	11	11	22	3	Nil	Nil	Nil	Nil
13	అనంతపురము	70	11	19	30	1	Nil	4	Nil	Nil
మొత్తం		**1925**	**186**	**230**		**96**	**0**	**238**	**137**	**61,99,500**

శ్రీ కలమట వెంకట రమణమూర్తి (పాతపట్నం): అధ్యక్షా, ప్రపంచ వ్యాప్తంగా అలాగే మన రాష్ట్రంలో కూడా ఏ మూల చూసినా కూడా కల్తీ జరుగుతున్నది. ఏ ఒక్క విషయంలో కూడా కల్తీ లేకుండా ఉండడంలేదు. ముఖ్యంగా మా గిరిజన ప్రాంతంలో అన్నీ కల్తీ వస్తువులే అమ్మకాలు జరుగుతున్నాయి. సరైన పర్యవేక్షణ లేదు. గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను మేం పంపించామని చెబుతున్నారు. ప్రత్యేకంగా చెప్పాలంటే మా శ్రీకాకుళం జిల్లాలో ఇద్దరు మాత్రమే Food Inspectors ఉన్నారు. తేది: 1.4.2017 నుంచి 30.9.2017వరకు రాష్ట్రం మొత్తం మీద 1925 శాంపిల్స్ తీశామని మంత్రిగారు చెప్పారు. ఇందులో కేవలం 5 శాతం మాత్రమే జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో కేసులు వేశారు. 238 కేసులు జాయింట్ కలెక్టర్‌గారి కోర్టులో ఉంటే వాటిలో 137 కేసులలో మాత్రమే జరిమానా విధించారు. కల్తీ అంటే మానవ ప్రాణాలతో చెలగాటం కాబట్టి కల్తీ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. నిన్న గుంటూరులో ఆహారపదార్థాల కల్తీ విషయంలో ఒక వార్త వచ్చింది. కారం నుంచి ఏది చూసినా కల్తీనే. మంత్రిగారు గత ఆరు నెలలనుంచి నమోదైన కేసులను మాత్రమే చెప్పారు. గత కొన్ని సంవత్సరాలనుంచి ఎన్ని కేసులు నమోదయ్యాయి? అలా నమోదైన కేసులలో ఏ ఒక్కరికీ కూడా శిక్ష పడలేదు. కేవలం పెనాల్టీలు మాత్రమే విధిస్తున్నారు, కేసులు మూసివేస్తున్నారు. దీనివలన మానవ సమాజానికే భవిష్యత్తులో ఇబ్బంది ఏర్పడుతుంది. ఎరువులు, పురుగుమందులతోబాటు మానవులు వినియోగించే మందులు కూడా కల్తీ అవుతున్నాయి. గౌరవ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో దృష్టి పెట్టాలి. శాసనసభ కూడా ఈ విషయంలో అవసరమైన నిర్ణయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం): అధ్యక్షా, కల్తీకి ఏదీ కాదు అనర్హం. రాష్ట్రంలో కల్తీ కానిది ఏదీ కనబడడంలేదు. ఒకతను ఆత్మహత్య చేసుకోవాలనుకొని పురుగుల మందు తాగాడు. చనిపోయాననుకున్నాడు కానీ చనిపోలేదు. ఎందుకంటే పురుగుమందులో కల్తీ జరిగింది. డాల్డా, వెన్న, పాలు సహా ఆహారపదార్థాలన్నీ కూడా కల్తీ అవుతున్నాయి. సమగ్రమైన చట్టాలున్నా కూడా సరిగ్గా అమలుచేయకపోవడంవల్ల కల్తీ ఎక్కువగా జరుగుతున్నది. కారం, పసుపు కూడా కల్తీ అవుతున్నాయి. గుంటూరు జిల్లాలో మొత్తం కల్తీ అవుతున్నాయి. చివరికి మందులు కూడా కల్తీ అవుతున్నాయి. ఆ విధంగా కల్తీ జరుగుతుంటే ఆరోగ్యశాఖ మంత్రి గారు ఎన్ని ఆసుపత్రులు పెంచినా సరిపోవు. కల్తీవలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కేసులు మాత్రం పెరుగుతున్నాయి. Food Inspectors సరిగా తనిఖీలు చేయడంలేదు. Food Inspectors, Samples తీసేవారి మీద ముందు ఎ.సి.బి. కేసులు పెడితే బాగుంటుంది. వాళ్ల దగ్గరే కోట్ల రూపాయల అక్రమ సంపాదన ఉంది.

9.50 AM

ఎందుకంటే సరైన చర్యలు లేవు. ప్యాకేజ్డ్ కమాడిటీ యాక్టు ఉన్నా కూడా దానిని కూడా నిర్వీర్యం చేస్తూ ముందుకు వెళుతున్నారు. మీరు గతంలో కూడా చూశారు. పల్వరైజింగ్ మిల్సులో ఎరువులు, పురుగు మందులను ఏ విధంగా కల్తీ చేశారో గతంలో మనం చూశాం. మేము కోరేది ఒక్కటే. మానవ మనుగడకు ఇబ్బందిగా మారిన ఈ కల్తీని నిరోధించకపోతే ఎన్ని వేల కోట్ల రూపాయలు మనం ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టినా ఉపయోగం లేదు. ఎక్కడ మూలం ఉందో అక్కడ మందు వేస్తేనే గానీ మొత్తం సర్దుకునే అవకాశం లేదు. దీని మీద మంత్రి గారిని కోరేది ఒకటే. దయచేసి మీరు ఫుడ్ కంట్రోల్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాల్సిన అవసరముంది. ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోరు. మునిసిపాలిటీల్లో గానీ, గ్రామాల్లో గానీ, పంచాయతీలకు అధికారాలున్నా వారు చర్యలు తీసుకోరు. మునిసిపాలిటీల్లో శానిటరీ ఇన్స్పెక్టర్లున్నా వాళ్లు మామూళ్లు తీసుకోవడమే గానీ ఎలాంటి చర్యలు తీసుకోరు. అధ్యక్షా, మీరు చూశారు. మాంసంలో కూడా కల్తీ జరుగుతోంది. మాంసం కల్తీ చేసి, నిలబెట్టి కుళ్లిపోయిన మాంసాన్ని అమ్ముతుంటే చర్యలు తీసుకోరు. ఇవన్నీ మనం నిత్యం చూస్తున్నాం. దయచేసి దీనిమీద సమగ్రంగా ఆలోచించకపోతే మన రాష్ట్రమే కాదు, దేశం కూడా నష్టపోయే ప్రమాదం ఉంది. దీనిని కంట్రోల్ చేయడం కోసం అవసరమైతే కఠిన చట్టాలు తీసుకుని రండి. దోషులు బెయిల్ తెచ్చుకుంటున్నారు, హాపీగా తిరుగుతున్నారు. దొంగలు, దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు అయిపోతున్నది. దానిమీద సరైన నిర్ణయం తీసుకోవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు రమణమూర్తి గారు, బుచ్చయ్య చౌదరి గారు చెప్పినట్లుగా మన రాష్ట్రంలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇప్పటికే కేబినెట్‌లో చెప్పి పెంపుదల కొరకు ఆర్థిక శాఖ అనుమతికి పంపించాం. 28 మంది ఇన్స్పెక్టర్లు మాత్రమే ఉన్నారు. ఒక యాక్టును కూడా తీసుకుని వచ్చి....ఫుడ్ అండ్ డ్రగ్ మన రాష్ట్రంలో డిఫరెంట్‌గా ఉన్నాయి. యాక్టివిటీస్ ఒకేలా ఉంటాయి. అందువలన ఆ రెండింటిని కలిపి ఒక యూనిట్‌గా చేసి వాళ్లకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయాలని అనుకుంటున్నాం. మందుల రాకెట్.... నిజంగా నిన్న గుంటూరు దుర్గా మెడికల్స్ అనే వాళ్లు తయారు చేసిన మందులో ఒక్క శాతం కూడా నిజమైన మందు లేదు. వాళ్లు కల్తీ మందు తయారు చేసి కెమికల్ నేమ్‌కి సిమిలర్‌గా ఉండే నేమ్ పెట్టి చేస్తున్నారు. వీళ్లని అరెస్టు చేస్తున్నారు. వీళ్లకి నంద్యాలలో బ్రాంచ్ ఉంది. అక్కడ నుంచి హైదరాబాద్, అక్కడ నుంచి ఉత్తరాఖండ్‌కు కూడా విజయవాడ నుంచి పోలీసులు, డ్రగ్స్ డిపార్ట్‌మెంటు వాళ్లు వెళ్లి సంబంధీకులను అరెస్టు చేసి తీసుకుని వస్తున్నారు. ట్రైబల్

ఏరియాల్లో అమ్మే ఆహార పదార్థాలను కూడా తనిఖీ చేయమని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌కి, ఇతర అధికారులకు చెప్పడం జరిగింది. 2016 నుంచి గుంటూరులో 97 శాంపిల్స్ నుంచి మిర్చి తీస్తే దాంట్లో 17శాంపిల్స్ సురక్షితం కాదు, 37 శాంపిల్స్ నాసిరకంగా ఉన్నాయి. వీటి మీద కేసులు పెట్టడం జరిగింది. అలాగే 2017లో అనకాపల్లిలో బెల్లం వ్యాపారుల మీద దాడులు జరిపి 12 శాంపిల్స్ సేకరిస్తే 6 శాంపిల్స్ సురక్షితం కాదు, 3 శాంపిల్స్ నాసిరకంగా వచ్చాయి. 2017 ఫిబ్రవరి నెలలో ఇక్కడ 22 శాంపిల్స్ నెయ్యి తీస్తే 3 శాంపిల్స్ సురక్షితం కాదు, 7 శాంపిల్స్ నాసిరకం. అవి కొన్ని జె.సి.కోర్టులో ఉన్నాయి. కొన్ని ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో ఉన్నాయి. కేసు యొక్క తీవ్రతను బట్టి ఆ కోర్టుల్లో ఉన్నాయి. 2017లో మరలా 36 శాంపిల్స్ కారం తీస్తే వాటిలో 2 శాంపిల్స్ నాసిరకం, 15 శాంపిల్స్ బ్రాండెడ్‌వి కానివిగా ఉన్నాయి. వాటన్నింటి మీదా కేసులు పెట్టి చర్యలు తీసుకుంటున్నాం. సభ్యులు చెప్పినట్లుగా తప్పకుండా ఇవాళ డిపార్ట్‌మెంటుకు ఎన్‌ఫోర్స్‌మెంటు పెంచుకోవలసిన అవసరముంది, రిక్రూట్‌మెంటు చేసుకోవలసిన అవసరముంది. తప్పకుండా పెంచుకుని తగు చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తాం.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా, జడ్జిగారు అప్పుడప్పుడు సైలెన్స్ సైలెన్స్ అని కొడుతుంటారు. సభలో అటువంటి పరిస్థితి ఏర్పడిందేమోనని నా అనుమానం. సభలో సభ్యులందరూ చాలా విస్తృతంగా మాట్లాడుకుంటున్నారు. అధ్యక్షా, ఈ రాష్ట్రమే ఒక కల్తీ అయిపోయింది. తినుబండారాల దగ్గరి నుంచి..... (ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం) చెబుతాను. అన్నీ చెబుతాను. నేను కూడా కల్తీయే. మీరూ కల్తీయే. అందరూ కల్తీయే. అధ్యక్షా, రాష్ట్రంలో కల్తీగా ఎయిర్ పొల్యూషన్ ఉంది. రాష్ట్రంలో గాలి లేదు. మొత్తం అంతా పొల్యూషన్. విశాఖపట్టణంలో సముద్రం అంతా పొల్యూషన్. పొల్యూటెడ్ వాటర్‌ని సముద్రంలోకి వదులుతున్నారు. కాబట్టి నీటి కాలుష్యం, ధ్వని కాలుష్యం, గాలి కాలుష్యం. మీరందరూ సత్యశీలురు (అధికారపక్ష సభ్యుల నుద్దేశించి). అధ్యక్షా, దిల్లీలో కాలుష్యం ఉంది. ఇక్కడ మన రాష్ట్రంలో కాలుష్యం లేకుండా చూసుకోవలసిన బాధ్యత ఉంది. అందుకనే చెబుతున్నాను. గాలి, నీరు ఇవన్నీ మన చేతుల్లో లేనప్పటికీ దారుణమేమిటంటే ఎక్కడ చూసినా కల్తీ ఉంది. కల్తీ కారం, కల్తీ పాలు, కల్తీ నూనె, కల్తీ మందులు, కల్తీ విత్తనాలు ఇవన్నీ మా మంత్రి గారి శాఖ పరిధిలో ఉన్నాయి. పాపం ఆయనేం చేస్తారు? ఆయనకు స్టాఫ్ తక్కువ. అధికారులు లేరు, ఫుడ్ ఇన్స్పెక్టర్లు లేరు. ఇన్స్పెక్టింగ్ ఏజెన్సీస్ లేవు. ఇంత పెద్ద ఆంధ్ర రాష్ట్రంలో 25 మంది ఫుడ్ ఇన్స్పెక్టర్లున్నారు. దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరముంది. పచ్చళ్లు కల్తీ, ఆఖరికి పశువులు తినే పశుగ్రాసం కూడా కల్తీయే. పప్పులు కల్తీ, ఆటోమొబైల్ పరికరాలు కల్తీ, ఎరువులు, విత్తనాలు కల్తీ, పురుగు మందులు కల్తీ, ఇంజిన్ ఆయిల్ కల్తీ, కల్తీ బిస్కెట్లు, ఆఖరుకి పూజ చేసుకుందామంటే పసుపు కూడా కల్తీ.

తినుబండారాలు కూడా కల్తీ. ఆఖరుకి చెప్పవచ్చో లేదో తెలియదు గానీ సోడాలు కూడా కల్తీ అవుతున్నాయి. ఈ మధ్య అందరూ చెబుతున్నారు. రాయల్ సెల్యూట్, షివాస్ రేగల్, బ్లూ లేబుల్ ఇవన్నీ ఖరీదైన ఐటమ్స్. వాటిలో కూడా కల్తీ చేస్తున్నారు. చివరకు అమ్మేవాళ్ల లైసెన్సులు కూడా కల్తీ ఉన్నాయి. మాంసం, ఇసుక కూడా కల్తీ అయిపోతోంది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకపోతే చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. చిన్న పిల్లలు కల్తీ నీళ్లు తాగుతున్నారు, కల్తీ పాలు తాగుతున్నారు. కల్తీ నూనె రాసుకుంటున్నారు. రాష్ట్ర మంత్రివర్యులకు లింగు లింగుమని చాలా తక్కువ మంది సిబ్బంది ఉన్నారు. వాళ్లేమి చేస్తారు. పరీక్షించిన తరువాత నివేదిక రావాలంటే పరీక్ష నిమిత్తం ఆంధ్ర రాష్ట్రంలో టెస్టింగ్ ల్యాబ్ కూడా లేదు. మందులను పరీక్షించాలంటే ల్యాబ్ లేదు. దీనిమీద కేవలం మంత్రివర్యులే కాకుండా అసెంబ్లీ మొత్తం, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఈ కల్తీని నివారించటం గురించి ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకుని వచ్చి ఎవరైనా కల్తీ చేస్తున్నాడంటే వాడికి మరణశిక్ష వరకూ, కనీసం యావజ్జీవ కారాగార శిక్ష పడేటట్లు చట్టాలను చేయకపోతే ఆఖరుకి మన జీవితం కూడా దుర్భరమయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి దీనిని కూడా తమరు దృష్టిలో పెట్టుకోవాలి. కల్తీని జాగ్రత్తగా నివారించవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరి మీదా ఉంది. ఇదేదో ఆషామాషీ సబ్జెక్టు కాదు. అధ్యక్షా, తమరు కూడా దీని మీద స్పందించవలసిన అవసరముంది. అధ్యక్షా, ఇది కేవలం వైద్య, ఆరోగ్య శాఖ కింద ఒక చిన్న డివిజన్ పెడితే ఉపయోగం లేదు. నేను చూశాను. డ్రగ్ ఇన్స్పెక్టర్లు గానీ, ఫుడ్ కంట్రోలర్స్ గానీ వాళ్లకు ఏమీ సదుపాయాలు ఉండవు. సిబ్బంది తక్కువ. కోర్టు కేసులకు వెళ్లాలంటే వీళ్లే వెళ్లాలి. ప్యూన్ నుంచి డ్రగ్ ఇన్స్పెక్టర్ వరకూ ఒకరే ఉన్నారు. ప్యూన్ నుంచి ఫుడ్ కంట్రోలర్ వరకూ ఒకరే ఉన్నారు. వాళ్లకు వాహనాలు ఉండవు. వాళ్ల బిల్డింగ్స్ చూస్తే చాలా దీనాతిదీనమైన పరిస్థితి. ఏ.సి.బి.రెయిడ్ జరిగింది, వాళ్లేదో చేసేశారనే విషయంలో నేను ఏకీభవించను. ఏదేమైనప్పటికీ దీనిమీద ఒక సమగ్రమైన చట్టం తీసుకుని రావాలి. ఒక ప్రత్యేకమైన ఐఏఎస్ అధికారి ఉండి.... ఇప్పుడు కూడా ఉన్నారు కానీ వారికి స్టాఫ్ లేరు. దయచేసి గౌరవ మంత్రివర్యులు ఏ విధంగా దీనికి పరిహారం చేస్తారో చెప్పవలసిన బాధ్యత ఉంది. మామూలుగా ఊరుకుంటే రాజకీయాలు కలుషితమైనట్లు దీనిని కూడా మనం భావించాల్సి వస్తుంది.

డా.కిమిడి మృణాళిని (చీపురుపల్లి): అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతీ వ్యక్తి ఆనందంగా ఉండాలి, ఆనంద ఆంధ్ర రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఒక మంచి సంకల్పంతో ముందుకు తీసుకువెళుతున్నారు. అయితే మనమందరం ఆలోచించాల్సింది, ప్రత్యేకంగా నేను ఒక మహిళగా, ఒక డాక్టరుగా ప్రతీ నిమిషం, ఒక మహిళ ఇంట్లో

వాడే (ప్రతీ పదార్థం పైన, (ప్రతీ వస్తువు పైన ఇది మంచిదా, దీంట్లో ఏమైనా కల్తీ ఉందా అని ఆలోచించుకుని దానిని వినియోగించే పరిస్థితి ఈరోజు ఉంది.

10.00 am

ఆ విధంగా చూస్తే, గతంలో మన జనరేషన్స్ వరకు పరిశు(భమైన, ఆరోగ్యకరమైన పాడి నుంచి వచ్చే స్వచ్ఛమైన పాలను (తాగి పెరిగాము. కానీ ఈరోజు భయాందోళనలు కలిగిస్తున్నాయి. రాబోయే జనరేషన్స్‌లో కనీసం చిన్న పిల్లలు ఆరోగ్యకరమైన పాలు (తాగి పెరగగలరా అనే బాధ మనందరిలో కలుగుతుంది. ఎందుకంటే ఈ మధ్య పాల ప్యాకెట్లలో కూడా యూరియా కలుపుతున్నారనే అంశాలు వస్తున్నాయి. కనుక ఈ రోజు (ప్రతి వ్యక్తి అనందంగా ఉండాలంటే ఆరోగ్యం ఉండాలి, ఆరోగ్యంగా ఉండాలంటే మనం తినే ఆహార పదార్థాలన్నీ ఏవిధమైన కల్తీ లేకుండా, ఏవైతే సహజసిద్ధంగా వస్తున్నాయో, ఆ విధంగా (ప్రకృతిసిద్ధంగా వచ్చే పదార్థాలను డైరెక్టుగా మానవాళికి అందినట్లయితే మనం ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో మానవాళి మనుగడకు ఆరోగ్యం ఎంత (ప్రధానమో, కల్తీలేని ఆహార పదార్థాలను సరఫరా చేయడం కూడా అంతే (ప్రధానం. ఈరోజు మనం చూస్తున్నాం సేం(ద్రీయ వ్యవసాయం కోసం, సేం(ద్రీయ ఆహార ఉత్పత్తుల కోసం (ప్రజలందరూ ఎంత ఎక్కువగా ఉత్సాహాన్ని చూపించి, రేటు ఎక్కువైనా ఆరోగ్యానికి మంచిదని కొనుక్కునే పరిస్థితులు ఉన్నాయి. ఆ విధంగా (ప్రతి పదార్థం కూడా, (ప్రతి వస్తువు కూడా, గౌరవ మం(త్రి గారు, సభ్యులు చెప్పినట్లు, పసుపు దగ్గర నుంచి మనం దేవునికి దీపారాధన నిమిత్తం వినియోగించే నెయ్యి గానీ, కుంకుమ గానీ, కారం పొడి గానీ, కాఫీ పొడి గానీ ఈ విధంగా (ప్రతి వస్తువులో కూడా కల్తీ ఉంది. దీనిని మనం ఉక్కు పాదంతో అణిచివేసి, కల్తీలేని పదార్థాలు బజార్లో దొరికే విధంగా చూడాలి. ఒక్క ఆర్యోగ్య శాఖామాత్యులే కాకుండా (ప్రభుత్వ పరంగా బాధ్యత గల (ప్రతి పౌరుడు కూడా దీని మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా ఈ రాష్ట్ర (ప్రజానీకాన్ని, అధికారులను, (ప్రజా(ప్రతినిధులందరినీ సవినయంగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను జైహింద్.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస)ః అధ్యక్షా కల్తీ లేని వస్తువు లేదు, కల్తీ లేని రంగం లేదు. దీని పైన పర్యవేక్షణ కొరవడటం వల్లనే రాష్ట్రంలో గానీ దేశంలో గానీ అన్ని చోట్ల కల్తీ అనేది ఎక్కువగా జరుగుతోంది. దానికి కారణం, ఇందాక విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లు పూర్తి స్థాయిలో సిబ్బంది లేకపోవడం ఒక కారణమైతే, నేను (ప్రభుత్వానికి గౌరవ మం(త్రి గారికి సూచన చేస్తున్నాను. ఒక టాస్క్‌ఫోర్స్‌ని, ఏదైతే (ప్రతి జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు వింగ్స్‌ని మనం ఏర్పాటు చేసి

ఎక్కడైనా అవినీతి జరిగినా, అక్రమాలు జరిగినా, అన్ని డిపార్ట్‌మెంట్ల పైన డేగ కన్నుతో వాచ్ చేస్తూ ఒక వింగ్ ఏ విధంగానైతే పనిచేస్తోందో, ఈ కల్తీని నిరోధించే దాని పైన కూడా ప్రత్యేకంగా ఒక టాస్క్‌ఫోర్స్ వింగ్‌ను ప్రతీ జిల్లాలో ఏర్పాటు చేస్తే తప్ప కల్తీ పైన సరైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉండదని నా యొక్క సూచన, దీనిని ప్రభుత్వం మరియు మంత్రిగారు పరిశీలన చేయాల్సిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి): అధ్యక్షా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు సెల్ ఏదైతే ఉందో, ఇప్పుడు గౌరవ మంత్రి గారు చెప్పారు. సాధారణంగా ఈ కల్తీ అనేది, ఎందుకో అన్నింటిలో చాలా విస్తృతంగా భయలుదేరింది. మా (సభ్యులు శ్రీమతి కిమిడి మృణాళినిగారినుద్దేశించి) మేడంగారు చెప్పినట్లు, ప్రతి గృహిణి ఆలోచించాల్సి వస్తోంది. గ్రామ స్థాయి నుండి వచ్చే పదార్థాలు కూడా కల్తీ అయిపోయాయి. అయితే మంత్రిగారు ఒక వ్యాల్యుబుల్ పాయింట్ చెప్పారు. ఎందుకంటే రెండు మూడు మండలాలకు ఒక డ్రగ్ ఇన్స్పెక్టర్ అన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ అంటే నిర్వచనం ఏమిటి? కేవలం మెడికల్ షాపులకే డ్రగ్ ఇన్స్పెక్టర్ పరిమితం అవుతున్నాడు. Other activities వైపు వెళ్లడం లేదు. అర్బనైజేషన్‌లో పబ్లిక్ హెల్త్ వాళ్ల పర్యవేక్షణ ఉండటం లేదు. అంటే ఇక్కడ మూడు శాఖలకు సంబంధించిన కోఆర్డినేషన్ కావాలి. ఒకటి పబ్లిక్ హెల్త్, రెండు డ్రగ్ ఇన్స్పెక్టర్, మూడు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు వారు ఎంత వరకు పరిమితమవుతున్నారంటే కేవలం క్వారీలు, పెట్రోలు బంకుల వరకే పరిమితమవుతున్నారు. వాళ్లు ఎంత సేపు క్వారీల మీద, పెట్రోలు బంకుల మీద రైడ్ చేస్తున్నారు. ఏవైతే చిన్న తరహా పరిశ్రమలు ఉన్నాయో, గుంటూరు జిల్లాలో తమరు చూశారు. కారంలో కల్తీ చేసి దొరికిపోయారు. కొందరు రంపం పొడిని కలిపేసి గోదమ పిండిని, మైదా పిండిని కల్తీ చేస్తున్నారు. మా సోదరులు కూన రవికుమార్ గారు చెప్పినట్లు, ఇవాళ ఎన్‌ఫోర్స్‌మెంటు ఏదైతే ఉందో, దీని కోసం, ఎందుకంటే అన్నింటికంటే ముఖ్యమైనది మనం తినే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా చూసుకోవడం. పెట్రోలు కల్తీ అయితే బండి ఏమీ పాడైపోదు. కానీ మనం తినే ఆహార పదార్థాలు కల్తీ కావడం వలన మన ఆరోగ్యం పాడైపోతుంది. దయచేసి తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే, వేరే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు, మళ్లా రెగ్యులర్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు వారు కాకుండా. మెడికల్ డిపార్ట్‌మెంటే ఓన్ మెకనిజం అని, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఉంటుండగానే, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు నుండి ఒక పోలీసు అసిస్టెన్స్ తీసుకొని, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంటులో ఒక విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటును పెట్టగలిగితే మనం తప్పకుండా కంట్రోల్ చేయవచ్చు.

రెండోది, గ్రామ స్థాయిలో పౌరసరఫరాల శాఖామంత్రిగారితో కోఆర్డినేట్ చేసుకొని, ఇవాళ పసుపు, కారంపొడి ఉంది, మీరు డ్వాక్రా వాళ్లకు ఎందుకు ఇవ్వరు? డ్వాక్రా వారిని ఉత్పత్తి చేయమనండి. ఆ ఉత్పత్తులను హాస్టల్స్‌కు, మాల్స్‌కు సరఫరా చేయమనండి. ఎవరో చిన్న చిన్న కంపెనీలు, దొంగల్ని పెట్టుకొని కల్తీ చేసి పంపించేకంటే, ఇక్కడ 80 లక్షల డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. వాళ్లు ఉత్పత్తి చేయగలరు. వాళ్లు అన్నీ తయారు చేయగలరు. సబ్బులను తయారు చేయగలరు, ఫెనాయిల్ తయారు చేయగలరు, కారంపొడిని తయారు చేయగలరు, ఆవకాయ పచ్చళ్లను తయారు చేయగలరు. కాబట్టి దయచేసి డ్వాక్రా గ్రూపులతో మంత్రిగారు కోఆర్డినేట్ చేసుకొని, పర్చేజింగ్ దశలో పౌరసరఫరాల శాఖామంత్రి గారు చిన్న తరహా పరిశ్రమలను గ్రామ స్థాయిలో ప్రమోట్ చేయమని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు విష్ణుకుమార్‌రాజు గారు, మృణాళిని గారు, కూన రవికుమార్ గారు, బండారు సత్యన్నారాయణ మూర్తి గారు చెప్పిన దాంట్లో తప్పకుండా, మాకు కమీషనర్ ఆఫ్ హెల్త్ క్రింద ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు ఉంటారు. డ్రగ్స్ ఏమో డిజి డ్రగ్స్ క్రింద ఉంటారు. వీళ్ల యాక్టివిటీస్ అన్నీ సిమిలర్‌గా ఉంటాయి. అలాగే ఎన్‌ఫోర్స్‌మెంటు అన్నారు. ఒక్కసారి మాట్లాడి, ముఖ్యమంత్రి గారి దృష్టికి ఆల్‌రెడీ క్యాబినెట్‌లో డిస్కషన్‌కి వచ్చింది. నేను ఫైనాన్స్ మినిస్టర్ గారిని అడిగి, సిబ్బందిని పెంచుకొని, ఎందుకంటే మనకు ఎక్కువ మంది సిబ్బంది లేకపోతే, ఎక్కడైనా అనకాపల్లిలో రైడ్ చేయాలంటే అక్కడ ఉత్తరాంధ్రాలో ఉన్న వాళ్లందర్నీ అక్కడికి మూవ్ చేయాల్సి వస్తోంది. గుంటూరులో రైడ్ చేయాలంటే సెంట్రల్ జోన్‌లో ఉన్న వాళ్లందర్నీ అక్కడికి మూవ్ చేయాల్సి వస్తోంది. ఒక్క రైడ్ చేయాలంటే అంత పని చేయాల్సివస్తోంది. తప్పకుండా ఇవాళ కల్తీ అనేది మందుల్లోగానీ, ఆహార పదార్థాల్లో గానీ జరుగుతోంది. దానిని తప్పకుండా ప్రివెంట్ చేయాల్సిన అవసరం ఉంది. దాని పైన ఒకసారి మాట్లాడి మా లైన్ డిపార్ట్‌మెంట్లన్నీ కూర్చొని తప్పకుండా అది చేస్తాం. అయితే తమరి ద్వారా నేను తెలియజేసేదేమంటే అన్నీ కల్తీ అంటే నేను ఒప్పుకోను, అన్నీ కల్తీ అంటే మా ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు గారు అంత ఆరోగ్యంగా పుష్టిగా ఎట్లా ఉంటారు.

ప్రశ్న నెం.3264(16) **ఉద్యోగులకు పింఛను భద్రత**

శ్రీ అయితాబత్తుల ఆనందరావు – ఎమ్మెల్యే.

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

1) 01.09.2004 తేదీన యుపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌పిఎస్ విధానం క్రింద సిపిఎస్ (వాటా విరాళ పింఛను పథకం) తో ఉద్యోగులకు పింఛను భద్రత ఉందా?

2) గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సదరు విధానాన్ని ప్రవేశపెట్టడమైందా?

3) సదరు విధానం వల్ల 57 శాఖలలోని ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?

ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు)గారి సమాధానం

1) అవునండీ. ఉద్యోగి పదవీ విరమణ సమయంలో వార్షిక భత్యాన్ని కొనుగోలు చేయడానికి ఫింఛనులో 40 శాతం పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉంది. అది ఉద్యోగికి మరియు ఆయన / ఆమె మరణించిన సందర్భంలో వారిపై ఆధారపడిన తల్లిదండ్రులకు / జీవిత భాగస్వామికి జీవితాంతం పింఛన్‌ను సమకూరుస్తుంది. మిగిలిన 60 శాతం పింఛన్‌ను ఏ విధంగానైనా వినియోగించుకునేందుకు ఉద్యోగి పదవీ విరమణ సమయంలో ఆయనకు చెల్లించడమవుతుంది.

2) అవునండీ. కేంద్ర ప్రభుత్వం యొక్క నూతన పింఛన్ విధానం మాదిరిగానే 22.09.2004 తేదీ గల ఆర్థిక (పింఛను-1) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.653 ద్వారా 01.09.2004 తేదీన గానీ, తర్వాత గానీ నియమితులైన ఉద్యోగులకు వాటా విరాళ పింఛను పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.

3) మూడో ప్రశ్నకు సమాధానం లేదండీ అని రాశారు. అది కరెక్టు కాదు. ప్రభుత్వం కొన్ని రిప్రజెంటేషన్లను రిసీవ్ చేసుకుంది. ఓరల్‌గా ఎన్‌జీఓ సంఘాలు నాకు కూడా చెప్పడం జరిగింది. అది లేదని రాశారు అది కరెక్టు కాదు. ఆ రిప్రజెంటేషన్లను మేము ఎగ్జామిన్ చేస్తున్నాము.

ఉ. 10.10

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం): నమస్కారం అధ్యక్షా, ఏదైతే మన ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ మరియు ఉద్యోగ వ్యవస్థ అనేవి ఉన్నాయో, ఈ ఉద్యోగ వ్యవస్థగా ఉన్నది ఏదైతే ఉందో అది ఒక మంచి వాతావరణంలో సంతోషకరంగా పనిచేయగల్గుతుందో అప్పుడు మాత్రమే శాసన వ్యవస్థ తీసుకునే అన్ని నిర్ణయాలు కూడా క్రింది వరకు సవ్యంగా వెళ్తాయి. కానీ, ఏదైతే

గత యు.పి.ఎ. గవర్నమెంట్ సెప్టెంబర్ మాసం, 2004వ సంవత్సరంలో సి.పి.ఎస్. (Contributory Pension Scheme) విధానాన్ని ప్రవేశపెట్టిందో దాని వల్ల ఏమవుతోందంటే, ఉద్యోగులకు పెన్షన్ భరోసా ఉండటం లేదు. అలాగే, ఉద్యోగుల యొక్క డి.ఎ. మరియు జీతం నుంచి ప్రతి నెల 10 శాతం మరియు ప్రభుత్వం నుంచి 10 శాతం ఒక ఫండ్ క్రింద ఏర్పాటు చేసి ఆ ఫండ్ మొత్తాన్ని స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టి తద్వారా ఆ స్టాక్ మార్కెట్ నుంచి వచ్చే లాభాల మీదే ఆధారపడి ఈ ఉద్యోగస్థులకు ఇచ్చే పెన్షన్‌ను నిర్ణయించే సిస్టమ్ రావడం వల్ల సుమారుగా మన రాష్ట్రంలో 1 లక్ష 80 వేల కుటుంబాలు గానీ, అదే విధంగా దేశం యావత్తు చూస్తే ఈరోజున 56 లక్షల కేంద్ర ప్రభుత్వోద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ, ఇవాళ గవర్నమెంట్ ఉద్యోగానికి, ప్రైవేట్ ఉద్యోగానికి మన ప్రజలు చెప్పుకునే గొప్ప వ్యత్యాసం ఏమిటంటే, "నేను గవర్నమెంట్ ఉద్యోగం చేస్తున్నాను" అని చెప్పుకోవడం. అంటే, నాకు పెన్షన్ ఉంటుందని వారి ఉద్దేశం. ప్రైవేట్ ఉద్యోగం అంటే పెన్షన్ ఉండదు. పెన్షన్ ఉండదు కాబట్టే ఆ ప్రైవేట్ ఉద్యోగానికి అంతటి గ్లామర్ ఉండదు. గవర్నమెంట్ ఉద్యోగంలో పెన్షన్ ఉంది కాబట్టే ఆ వాల్యు గానీ, ఈ ఉద్యోగానికి ఆ భద్రత గానీ ఉంది. కానీ, పెన్షన్ ఉండటం వల్ల ఏదైతే వృద్ధాప్యంలో కొంత వెసులుబాటు ఉంటుంది.

అధ్యక్షా, ఇవాళ మన ప్రియతమ గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దయ వలన ఈ రాష్ట్రంలో పనిచేసే ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు రిటైర్మెంట్ కాలాన్ని పెంచిన తరువాత, 60 సంవత్సరాల వయస్సు నిండిన ఉద్యోగులు ఎవరైతే రిటైర్మెంట్ అవుతున్నారో, వాళ్లందరికీ పెన్షన్ లేకున్నట్లైతే, రేపొద్దున ఉద్యోగాల్లోకి వచ్చే వారికి చాలా ఇబ్బందులు ఎదురౌతాయి. పదవి విరమణ చేసే ఉద్యోగులు ఎవరైతే సి.పి.ఎస్. విధానం క్రింద ఉన్నారో వాళ్లకు ఇబ్బందులు తప్పవు. అంటే, వృద్ధాప్య జీవితంలో భరోసా లేని విధంగా ఆనాటి కేంద్రంలోని యు.పి.ఎ. ప్రభుత్వం ఉద్యోగస్తులను ఇవాళ తీవ్రంగా బాధిస్తోంది.

కానీ, మన ఆంధ్రప్రదేశ్ కొత్త రాష్ట్రంలో ఆ విధంగా ఆనాటి కేంద్రంలోని యు.పి.ఎ. ప్రభుత్వం బాధించినప్పటికి 2004వ సంవత్సరం, సెప్టెంబర్ మాసంలో ఆనాటి ప్రభుత్వం ఈ పెన్షన్ విధానాన్ని రిటైర్మెంట్ అయిన ఉద్యోగుల విషయంలో వర్తింపజేసినప్పటికి కూడా కేంద్ర ప్రభుత్వం ఒక వెసులుబాటును ఇచ్చింది. ఆ వెసులుబాటు ఏమిటంటే, ఏ రాష్ట్రం కోరుకునే విధంగా ఆ రాష్ట్రం కొత్త పెన్షన్ విధానంలో ఉండొచ్చని, లేదా పాత పెన్షన్ విధానాన్నే అమలు చేసుకోవచ్చనే వెసులుబాటును కేంద్ర ప్రభుత్వం కల్పించింది. దేశంలోని పశ్చిమబంగా రాష్ట్రం గానీ, త్రిపుర రాష్ట్రం గానీ, ఢిల్లీ వంటి రాష్ట్రాలు ఇప్పటికి కూడా పాత పెన్షన్ విధానాన్నే అమలు చేస్తున్నాయి. కానీ, ఈరోజున కొత్త రాష్ట్రం

ఏర్పడిన తరువాత ఉద్యోగ సంఘాల వారు గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కోరిన తరువాత ఏదైతే ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్. నంబర్ 107 ను 2017 వ సంవత్సరం జూన్ మాసంలో ఇచ్చిన ప్రకారంగా గ్రాట్యుటీ, డెత్ సౌకర్యం గానీ, అలాగే జి.ఓ.ఎం.ఎస్. నంబర్ 121 ను ప్రభుత్వం 2017 వ సంవత్సరం, జూలై మాసంలో ఇచ్చినటువంటి పదవి విరమణకు సంబంధించిన జి.వొ. ఏదైతే ఉందో ఈ రెండు జి.వొ.ల వల్ల ఈరోజున మన రాష్ట్రంలో పనిచేస్తోన్న ప్రభుత్వోద్యోగులు చాలా సంతోషంగా ఉన్నారు. కానీ, వాళ్లు కోరుకున్నదేమిటంటే, సి.పి.ఎస్. విధానాన్ని కూడా పరిశీలించి పాత పెన్షన్ విధానాన్నే అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

అధ్యక్షా, అదొక్కటే కాదు, ఎప్పుడైనా సరే, ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఎప్పుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నా అప్పుడు మాత్రం ఈ రాష్ట్రంలో పనిచేసే ఉద్యోగుల పట్ల మంచి నిర్ణయాలు, మేలు చేకూర్చే నిర్ణయాలు, మంచి చేకూరే నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్న కాలంలో ప్రభుత్వోద్యోగుల బదిలీల్లో ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వారు, ఒక సాధారణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూడా తనకు ఇష్టంలేని ఉద్యోగిని బదిలీ చేయించే విధానం ఉండేడిది. కానీ, ఆ తరువాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఉద్యోగుల బదిలీల విషయంలో కౌన్సిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి, ఆ కౌన్సిలింగ్ విధానం ప్రకారంగా, ఉద్యోగి సర్వీస్ ప్రకారంగా, సీనియారిటి ప్రకారంగా వారు కోరుకున్న చోటికి వారే వెళ్లే విధంగా ఒక గొప్పగా నిర్ణయిం తీసుకుని, బదిలీలకు సంబంధించిన కౌన్సిలింగ్ విధానాన్ని ప్రవేశపెట్టినందుకు గానూ, ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని ఉద్యోగుల తరఫున అభినందించుకుంటున్నాను.

అధ్యక్షా, ప్రస్తుతం ఇక్కడ కొత్త రాష్ట్రంలో ఉన్న సెక్రటేరియట్ నందు పనిచేస్తోన్న ప్రభుత్వోద్యోగుల పనిదినాలను చూసుకున్నప్పుడు వారానికి ఐదు రోజులే పనిచేసే విధంగా వెసులుబాటు కల్గింది. అంటే, గౌరవ ముఖ్యమంత్రి గారి ఉద్దేశం ఏమిటంటే, కచ్చితంగా ఈ రాష్ట్రంలో పనిచేసే ఉద్యోగస్తులందరూ ఒక మంచి సంతోషకరమైన వాతావరణంలో పనిచేయాలని తద్వారా జరిగే ఈ రాష్ట్ర పురోగాభివృద్ధిలో ఉద్యోగుల పాత్రను పూర్తిగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకు వెళ్తున్నారు. కాబట్టి నేను కోరేదేమిటంటే, ఏ ఉద్యోగులైతే ఈ యొక్క సి.పి.ఎస్. విధానం క్రింద పనిచేస్తున్నారో వాళ్లందరికి కూడా రిటైర్మెంట్ తదుపరి వచ్చే పెన్షన్‌కు సంబంధించిన భరోసా ప్రభుత్వం నుంచి ఇవ్వడం కోసం పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసేలాగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరి ఒప్పించాలని గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారిని మీ ద్వారా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్రభాకర్ చౌదరి గారూ..........

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్): థ్యాంక్యూ సార్, సార్, ఇక్కడ డి.పి.ఎస్. (Defined Pension Scheme) మరియు సి.పి.ఎస్. (Contributory Pension Scheme) అనే రెండు పెన్షన్ స్కీమ్‌లున్నాయి. ఈ స్కీమ్‌లను ఆనాడు 2004వ సంవత్సంలో ఉన్నటువంటి యు.పి.ఎ. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభల్లో బిల్లును పెట్టి, 2013వ సంవత్సరంలో అందుకు సంబంధించిన చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఆరోజున రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన యు.పి.ఎ. ప్రభుత్వం అధికారంలో ఉన్న సంగతిని మనమందరం గుర్తుపెట్టుకోవాల్సి ఉంది. అందుకు గల కారణం రాష్ట్రంలో అనేక మంది ప్రభుత్వోద్యోగులను మరియు ఉపాధ్యాయులను తప్పుదోవ పట్టించే రీతిలో, ఉద్యోగుల్లో అనుమానాలు, అయోమయం కల్గించే రీతిలో ఏదో ఒక విధంగా స్థానికంగా గానీ లేదా ఇతరత్రా ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడమో లేదా ఉద్యోగస్తుల్లో కొంత అశాంతిని చెలరేకిత్తించే విధంగా పరిస్థితులను కల్పించేందుకు కూడా కొన్ని రాజకీయపక్షాలు కల్పించినటువంటి సందర్భాల్లో మీద్వారా ఈ సభ ద్వారా కొంత వివరణ కోరుకుంటూ కొన్ని సూచనలను కూడా ఇవ్వాలని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, ఇలాంటి సిస్టమ్‌లో పది శాతం కంట్రిబ్యూషన్ మొత్తాన్ని ఉద్యోగుల జీతం నుంచి కోత కోయడం, అదే విధంగా ప్రభుత్వం నుండి పది శాతం కంట్రిబ్యూషన్ కలిపి వచ్చిన మొత్తాన్ని యు.టి.ఐ., ఎస్.బి.ఐ., మరియు ఎల్.ఐ.సి.లాంటి సంస్థలకు ఇచ్చి ఆ సంస్థల ద్వారా వివిధ రకాలుగా షేర్లు, పెట్టుబడులు పెట్టి వచ్చిన మొత్తంలో కొంత మొత్తాన్ని అంటే 60 శాతం వరకు పదవి విరమణ రోజున వచ్చేట్టు, మరో 40 శాతం మొత్తం నెలసరి వేతనంగా వివిధ రకాలుగా వాయిదా పద్ధతుల్లో ఇచ్చేటటువంటి సాంప్రదాయం కొనసాగుతోంది. దీంట్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి గౌరవ ఆర్థిక శాఖ మంత్రివర్యులను అభ్యర్థిస్తున్నాను. ఏమిటంటే, పెన్షన్ స్కీమ్‌కు సంబంధించిన విధి విధానంలో గానీ, ఆర్థిక పరిస్థితి మూలంగా ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారో గౌరవ ఆర్థిక మంత్రివర్యులే ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

అధ్యక్షా, ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు 16,449 మంది ఉపాధ్యాయుల పోస్టులకు గానూ డి.ఎస్.సి. ద్వారా ప్రభుత్వోదోగాలను భర్తీ చేయాలని ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో ఉపాధ్యాయ పోస్టల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ ఇస్తే, ఆ తరువాత కాలంలో ఎగ్జామ్స్ వ్రాయడం జరిగింది.

అధ్యక్షా, 2004వ సంవత్సరంలో ప్రభుత్వం మారిపోవడం వల్ల ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కూడా ఒక విషయాన్ని చెప్పడం జరిగింది. ఏమిటంటే, "గతంలో మాకు డి.పి.ఎస్. (Defined Pension Scheme) ఉంటుంది సి.పి.ఎస్. (Contributory Pension Scheme) ఉండదు కావున ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా గానీ లేదా ఇతరత్రా ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. లాంటి సర్వీసెస్‌కు పోవాల్సినటువంటి పరిస్థితుల్లో పెన్షన్ గ్యారంటీ విధానం మాకు వర్తిస్తుంది. కాబట్టే మేం ఈ ఉద్యోగాలకు రావడమనేది జరిగిందని, 2004వ సంవత్సరానికి పూర్వం మాకు వచ్చినటువంటి ఉద్యోగాల మూలాన మంచి అవకాశాన్ని పోగొట్టుకుని ఈ యొక్క పెన్షన్ భరోసా వల్లే మేం రావడం జరిగింది. కావున 2004వ సంవత్సరంలోనే మేం ప్రభుత్వోద్యోగంలో జాయిన్ అయినాం కాబట్టి ఈ రాష్ట్రంలో 8500 మంది ఉపాధ్యాయులు ఉన్నట్టుగా" వారు చెప్పడం జరిగింది. డి.ఎస్.సి. ద్వారా రిక్రూట్‌మెంట్ అయిన ఉపాధ్యాయులు రాష్ట్ర వ్యాప్తంగా 8500 మంది ఉన్నారు. సి.పి.ఎస్. పెన్షన్ విధానం కాకుండా డి.పి.ఎస్. పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని అభ్యర్థించడం జరిగింది. ఆ విషయాన్ని గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. అదే విషయమై అనేక రెప్రజెంటేషన్స్ కూడా ప్రభుత్వానికి అందినాయనే విషయాన్ని, వివిధ ఉద్యోగ సంఘాల నుండి వచ్చాయని వారు చెప్పడం జరిగింది. కాబట్టి, ఏమైనా వీలైతే వీళ్లని మానవతా దృక్పథంతో గౌరవ ఆర్థిక మంత్రివర్యులు మరియు ప్రభుత్వం కొంత సానుకూలమైనటువంటి పరిస్థితుల్లో సి.పి.ఎస్. విధానం కాకుండా డి.పి.ఎస్. విధానాన్ని వాళ్లకు వర్తింపజేస్తే కొంత ప్రయోజనం చేకూరుతుందని తెలియజేసుకుంటున్నాను. పాత పెన్షన్ విధానం అమలు చేయమని కోరే విషయంలో వాళ్ల నుంచి కూడా ఒక plea ఉంది. వాళ్లు జీతం నుంచి కట్టినటువంటి డబ్బు దాదాపుగా తలసరిగా రూ.6.00 లక్షలుంటుంది. తద్వారా ప్రభుత్వానికి కూడా కొంత ఆదాయాన్ని వెనక్కు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అదే భావన వాళ్లల్లో ఉంది. అన్నింటిని గౌరవ ఆర్థిక మంత్రి గారు క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే స్పందించి ఒక నిర్ణయం తీసుకోవాల్సిందిగా మీద్వారా గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.......

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా.........

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్): అధ్యక్షా..........

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం మినిస్టర్ గారూ........... Yes, విష్ణుకుమార్ రాజు గారూ...........

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఎవరైనా ఉద్యోగంలో జాయిన్ అయిన తరువాత ఏదైనా పెళ్లి చేయాలనుకున్నప్పుడు పెళ్లికుమారుడు గవర్నమెంట్ ఉద్యోగస్తుడా లేదా ప్రైవేట్ ఉద్యోగస్తుడా అనే కోణంలో ఎవరైతే అమ్మాయిని ఇస్తున్నారో వాళ్లు, అంటే తల్లిదండ్రులు చూడటమనేది జరుగుతుంది. జనరల్‌గా పెళ్లి కుమారుడికి పెన్షన్ వస్తుందని అనుకుంటే అమ్మాయిని ఇచ్చి పెళ్లిచేసే తల్లిదండ్రులకు ఎక్కువ భరోసా ఉంటుంది. అట్లాగే పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు. పెన్షన్‌కు సంబంధించి కూడా సుప్రీమ్ కోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. 30 సంవత్సరాల పాటు ఉద్యోగుల జీవిత కాలం అంతా, అంటే ఉద్యోగంలో జాయిన అయిన తరువాత 30 సంవత్సరాల పాటు ఎంతో కష్టపడి వారి సేవలను ఇటు ఉపాధ్యాయులు గానీ, అటు ప్రభుత్వోద్యోగులు గానీ అందించినందుకు గానూ సామాజిక భద్రతను కల్పించేదే పెన్షన్. అందు నిమిత్తం 1.1.2004 న ఆనాటి కేంద్ర ప్రభుత్వం చట్టం చేసినప్పటికీ ఏ రాష్ట్రం ఏ పెన్షన్ విధానాన్ని అవలంభించాలనే విషయంలో చిన్న క్లాజ్, ఒక వెసులుబాటు కల్పించింది. ఇప్పుడు ప్రతి ఒక్కరు కూడా చాలా మంది అంటే టీచర్ ఫెడరేషన్స్ వచ్చాయి, అదే విధంగా ఎన్జీవోలు కూడా వచ్చారు. వారి కోరికె ఏమిటంటే, మాకు పాత పెన్షన్ విధానాన్నే అమలుపర్చాలని, దయచేసి సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేయించమని, పాత పెన్షన్ సిస్టమే వర్తించే విధంగా ఉండాలని, సి.పి.ఎస్. వల్ల గ్యారంటీ ఉండదని, రిటైర్మెంట్ అయిన తరువాత వచ్చే 40% మొత్తం బెనిఫిట్స్‌తో మ్యూచువల్ ఫండ్స్ లో గానీ, బాండ్స్‌లో గానీ పెడుతున్న మూలంగా చనిపోయిన తరువాత కూడా పదవి విరమణ అనంతరం రావాల్సిన డబ్బు రావడం లేదని వారు వాపోతున్నారు. వారి బాధను ఎక్స్‌ప్రెస్ చేయడం జరిగింది.

నేను మీద్వారా గౌరవ ఆర్థిక మంత్రివర్యులైన శ్రీ యనమల రామకృష్ణుడు గారిని సదరు అంశంపైన ప్రభుత్వోద్యోగుల కోరిక మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తోన్న 1,84,000 మంది ప్రభుత్వోద్యోగులు ఈ కోరికతో ఉన్నారు కాబట్టి వారి కోరికెను ఆలకించవల్సిందిగా కోరుతున్నాను. నేను మరొక విషయం కూడా మీద్వారా తెలియజేయదలచుకున్నాను. ఏమిటంటే, నేను తమరి దగ్గర ఈ విషయమై అప్రోచ్ చేసేముందు మిగిలిన వారెవరైనా సదరు అంశంపై అపోజ్ చేస్తున్నారా అనే విషయమై నేను ఎంక్వైర్ చేయడం జరిగింది. అందరు కూడా ఏకతాటిపై వచ్చి మాకు పాత పెన్షన్ విధానమే కావాలని, కొత్తగా వచ్చిన సి.పి.ఎస్. పెన్షన్ విధానం వద్దని చెప్పి చాలా మంది ప్రభుత్వోద్యోగులు కోరటం జరిగింది. నేను మీద్వారా ప్రభుత్వానికి కోరేదేమిటంటే, ఈ రాష్ట్రంలో పనిచేసే ప్రభుత్వోద్యోగులకు, టీచర్లకు ఉద్యోగ భద్రతతో పాటు పెన్షన్ భద్రతను కూడా ప్రభుత్వం కల్పించాలి కాబట్టి అందు నిమిత్తం

ప్రభుత్వం ఏ విధంగానైనా అవసరమైన మేరకు చట్టంలో అమెండ్‌మెంట్ తీసుకురావల్సిన అవసరముందనే విషయాన్ని నేను మీద్వారా గౌరవ ఆర్థిక మంత్రివర్యులను కోరుతున్నాను.

10.20 AM

మిస్టర్ స్పీకర్ : చిరంజీవులు గారు..

శ్రీ బి. చిరంజీవులు (పార్వతీపురం): ధన్యవాదాలు అధ్యక్షా.. ఏదైతే సి.పి.ఎస్ విధానం ఉందో దీనిని యూ.పి.ఏ గవర్నమెంట్ వారు 2004వ సంవత్సరం దేశమంతటా ఇంప్లిమెంటేషన్ చేశారు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలు ఉద్యోగులు అందరూ కూడా ఆనందంగా ఉండాలని, గౌరవ ముఖ్యమంత్రి గారు, ఆర్థిక శాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణ గారు కలిపి మరలా కొన్ని జీ.ఓలు తీసుకువచ్చారు. 2004 సెప్టెంబర్ 22వ తేదీన జి.ఓ నం.653, 54, 55ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులందరికీ కూడా ఈ పింఛన్ విధానం తీసుకువస్తూ, ప్రజల్లోనూ, ఉద్యోగుల్లోనూ ఆనందం కల్పించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. ఏదైనా చేయాలన్నా తెలుగుదేశం ప్రభుత్వం మొదటి నుండి ఉద్యోగుల పక్షపాతిగా ఉంటూ, ఇందాక మా మిత్రులు ఆనందబాబు గారు చెప్పినట్లు పెన్షన్ విధానమే కాకుండా ఉద్యోగులందరూ వారు కోరుకుంటున్న కౌన్సిల్ విధానం ద్వారా వెళ్లడం గొప్ప ఆనందమయమైనటువంటి అంశం. యావత్తు భారతదేశం ఏవిధంగా ఉన్నా మన రాష్ట్రంలో ఉద్యోగులందరూ కూడా తెలుగుదేశం ప్రభుత్వానికి మద్ధతు ఇస్తున్నటువంటి సందర్భంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని లక్షా యాభైవేల మంది ఉద్యోగులు కూడా తప్పనిసరిగా కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారి ద్వారా విన్నవించుకోవడం జరిగింది. నాదగ్గరకు కూడా ఎన్.జి.వొ, ఉపాధ్యాయ సంఘ నాయకులు కూడా రావడం జరిగింది. కాబట్టి తమద్వారా మనవి చేయడం ఏమనగా కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగులను ఆదుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు..

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, చాలా మంది సభ్యులు సుధీర్ఘంగా చర్చించారు. కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఆ రోజు కూడా దేశవ్యాప్తంగా డిబేట్ జరిగింది. డిబేట్ జరిగిన తరువాత కేంద్రప్రభుత్వం ఇప్లిమెంట్ చేయడం, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి కూడా అడాప్షన్ చేసుకునే ఆప్షన్ కూడా ఇచ్చారు. ఆ రోజు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని అడాప్షన్ చేసుకోవడం జరిగింది. అడాప్ట్ చేసుకుని

ఇంప్లిమెంటేషన్‌లోకి వచ్చిన తరువాత దీనిలోని కొన్ని ఇబ్బందికరమైన అంశాలన్నింటిపై ఉద్యోగ సంఘాలు ఫీల్ అయ్యాయి. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని రిప్రజంటేషన్స్ ఇచ్చారు. వీటన్నింటినీ పరిశీలిస్తున్నాం. పరిశీలించిన తరువాత ఏం చెయ్యాలనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. పెన్షన్ రాకపోవడం కాదు, వారికి పెన్షన్ వస్తుంది. కాకపోతే పెన్షన్ రెండు విభాగాల్లో వస్తుంది. ఒకటి రిటైర్డ్ అయిన తరువాత కొంత భాగం రాగా, మరికొంత భాగం వాళ్ల కుటుంబ సభ్యులకు/ వారసులకు ఎంప్లాయి చనిపోయిన తరువాత వాళ్ల కుటుంభ సభ్యులకు వస్తుంది. కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని ఎంప్లాయిస్‌తో డిస్కషన్స్ చేస్తున్నాం. వీటిని పరిశీలించిన తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది.

మిస్టర్ స్పీకర్ : కొశ్చన్ నం.3269 (17), మినిష్టర్ ఫర్ మార్కెటింగ్ ..

మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్

<u>సభ్యులు సర్వశ్రీ</u>
పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
వై.విశ్వేశ్వర రెడ్డి
ఆళ్ల రామకృష్ణా రెడ్డి,
డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన మార్కెటింగ్ అండ్ గిడ్డంగుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

ఎ) ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను పరిక్షించేందుకు మార్కెట్ ప్రమేయ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందా..

బి) అయితే, ఆ వివరాలు ఏమిటి.

సి) లేనట్లయితే అందుకు గల కారణాలు ఏమిటి, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి.

మార్కెటింగ్ అండ్ గిడ్డంగుల శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్.ఆది నారాయణ రెడ్డి) గారి సమాధానం.

శ్రీ సి.హెచ్. నారాయణ రెడ్డి : అధ్యక్షా ఈ ప్రశ్న అడిగిన ఏ సభ్యులు కూడా ఇక్కడ లేరు. అందరూ బయట ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఆన్సర్ చెప్పండి.

సమాధానం

ఎ) లేదండి

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఎంతో కొంత మొత్తానికి అమ్ముకోకుండా రైతులను పరిరక్షించేందుకు వివిధ ప్రభుత్వ పథకాల క్రింద వ్యవసాయ సరుకులను రైతుల నుండి నేరుగా సేకరించవలసిందిగా సంబంధిత రాష్ట్ర నోడల్ ఏజన్సీలను ప్రభుత్వం ఆదేశిస్తున్నది. దీనికోసం సపరేట్‌గా ఫండ్ అలకేషన్ లేదు.

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర కుమార్ గారు..

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): గౌరవ మంత్రి గారు వారి స్టేట్‌మెంట్‌లో ఒక మాట చెప్పారు. ఎప్పుడైతే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఉండవో అప్పుడు ప్రభుత్వ ఏజన్సీల ద్వారా మేము కొనుగోలు చేస్తామని చెప్పారు. రైతులు పండించిన గత సంవత్సరపు మిర్చిపంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడాన్ని ఇవాళ మనం చూశాం. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుకు వచ్చింది కొనుగోలు చేసింది. అదే మిర్చి ఇవాళ రూ.15000/- ల వరకు అమ్ముతున్న విషయం మనం చూశాం. రైతులకు సంబంధించిన పంట ఉత్పత్తులు వచ్చినప్పుడు మార్కెట్ శక్తులు ఏవైతే ఉన్నాయో ఆ శక్తులు రైతులను దోపిడీ చేయడం మనం చూస్తున్నాం. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు అండగా ఉండాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది. నేను ముఖ్యంగా మంత్రి గారిని కోరేది ఒకటే. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు రకరకాల పంటలకు గిట్టుబాటు ధర లేని పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుకు వచ్చి ఏజన్సీల ద్వారా రైతుల దగ్గర ఉన్న శనగలు, మొక్కజొన్న, తెల్లజొన్నలు, పసుపు, మిర్చి వంటి పంటలను కొనుగోలు చేసిన నేపథ్యం ఉంది. నేను మంత్రి గారిని నేను కోరుకునేది ఏమంటే.. మా డెల్టా ప్రాంతంలో మినుములకు గిట్టుబాటు ధరలు లేక, ధరలు పడిపోయి అమ్ముకోలేని పరిస్థితుల్లో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల దయచేసి మంత్రి గారిని కోరేది ఏమనగా గత సంవత్సరం మినుములు

పంట పండినా కూడా గిట్టుబాటు ధరలు లేనందున, ధరలు పడిపోయి.. రూ.3000/-, రూ.2500/-లకు పడిపోయిన నేపథ్యంలో రైతులు అమ్ముకునే పరిస్థితిలో ఉన్నారు. మళ్లీ ఖరీఫ్ వస్తుంది, రబీ వస్తుంది. ఇప్పటికీ రైతుల దగ్గర మినుములు ఉన్నాయి కాబట్టి కనీస మద్దతు ధరతో రైతుల దగ్గర ఆ మినుములను కొనుగోలు చేసే విధంగా కేంద్రప్రభుత్వ రంగ సంస్థలు అయిన నాఫెడ్, మార్క్‌ఫెడ్‌లతో మాట్లాడి వెంటనే మినుములను కొనుగోలు చేసే ప్రక్రియను చేపట్టాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే ఏదైతే మిర్చిని కొనుగోలు చేశారో.. దానికి సంబంధించిన డబ్బులు రైతులకు చెల్లించాల్సిన అవసరం ఉంది కాబట్టి త్వరితగతిన ఆ బకాయిలను చెల్లించాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే అదనంగా రూ.1500/- ధర ఇచ్చి రైతుల దగ్గర నుండి కొనుగోలు చేశాం. చాలా మంది రైతులకు ఇంకా ఆయొక్క అదనపు ధర అంటే ఏదైతే మనం అడిషినల్ సపోర్ట్ ప్రైస్‌కు సంబంధించి చెల్లించాల్సిన అవసరం ఉంది. కాబట్టి వెంటనే చెల్లించాల్సిందిగా కోరుతున్నాను. గౌరవ మంత్రి గారికి ముఖ్యంగా విజ్ఞప్తి చేసేదేమంటే మినుము రైతులు చాలా సంక్షోభంలో ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధరలు లేని కారణంగా మినుములును అమ్ముకోలేని నిస్సహాయక స్థితిలో మినుము రైతులు ఉన్నారు. గత సంవత్సరంలో కూడా మినుము పంట నష్టపోయిన నేపథ్యం ఉంది. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుని రైతుల దగ్గర నుండి మినుములును కొనుగోలుచేసే విధంగా చర్యలు చేపట్టాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రాజేంద్ర ప్రసాద్..

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి)ః ధన్య వాదాలు అధ్యక్షా. ప్రశ్న ప్రతిపక్ష పార్టీ వారి నుండి వచ్చినప్పటికీ ఇది యావత్తు రైతాంగానికి సంబంధించిన అంశం. గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో కూడా రైతులను ఆదుకోడానికి మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను ఏర్పాటు చేసి అనేక సందర్భాలలో రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించే విధంగా చేయడం జరిగింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ మూడు సంవత్సరాలలో కూడా మొదటినుండి ఒక సంవత్సరం మొక్క జొన్నలు, ఒక సంవత్సరం జొన్నలు, ఒక సంవత్సరం మినుములు, ఒక సంవత్సరం పెసలు, పసుపు కొనుగోలు చేయడం, అదే విధంగా మిర్చి రైతులను కాపాడే విధంగా సబ్సిడీ ఇవ్వడం వంటివి జరిగాయి. సోదర శాసనసభ్యులు నరేంద్రగారు చెప్పినట్లుగా మినుములు ఈ రోజు అత్యంత తక్కువ ధరకు కొనుగోలు చేసే ప్రయత్నం జరుగుతోంది. రైతులు తమ మినుములును అమ్మేందుకు ఇష్టం లేకపోవడంతో తమ దగ్గరే ఉంచుకుంటున్నారు. కాబట్టి ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం

ఉందని ఈ సందర్భంగా తమను కోరుతున్నాను. అంతే కాకుండా ఈ రోజు మినప పంటను మనం నిర్లక్ష్యం చేసినట్లైతే భూసారం తగ్గే పరిస్థితి ఉంది. మినుము పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను వేసినట్లైతే భూసారం తగ్గే పరిస్థితి ఉంది. మినుము పంటతో భూసారం పెరిగితే ప్రత్యామ్నాయ పంటలతో భూసారం తగ్గిపోయే ప్రమాదం ఉంది. ప్రత్యామ్నాయ పంటల వైపు ఆలోచించే ముందు మినప పంటను ప్రోత్సహించే విధంగా చూడాలి. పోషక విలువల్ని, ఆహార భద్రత కాపాడాలంటే మినపపంటను కాపాడాల్సిన అవసరం ఉంది.

10.30 AM.

పోషక విలువలును కాపాడాలన్నా, ఆహారభద్రతను కాపాడాలన్నా మినప పంటను కాపాడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈరోజున దేశ వ్యాప్తంగా చూసినా కూడా మిగతా పంటల కంటే మినప పంటను చూసుకుంటే అవసరమైన దానికంటే ఎక్కువ మనం పండించటం లేదు. దీనికి డిమాండ్ ఎందుకు తగ్గుతుందో కూడా మనకు తెలియని విధానం. కాబట్టి సప్లై, డిమాండ్ రెండిటినీ కూడా మనం correlate చేసి చూసుకున్నట్లయితే ఇది చాలా అవసరమైన అంశంగా ప్రభుత్వం భావించాలి. మనం స్పందించాల్సిన అవసరం ఉంది. మంత్రివర్యులు గారు Market Intervention Fund గతంలో ఏరకంగా అయితే మిగతా పంటలకు గిట్టుబాటు ధర లభించేవిధంగా మనం ప్రయత్నం చేసి రైతాంగాన్ని ఆదుకున్నామో, ఈరోజున మినుమును పండించే రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం, బాధ్యత ప్రభుత్వం మీద ఉందని చెప్పి మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిష్టరుగారు.

శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి (జమ్మలమడుగు): సర్, వాస్తవానికి సభ్యులిద్దరూ అడిగిన ప్రశ్నల కంటే కూడా ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి. మొక్క జొన్న సమస్య కూడా ఉంది. తర్వాత మినుములతోపాటు పెసలు కూడా కొనేందుకు ప్రభుత్వం 100 శాతం ముందుకొచ్చింది. అదేకాకుండా మొన్న అనంతపురం జిల్లా వాళ్లు పార్టీ మీటింగ్‌లో మాట్లాడినప్పుడు వేరుశెనగ గురించి కూడా అడిగారు. MSP కంటే కూడా మార్కెట్‌లో 60 శాతం రేటు ఉంది. దానికోసం మొన్ననే 10వ తేదీన జి.ఒ. కూడా ఇవ్వడం జరిగింది. సభ్యులు నరేంద్రకుమార్ గారు, రాజేంద్రప్రసాద్‌గారు అడిగినట్లు 100 శాతం మినుములు, పెసలు కొంటున్నాం, సభ్యులు చెప్పినట్లు మిర్చీకి, పసుపుకు కూడా కొంత బ్యాలెన్స్ అమౌంట్ ఉంది. అది కూడా వారం రోజుల లోపల క్లియర్ చేసేందుకు అధికారులకు చెప్పడం జరిగింది. అమౌంట్ సమస్య లేదు. కానీ, అకౌంట్ షీట్‌లో వారి మధ్య చిన్న టెక్నికల్ సమస్య వలన ఆలస్యం

అవుతుంది తప్ప, ప్రభుత్వం వద్ద డబ్బు కొరత అయితే లేదు. వాస్తవంగా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏమైనా కూడా గత ప్రభుత్వం కంటే, గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పభుత్వంలోని డేటా ప్రకారం 13 జిల్లాల్లో రూ.120 కోట్లు ఖర్చు పెడితే ఇప్పటికి ఈ మూడున్నర సంవత్సరాలలో రూ.1650 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టినది వాస్తవం.

(ఈ సమయంలో సభ్యులు బల్లలు చరిచారు)

MSPకి తగ్గట్లుగా ఆలోచన చేసి అన్ని రకాలుగా కూడా కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క ఆలోచన, మొన్న కూడా మాకు చెప్పారు. వేరుశెనగ పంటకు సంబంధించి చెప్పిన వెంటనే జి.ఓ. ఇవ్వమని చెప్పారు. 10వ తేదీ ఉదయం అడిగితే, వెంటనే 10వ తేదీ రాత్రే జి.ఓ. ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఆలోచన.. ఏ అవసరం వచ్చినా కూడా, గతంలో ఉల్లి రేటు, రైతుల రేటు రూ.40లు ఉంటే మార్కెట్‌లో రూ.22లకే వినియోగదారులకు రైతు బజార్ల ద్వారా పంపిణీ చేయడం జరిగింది. అంటే రేటు ఎక్కువగా ఉన్నప్పుడు, అవసరమైతే రైతుల దగ్గర ఎక్కువ రేటుకు కొని తక్కువ రేట్లకు వినియోగదారులకు పంపిణీ చేయడం జరుగుతుంది. గతంలో అట్లాగే టమోటా రేటు కూడా పెరిగినప్పుడు సేకరించడం, రేటు తగ్గినప్పుడు రైతులతో కొనడం, రేటు ఒక్కొక్కసారి వినియోగదార్లుకు ఇబ్బంది వచ్చినప్పుడు ప్రభుత్వమే నష్టం భరించి అవసరం కొద్దీ వినియోగదార్లకు సప్లై చేయడం కూడా జరిగింది. టమోటా అయితే ముఖ్యంగా మదనపల్లె, చిత్తూరు జిల్లాలో 50 పైసలు కేజీ ఉంటే, ఒక్కోసారి రూ.80 లు ఉండేది. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు ఇద్దర్నీ బ్యాలెన్స్ చేసే విధానం కూడా ఆలోచన చేసి, ప్రభుత్వమే నష్టం భరించి అటు రైతులకు, ఇటు వినియోగదారులకు బ్యాలెన్స్ చేయడం కూడా జరిగింది. ఇప్పుడు ఇంకా మన వాళ్ల చాలామంది ఈ డిబేట్‌లో పాల్గొని ఇంకా మాట్లాడాల్సిన అవసరం ఉంటే మాట్లాడితే సవివరంగా చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎందుకంటే ఇది అందరికీ సంబంధించిన ప్రశ్న. ప్రతిపక్షం వాళ్ల రాకపోవడం తప్పు అనేదాని కోసమే మొదట ఈ ప్రశ్న వేయడం జరిగింది. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: ఓకే. ఎప్పుడూ కూడా మినిష్టరు గారూ, పంటలు రైతు చేతికి వచ్చినప్పుడు మార్కెట్ ఫోర్సెస్ విజృంభిస్తాయి. సిండికేట్ అయి దోపిడీ చేయటానికి సిద్ధమవుతాయి. అలాంటప్పుడు ఈ Market Intervention Fund అనేది ప్రభుత్వ పరంగా ఇస్తే అది Civil Supplies Corporation కావచ్చు, MARKFED కావచ్చు, NAFED కావచ్చు, Cotton Corporation of India కావచ్చు, ఏదైనా సరే, అంటే మార్కెట్ ఫోర్స్ ఆ సిండికేట్‌ను బ్రేక్ చేయడానికి Intervention Fund

ఉపయోగపడుతుంది. సకాలంలో గనుక దానిని పెట్టి రైతులను ఆదుకుంటే మార్కెట్ ఫోర్సెస్ కంట్రోల్‌కి వస్తాయి. So, intention is good. దానికి చేస్తున్నది బాగుంది. ఈ market interventionతో కొన్ని సరకులు తర్వాత లాభాలు కూడా సంపాదించాయి. Civil Supplies Corporation కు, మార్క్‌ఫెడ్‌కు లాభాలు వచ్చాయి. కాబట్టి it's not a waste. కానీ ఇది రైతులకు మాత్రం చాలా వరం.

(ఈ సమయంలో సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః బుచ్చయ్య చౌదరిగారు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం)ః సర్, ఇప్పటివరకూ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చాలా బాగున్నాయి. దాంట్లో no doubt. At the same time, market interventionతోపాటు storage facility, transport facilities పెంచాల్సిన అవసరముంది. ఈ perishables ఉంటాయి. ఇందాక మంత్రివర్యులు ఆదినారాయణరెడ్డిగారు చెప్పినట్లుగా చిత్తూరులో టమోటా 50 పైసలుంటే ఇక్కడ రూ.50 లో, రూ.80 లో అమ్మటం సరైన విధానం కాదు. రాష్ట్రంలో ఎక్కడా కూడా స్టోరేజ్ సదుపాయం లేదు. పైగా మహారాష్ట్ర లాగానో, లేక తెలంగాణాలోనో ఉన్నట్టుగా మన మార్కెట్‌యార్డుల పరిస్థితి కూడా బాగోలేదు. మార్కెట్‌యార్డులు పేరుకే ఉంటున్నాయి గానీ, ఎక్కడా రుసుములు వసూలు చేసుకుంటున్నాయి గాని, పెర్‌ఫెక్ట్‌గా నడవటం లేదు. గుంటూరులో మిర్చీ యార్డు లాంటివి తప్పితే చాలా యార్డులు నడవటం లేదు. యార్డులను పటిష్టం చేసి, స్టోరేజ్ సదుపాయం, అనేక రకాల పంటలకు స్టోరేజ్ సదుపాయం పెరగాల్సిన అవసరం ఉంది. ఒక్క ధాన్యానికే కాకుండా ఇతర పంటలకు కూడా స్టోరేజ్ సదుపాయం పెంచడం, అలాగే పెరిషబుల్స్ కోసం ప్రత్యేకమైన కంటెయినర్స్ కావాలి. ఎక్కడనుంచైనా వేరే ప్రాంతానికి ట్రాన్స్‌పోర్టేషన్ ఫాస్ట్‌గా వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. దానికి ఎక్స్‌ప్రెస్ వే లాగా వెళ్లటం కోసం ఏర్పాటు చేయటానికి ఏదైనా స్పెషలైజ్డ్ కంటెయినర్ కోల్డ్ స్టోరేజ్ గాని, కంటెయినర్స్ గాని ఏర్పాటుచేయడానికి ఆలోచన చేయమని మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే మీరు (గౌరవ సభాపతినుద్దేశించి) అన్నది కరెక్టు సర్. రైతులకు ఇవాళ గిట్టుబాటు ధర కోసమే. ఖర్చులు పెరిగాయి, వాళ్ల ఆదాయాలు తగ్గుతున్నాయి. ఎప్పుడైతే గిట్టుబాటు ధర వస్తుందో, వాళ్లు సవ్యంగా పంటలు వేసుకోవడానికి, ఫుడ్ గ్యారంటీ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. మనం కోరేదల్లా.. మీరు (గౌరవ సభాపతినుద్దేశించి) అన్నట్టుగా మధ్య దళారీ వ్యవస్థ ఎక్కువగా లాభపడుతోంది. ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో జరిగే నష్టం.. ఆన్‌లైన్

ట్రేడింగ్ వచ్చిన తర్వాత కూడా ఒకేసారి కొనేస్తారు, తర్వాత ధరలు పెంచేస్తారు. ఇవాళ సుబాబుల్‌దీ అదే పరిస్థితి. సుబాబుల్ పేపర్ మిల్స్ కొంటారు. పేపర్ మిల్స్ డైరెక్టుగా కొనటం లేదు. రైతు ఇస్తానూ అన్నా తీసుకోవడం లేదు. మధ్యలో మళ్లీ మిడిల్ మెన్‌ను పెట్టి, దళారీ దగ్గర కొనే పరిస్థితి వస్తుంది. మళ్లీ మార్కెట్ యార్డు అని పేరు చెప్పి మధ్య దళారీనే పెట్టి కొంటున్నారు గానీ నేరుగా రైతు ఇస్తానూ అన్నా తీసుకోవడం లేదు. సుబాబుల్ గానీ, యూకలిప్టస్ గాని. వీటన్నిటిమీద ఒక సమగ్రమైన ప్రణాళికగా వెళ్లాల్సిన అవసరం ఉంది. ఇంత ఖర్చు పెడుతున్నాం. మీరు (గౌరవ సభాపతినుద్దేశించి) అన్నది కరెక్ట్ సర్. ధరలు అప్ అండ్ డౌన్ వచ్చినప్పుడు లాభసాటిగానే మారుతున్నాయి. ఇవాళ మనం వరికి మద్ధతు ధర ఇస్తున్నాం. నిన్ననే నేను మార్కెట్ యార్డు కొనుగోలు దగ్గరికి వెలితే ఎవరూ తీసుకురాలేదు. సొసైటీలు దగ్గరకు తీసుకురాలేదు. ఎందుకంటే బయట రూ.60లు అదనంగా మిల్లర్లు కొంటున్నారు. అప్పుడు ఇంటర్వెన్షన్లో పెద్ద అవసరం లేని పరిస్థితి వస్తోంది. మద్ధతు ధర ఇచ్చినా కూడా నేరుగా మిల్లర్లు ఎక్కువ రేటుకు కొన్నప్పుడు వాళ్ల దగ్గరకు వెళ్తున్నారు. తగ్గినప్పుడు మనం కొంటున్నాం. అలాగే ఇతర పంటలు కూడా ముఖ్యంగా కూరగాయలు, ఆకు కూరలు, కూరగాయలన్నింటిలో ధరలు హెచ్చుతగ్గులు వస్తున్నాయి. దానిమీద కూడా ఒక విధానంలో వ్యవసాయ శాఖామాత్యులు, మార్కెటింగ్ శాఖా మాత్యులు ఒక సమగ్రమైన ప్రణాళికతో కంబైండ్‌గా వెళ్తేనే గానీ మనం న్యాయం చేయలేము. దానిమీద కూడా ఆలోచన చేయమని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ అత్తర్ చాంద్ బాషా గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి)ః ధన్యవాదాలు అధ్యక్షా. 9వ తేదీన టిడిఎల్‌పి సమావేశం జరిగినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో ఉన్న సమస్యల గురించి చర్చించినప్పుడు అనంతపురం జిల్లా వాసిగా నేను మాట్లాడాను. వేరుశెనగ పంట పండించే రాష్ట్రంలో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో మరీ ముఖ్యంగా కదిరి నియోజకవర్గం ఉంది. కాబట్టి నేను ముఖ్యమంత్రిగారికి విన్నవించి, ఈసారి వేరుసెనగ పంట అయితే, వర్షాలు పుష్కలంగా పడ్డాయి, పంటలు కూడా బాగా పండాయి. కానీ గిట్టుబాటు ధరలు లేక రైతన్నలు కష్టపడుతున్నారు, ఇబ్బంది పడుతున్నారు సర్ అని చెప్పాను. మాకు MSP ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తే బాగుంటుందని చెప్పి ఆరోజు రాత్రి ముఖ్యమంత్రిగారితో మాట్లాడితే, మంత్రివర్యులు చెప్పినట్లు తక్షణమే 10వ తేదీన జి.ఒ. ఇచ్చి, జి.ఒ. ద్వారా ఆయిల్ ఫెడ్ ద్వారా MSPకి కొనుగోలు చేయండీ అని చెప్పినందుకు మొదటిగా

ముఖ్యమం(త్రిగారికి రాయలసీమ జిల్లా వాసుల తరఫున మరీ ముఖ్యంగా అనంతపురం జిల్లా వాసుల తరఫున (పత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

(ఈ సమయంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

ఎందుకంటే ఆయన రైతుల పక్షపాతి.. రైతుల కోసం ఏవిధంగా కష్టపడి రైతుల సమస్యలపైన ఏవిధంగా స్పందిస్తున్నారో రాష్ట్ర (పజలకు తెలుసు. మరీ ముఖ్యంగా ఆరోజు కూడా 9వ తేదీ రా(త్రి చెబితే 10వ తేదీ ఉదయమే ఒక జి.ఓ.ను తీసుకొచ్చి తక్షణమే ఆయిల్‌ఫెడ్ ద్వారా వేరుసెనగకాయలు కొనటానికి (ప్రభుత్వం చర్యలు తీసుకున్నందుకు మరొక్కసారి ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా వేరుసెనగ పంటకు కూడా మార్కెట్‌యార్డుల్లో వారికి ఒక భ(ద్రత అనేది ఇచ్చి దానిమీద లోన్ ఇస్తే, ఇలాంటి సమయాల్లో మంచి పంట వచ్చినప్పుడు వాళ్లు దళారీల దగ్గర, అదేవిధంగా వడ్డీ వ్యాపారస్తుల దగ్గర లెక్క తీసుకుని వారు నష్టపోకుండా, ఏదైతే వేరుసెనగ పంట పండిందో ఆ పంటను (ప్రభుత్వమే మార్కెట్‌యార్డు గొడౌన్‌లో ఉంచుకుని వారికి రుణ సదుపాయం కలిగిస్తే ఇంకా బాగుంటుంది. ఎందుకంటే దళారుల దగ్గర, వడ్డీ వ్యాపారస్తుల దగ్గర తీసుకుని రైతులు నష్టపోయి, ఇబ్బందులు పడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని చూశాం. ఇప్పుడు రాష్ట్రంలో (పతీ ఒక్క రైతూ సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే ఈసారి ఎప్పుడూ లేని విధంగా ఇన్‌పుట్ సబ్సిడీ వచ్చింది, బీమా వచ్చింది, రుణ విముక్తి కలిపించాము కాబట్టి. ఎక్కడా కూడా రైతులు.. ఈసారి వర్షాలు కూడా సరైన సమయంలో పడటం వలన మంచి పంటలు పండి, చెరువులు, కుంటలు, డ్యామ్‌ల అన్నీ నిండి సశ్యశ్యామలంగా ఉన్నాయి. కాబట్టి మంచి పంటలు పండించేందుకు ఆస్కారం, అవకాశం ఉంది. ఈరోజు 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్య(క్రమంలో వెళ్లినప్పుడు (పతీ ఒక్క రైతు ముఖం కళ్లల్లో ఎప్పుడూ లేని ఆనందం, సంతోషం చూశాము.

10.40 AM

ఎప్పుడు చూసిన రైతులు ఏదోవిధంగా ఆందోళన చెందేవారు. కానీ ఈసారి మా(తం (పభుత్వం నుండి అందిన సహాయం అయితేనేమి, అదేవిధంగా సరైన సమయంలో వర్షాలు పడి ఈసారి వేరుశెనగ పంట గానీ.. వర్షాలు కూడా సమృద్ధిగా పడి చెరువులు, కుంటలు నిండినందుకు రైతులు ఆనందంగా ఉన్నారు. కాబట్టి (పభుత్వం ఇంకా ఈ రైతుల కోసం, (పయివేట్ గోడౌన్లలో, కోల్డ్ స్టోరేజ్‌లలో సరకు తీసుకొనిపోయి పెడితే 50 శాతమో, 60 శాతమో రుణ సదుపాయం కల్పించేవిధంగా (పభుత్వం కూడా మార్కెట్ యార్డులలో, మరీ ముఖ్యంగా వేరుశనగ రైతులకు గిట్టుబాటు ధర లేని ఇటువంటి

సమయంలో రైతులకు రుణ సదుపాయం కల్పిస్తే చాలా బాగుంటుందని నేను కోరుకుంటూ మరొక్కసారి ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారూ..

శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి (జమ్మలమడుగు): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బుచ్చయ్య చౌదరి గారు గానీ, శ్రీ చాంద్ బాషా గారు గానీ ఇద్దరు చెప్పిన ప్రకారం కోల్డ్ స్టోరేజులు గానీ, ట్రాన్స్‌పోర్టుకు పర్మిషన్ కోసం చాలా భారీ ఎత్తున రూ.250 కోట్లతో మొన్ననే నాబార్డ్ వాళ్లు 6.75 శాతంతో ఈ కోల్డ్ స్టోరేజీల నిమిత్తం Central Warehousing Corporation వారికి నాబార్డ్ లోన్ ఇస్తామని పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఇక్కడున్న అందరి సభ్యులను నేను కోరేది, ఎక్కడెక్కడ వారియొక్క మార్కెట్ యార్డులలో గోడౌన్స్ రిపేర్లు గానీ, కొత్త గోడౌన్లు గానీ లేదా కోల్డ్ స్టోరేజులు గానీ ఉన్నాయో వాటిపై రిక్వెస్ట్ ఇస్తే, వచ్చే సంవత్సరం ఏప్రిల్ తరువాత.. ఇప్పటికే 21 కోల్డ్ స్టోరేజీలు కట్టడానికి టెండర్లు పిలిచాం. ఇంకా ఏమైనా తక్కువ వచ్చినా, రిక్వెస్ట్‌పై నా చాంబర్ దగ్గరికి వచ్చి అడిగినా లేదా రిక్వెస్ట్ లెటర్ వాళ్లు పంపించినా కూడా 100 శాతం అమలు చేసే దానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది అధ్యక్షా.

అదేకాకుండా గౌరవ సభ్యులు శ్రీ చాంద్ బాషా గారు చెప్పినట్లు వేరుశనగ నిమిత్తం జీవో ఇవ్వడం కాదు.. నేను, వ్యవసాయ మంత్రి గారు కలిసి 26 సెంటర్లు కొనుగోలు కేంద్రాలు.. అటు కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లో ప్రధానంగా వేరుశనగ పంట బాగా పండేది. వాటికోసం 26 కేంద్రాలలో కూడా వెంటనే కొనమని చెప్పాం. వేరే మా ఏజెన్సీ నుండి డబ్బును అడ్జెస్ట్ చేసుకొని, అవసరమైతే సీఎం గారు చెప్పడం, బ్యాంక్ లోన్ తీసుకోనైనా కోల్డ్ స్టోరేజులు వెంటనే ఏర్పాటు చేయమని చెప్పడం జరిగింది.

అదేకాకుండా గౌరవ సభ్యులు శ్రీ చాంద్ బాషా గారు ఒక సూచన చెప్పారు. ఏదైనా ఒక వస్తువు గోడౌన్ లోపల పెట్టినపుడు 75 శాతం లోన్ ఇస్తున్నారు. ఆయన 50, 60 శాతం అంటున్నారు. 75 శాతం లోన్‌ను అతి తక్కువ వడ్డీతో ఇస్తున్నారు. అంటే కేవలం 8 శాతం వడ్డీతో రైతులకు ఇస్తున్నారు. మళ్లీ సరకు పోయేలోపల ఆ డబ్బు కడితే ఆటోమేటిక్‌గా రిలీజ్ చేస్తారు అధ్యక్షా. ఇది వాస్తవ పరిస్థితి అధ్యక్షా. థాంక్యూ అధ్యక్షా.

MR.SPEAKER: Question No:3366 is postponed at the request of the Member.

Question No: 3272 (19) Minister for Mines.

(ప్రశ్ననెం. 3272 (19) **అక్రమ ఇసుక తవ్వకాలు**

సర్వ శ్రీ / శ్రీమతి

ఆర్.కె. రోజా,

దాడిశెట్టి రామలింగేశ్వర రావు (రాజా),

కాకాని గోవర్ధన్ రెడ్డి,

పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి – ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన గనులు, భూగర్భశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో పొందుపరచిన ప్రక్రియకు విరుద్ధంగా అనేక మంది వ్యక్తులు అక్రమంగా ఇసుక త్రవ్వకాలను చేపడుతున్నారా ;

ఆ) అయితే ఆ వివరాలు ఏమిటి ; అందులో ప్రమేయమున్న వ్యక్తులపై తీసుకున్న చర్యలు ఏమిటి?

గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు) గారి సమాధానం

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బగ్గు రమణమూర్తి : సార్, నా నియోజకవర్గంలో నదులు ఎక్కువగా ఉన్నాయి. వంశధార నది ఉంది. ఈ వంశధార నది నుంచి వైజాగ్‌కి ఇసుక పర్మిట్స్ ఇస్తున్నారు. ఎంత ఇసుక తీసుకొని వెళుతున్నారో, ఎంత వెళుతుందో ఒక లెక్కా జమ లేదు. దానివల్ల చాలావరకు దోపిడి జరుగుతోందని నేను భావిస్తున్నాను సార్. దానిని నియంత్రించాల్సిన అవసరం ఉంది. అంటే మధ్యదలారీలు కలిపి అందులో ఇచ్చేసి, ఎవరికైతే పర్మిట్లు ఇచ్చారో, పర్మిట్లకు పక్కన కలిపి మళ్లించినట్లు సమాచారం ఉంది. అందువల్ల శ్రీకాకుళం జిల్లా మడపాం దగ్గర నుంచి రోజుకు దాదాపు 150 లారీల వరకు వెళుతున్నాయి. ఇచ్చిన పర్మిట్ల కంటే ఎక్కువగా వెళ్లినట్లు భావన ఉంది. దానిపై మంత్రి గారు ప్రత్యేక దృష్టి పెట్టి, అక్కడ మనం ఎంత పర్మిట్ ఇచ్చాం, ఎంత వెళ్లింది, ఎవరికైతే పర్మిట్లు ఇచ్చామో వారికి వెళ్లిందా లేదా వేరే వారికి వెళ్లిందా అనేది పరిశీలించాలి.

ఉచితంగా ఇసుక ఇవ్వడం వలన ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారు. అయినప్పటికీ కొంతమంది దోపిడిదారులు దీనిని ఉపయోగించుకుంటున్నారు. వారిపై మనం కఠినంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరముందని ఈ సభ ద్వారా, మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో బీజేపీ సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : విష్ణుకుమార్ రాజు గారూ..

శ్రీ బగ్గు రమణమూర్తి : సార్, ఇంకొకటి ఉంది. మాకు ఎక్కడైతే శాండ్ రీచులున్నాయో ఆ త్రోవలు బాగా డ్యామేజీ అవుతున్నాయి. ఇసుక మా ప్రాంతం నుంచి వెళుతుంది. రోడ్లు బాగా డ్యామేజి అవుతున్నాయి. కాబట్టి సాండ్ రీచులు ఉన్న ఏరియాలను రోడ్ల మరమ్మతులకు ప్రత్యేకంగా నిధులు మైన్స్ శాఖ ద్వారా మంజూరు చేయమని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : రాజు గారూ..

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇసుక మూలాన బిల్డర్స్ సమస్యలను ఎదుర్కొంటున్నారని, దోపిడి జరుగుతోందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి, అలాగే different Departmental Agencies కూడా ప్రభుత్వ భవనాలు కట్టడానికి ఇబ్బంది అవుతుందనే ఉద్దేశంతో ఇసుకను ఫ్రీగా ఇద్దామని ఎంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు కానీ దురదృష్టమేమంటే, ఇదివరకు రేటు తక్కువగా ఉండేది, ఇప్పుడు రేటు పెరిగిపోయింది. కారణమేమంటే మొత్తం దోపిడి విధానం ఎక్కువైంది. ఎక్కడ చూసినా శాండ్ దోపిడి, శాండ్ మాఫియా, దారుణమైన పరిస్థితి. ఇది ఏదో ఒక విశాఖపట్నంలోనే కాదు, రాష్ట్రమంతా ఉంది. కర్నూలు నుంచి మొదలు పెడితే అక్కడ పంచలింగాల గ్రామం, చాలా పేపర్లలో కూడా ప్రముఖంగా పబ్లిష్ చేశారు అధ్యక్షా. నేను ఎంక్వైరీ కూడా చేశాను. వాస్తవం అధ్యక్షా. అక్కడ రెండు గ్రూప్స్ క్లాష్....

చదువుకున్న విద్యార్థులు కూడా ఉద్యోగం ఎందుకులే, శాండ్ మైనింగ్, లేకపోతే శాండ్ మాఫియా, sand illegal mining చేసుకుంటే డబ్బులు ఎక్కువగా వస్తాయనే ఉద్దేశంతో majority of the people చాలా ఈజీగా డబ్బులు సంపాదించవచ్చు అనే భావనతో ఈ illegal sand transportation, sand mining క్రింద వాళ్లు వెళుతున్నారు.

ఇక విశాఖపట్నానికి వస్తే, అక్కడ బిల్డర్స్ గానీ, ప్రభుత్వ అధికారులు గానీ ఎవరు ఏమి మాట్లాడినా దానికి రిప్లై ఉండదు అధ్యక్షా. విశాఖపట్నంలో ఎన్నో వందల బిల్డింగ్స్ పనులు చేయడం జరుగుతోంది. ఎక్కడా కూడా అఫీషియల్‌గా పర్మిట్లు తీసుకొనో, ఏదో ఒక ఆథరైజ్డ్‌గా తీసుకోవడం లేదు అధ్యక్షా. కారణమేమంటే విశాఖపట్నానికి ఇసుక కావాలంటే శ్రీకాకుళం జిల్లా చాలా అనువుగా ఉంటుంది. ఇది వరకు శ్రీకాకుళం నుంచి వచ్చేది. ఇప్పుడు సాండ్ ఫ్రీ చేసిన తరువాత లోడింగ్ గురించి రూ.3,000 కట్టాలి. రూ.3,000 కట్టడం పెద్ద ఇష్యూ కాదు అధ్యక్షా. ప్రభుత్వం కాకపోయినా అక్కడ ఎవరైతే లోడింగ్ చేసుకుంటున్నారో వారికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం ఉంది, లేకపోతే ఇండివిడ్యువల్‌గా ఒక రీచ్‌లో మనం వెళ్లి ప్రొక్లైనర్‌ను పెట్టుకొనే అవకాశం ఉండదు కాబట్టి అక్కడ ఎవరైతే రీచ్ నిర్వహిస్తున్నారో వారు రూ.3,000 తీసుకుంటున్నారు. రూ.3,000 ఇష్యూ కాదు అధ్యక్షా. కానీ రూ.3,000 బదులుగా రూ.11,000 వసూలు చేస్తున్నారు అధ్యక్షా, అంటే రూ.8,000 తేడా ఉంది. విశాఖపట్నానికి కనీసం 300 లారీలు వస్తుంటాయి. అంటే 300 X 8000 అంటే ఒక రోజుకు రూ.24,00,000 అంటే పది రోజులకు రూ.2,40,00,000, నెలకు అయితే ఆరేడు కోట్ల దోపిడీ అధ్యక్షా. ఈ దోపిడీ విధానాన్ని ఆపమని కలెక్టర్ గారి దగ్గరకు బిల్డర్స్‌ని తీసుకొని వెళితే, వారు కూడా చేతులెత్తేశారు అధ్యక్షా. ఇక్కడి కలెక్టర్ గారు శ్రీకాకుళం కలెక్టర్ గారితో మాట్లాడినప్పటికీ కూడా సాండ్ విషయంలో మాత్రం ఈ దోపిడి మధ్యవర్తులు అధ్యక్షా... బండికి రూ.10,000 గానీ, రూ.11,000 గానీ ఇవ్వకపోతే లోడింగ్ చేసిన తరువాత బండి డెస్టినేషన్‌కు వస్తుందా లేదా అనేది డౌట్ అధ్యక్షా. కారణమేమంటే చిలకపాలెం అనే ఒక ఊరు ఉంది అధ్యక్షా. ఆ ఊరి దగ్గర ఆపుతారు, ఎవరైతే రూ.10,000, రూ.11,000 డబ్బులు కట్టలేదో, దౌర్జన్యం కాకుండా రూ.3,000 లతో మీరు ఎందుకు లోడ్ చేయరు, ప్రభుత్వం ఇచ్చిన రేటు కదా అని చెబితే, అక్కడ బండి ఆగిపోతుంది. మైన్స్ శాఖ, ట్రాన్స్‌పోర్ట్ శాఖ, ఇతర శాఖలు ఉంటే వారు కూడా వచ్చేస్తారు, బండిని రెండు మూడు రోజులు సీజ్ చేస్తారు అధ్యక్షా. దానితో ఎందుకొచ్చింది ఈ బాధ అని చెప్పి రూ.11,000 రూ12,000 కట్టి అక్కడ నుంచి తీసుకొని రావడం అవుతోంది అధ్యక్షా.

ఈ బాధ భరించలేక ఈమధ్య విశాఖపట్నం వాళ్లు ఇసుకను రాజమండ్రి నుంచి తీసుకురావడం జరుగుతోంది. రాజమండ్రిలో ఇంత దోపిడి లేదు, వాస్తవం, ఎవరినడిగినా చెబుతారు. రాజమండ్రిలో మాత్రం ఈ దోపిడి లేదు. తక్కువగా, కొద్దిగా ఉంది. రీజనబుల్‌గా ఉంటే ఇబ్బంది లేదు.

ఈ ట్రాన్స్‌పోర్టర్స్‌కి దూరం పెరిగిపోవడం వల్ల రేటు పెరిగిపోతోంది. విశాఖపట్నం వాళ్లు, మనకు శ్రీకాకుళం నుంచి గానీ, దగ్గర ఉన్న రీచ్‌ల నుంచి గానీ శాండ్ వస్తే తగ్గుతుంది. రాజమండ్రి

నుంచి అయితే దూరం పెరిగిపోయినందు వల్ల ఇబ్బంది అవుతోంది. నా కోరిక ఏమంటే, రౌడీ మామూలు ఫిక్స్ చేసేయండీ. ఆఫీషియల్‌గా ఫిక్స్ చేస్తే, ఆ రేటుకు మించి లేకుండా మధ్యవర్తులు.. ఎక్కడ చూసినా మధ్యవర్తులు. విశాఖపట్నంలో కళ్లవెంబట నీళ్లు తప్ప ఇంకేమి లేవు బిల్డర్స్‌కి. శాండ్ ఒక్కటే దొరకదు. సిమెంట్ దొరుకుతుంది, స్టీలు దొరుకుతుంది. ఆఫీషియల్‌గా కట్టిన బిల్డింగులకి శాండ్ ఎక్కడి నుంచి వచ్చిందో, ఏ రీచ్ నుంచి వచ్చిందో మీరు ఒక్కసారి అడగండి. ఒక ఎంక్వైరీ వెయ్యండి. కేవలం విశాఖపట్నంలో నెల నెలా 7 నుంచి 8కోట్ల రూపాయలు ప్రజాధనం దోపిడికి గురి అవుతోందంటే, దానిని బట్టి మన రాష్ట్రం ఎంత అభివృద్ధి సాధిస్తుందంటే ఈ ఒక్క ఉదాహరణ చాలు.

ఇందాక నేను కల్తీ గురించి మాట్లాడితే.. అబ్బా అంతా కల్తీ అయిపోయిందా, ఏమిటి ఆ మాటలు అని కొంతమంది సభ్యులు చెప్పారు. ఏమీ కాలేదు. శాండ్ కల్తీ. రివర్ శాండ్‌లో ఈ సముద్రపు శాండ్ కూడా కలిపేసి తగ్గించి ఇచ్చేస్తున్నారు. పోని కల్తీయో ఏదో ఒక శాండ్ దొరుకుతుందని అనుకుంటే రేటు పెంచుతున్నారు. ఇది చాలా దారుణం. ఇది అందరికీ చెబుతున్నాను. అందరూ వినేటట్టు ఉంటారు కానీ ఎవ్వరూ మాట్లాడరు. అదేంటో నాకు అర్థం కాదు. కానీ, నేనేదో గట్టిగా మాట్లాడితే ఇది మా నియోజకవర్గ, మీరు ఎవరు వేలు పెట్టడానికి... నేను భారతీయ జనతా పార్టీ సభాపక్షనేతను, ఈ రాష్ట్రంలో ఎక్కడైనా సరే, ఏ ఇబ్బంది వచ్చినా నియోజకవర్గాలతో సంబంధం లేకుండా ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రజలకు అన్యాయం జరుగుతుందంటే చూస్తూ ఊరుకోవడానికి మేము లేం, మిత్ర పక్షం కావొచ్చు, అయినప్పటికీ కూడా ఎక్కడన్నా తేడా జరిగితే తప్పనిసరిగా మా గళం విప్పి మీకు చెప్పవలసిన బాధ్యత మాకు ఉంది. కాబట్టి మేము చెబుతున్నాం. ఎట్టి పరిస్థితుల్లో దీనిపైన గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తేనే తప్ప ఈ శాండ్ మాఫీయా. ఈ శాండ్ మాఫీయా మూలాన ఇబ్బంది పడుతున్న ప్రజల కన్నీళ్లు మాత్రం తీర్చే పరిస్థితి లేదు. జివిఎంసి, విశాఖపట్నంలో వర్క్‌లు అయితే అవుతున్నాయి. కాంట్రాక్టర్‌గారు మీరు శాండ్ ఎక్కడ నుంచి తెచ్చారు అని అంటే, నవ్వుతారు... దీనిని మేము చూసి చూడనట్టు అయిపోతుంది... రేట్లు విపరీతం... "1100" నెంబర్ ఇచ్చారు. "1100" నెంబర్‌కు ఎవరైనా కాల్ చేస్తే వాళ్లు ఎవరికి కంప్లైంట్ ఇచ్చారనే విషయాన్ని మనం చెప్పవలసిన బాధ్యత ఉంది. దాంట్లో మన ఆధార్ కార్డు నెంబర్ అడుగుతున్నారు. ఆ పేర్లు తెలుసుకొని వీళ్లు ఎక్కడ మళ్లీ వాళ్లకి చెబుతారో అని లేనిపోని గొడవ... ఆ ఉద్దేశంతో కంప్లైంట్ కూడా చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇది మనకు జరుగుతున్న వాస్తవం. గౌరవ మంత్రివర్యులు కూడా ఉన్నారు. ఆయన కూడా ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్నవారు కాబట్టి వారి దృష్టికి ఆఫీషియల్‌గానో, అన్ ఆఫీషియల్‌గానో... దారుణమైన శాండ్ గురించి దోపిడీ అవుతోందనేది వారి దృష్టికి వచ్చిందా లేదా లేకపోతే అసలు శాండ్ చాలా దివ్యంగా,

బ్రహ్మాండంగా, చాలా నిస్పక్షపాతంగా ఏ మాఫీయాగానీ ఏదీ లేకుండా ప్రజలకు అందుబాటులోకి వచ్చిందా? ముఖ్యమంత్రిగారు ఏదైతే శాండ్ ఫ్రీగా ఇద్దామని ఒక మంచి నిర్ణయం చేశారో ఆ చేసిన నిర్ణయానికి ఫలితాలు అందుతున్నాయా? ఒక ఎంక్వైరీ వెయ్యమనండి. విశాఖపట్నంలో ఇంతమంది పోలీసు అధికారులు ఉన్నారు, రకారకాల స్కాంలు జరుగుతున్నాయి. ఈ శాండ్ కూడా ఒక స్కాం కింద ట్రీట్ చేసి, ఎంక్వైరీ వేసి, ప్రతీ బిల్డర్‌ని కాన్ఫిడెన్షియల్‌గా అడగండి. వాళ్లు ఎంత కడుతున్నారో? ఏమి చేస్తున్నారో లేకపోతే ఈ ట్రాన్స్‌పోర్టర్స్ వేరే వాళ్ల పేర్లు చెప్పి దోపిడీ ఏమైనా చేస్తున్నారా? ఇది చాలా సీరియస్ ఇష్యూ. దయచేసి మీ ద్వారా రెండు చేతులతో మీకు నమస్కరిస్తూ నేను తెలియజేసేది ఏమంటే, మీరు ఈ శాండ్ దోపిడీ దగ్గర నుంచి మమ్మల్ని కాపాడవలసిందిగా కోరుతున్నాం, లేదంటే రౌడీ మామూలు లారీకి 6వేలు ఫిక్స్ చేసేయండి. ఎవరికీ బాధ ఉండదు. అది కూడా చెక్‌ల రూపంలో అఫీషియల్‌గా ఉంటుంది. మీకు తెలియనిది ఏముంది. నేనే ఇద్దరు ఎమ్మార్వోలను పట్టించాను. 11లక్షలు ఒకరూ. బేరమాడితే 7లక్షలకు వచ్చారు. 7లక్షలకి 4లక్షల రూపాయలు చెక్స్ రూపంలో పేమెంట్. మూడు లక్షల రూపాయలు క్యాష్, అంత పెరిగిపోయింది. ప్రభుత్వం ఎంతో జాగ్రత్తతో చేద్దామన్నా కూడా ఎంతో మంచి ఉద్దేశంతో ఎన్నో పథకాలు గానీ ఎన్నో నిర్ణయాలు చేసినప్పటికీ కూడా ఇది జరగడం లేదు. దయచేసి తమరు కూడా దీనిమీద స్పందించవలసినవసరం ఉంది. ఎన్నోసార్లు శాండ్ విషయం... మనం హైదరాబాదులో ఉన్నప్పుడు కూడా ఈ శాండ్ గురించి నేను మాట్లాడటం జరిగింది. దీనిమీద తమరి భావాలు కూడా చెబితే సంతోషిస్తాం. దయచేసి దీనికి శాశ్వత పరిష్కారం అనేది పెట్టాలి, లేకపోతే శాండ్ రేటు మళ్లీ.. ఉచిత శాండ్ బదులు రేటు పెట్టేయండి. కనీసం గవర్నమెంట్ అయినా డబ్బు వస్తుంది. రేటు పెంచేయండి. రేటు పెట్టండి. ఫ్రీ సప్లై వద్దు. దయచేసి ఫిక్స్ చేయండి. ప్రభుత్వానికి డిడి కడతారు, కట్టి ప్రభుత్వ ఖజానాకి అయినా డబ్బు వస్తుంది తప్ప, లేకపోతే ఇది విచిత్రమైన దోరణి అవుతుంది. దయచేసి దీనిమీద తమరు కూడా సీరియస్‌గా స్పందించవలసినవసరం ఉంది. నమస్కారం అధ్యక్షా.

(సభ్యులు శ్రీ గౌతు శ్యాం సుందర్ శివాజీ (మైకు లేకుండా) దానికి కూడా గవర్నమెంట్‌ని అపాయింట్ చేయాలని అన్నారు)

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.

శ్రీ సుజయ్ కృష్ణా రంగారావు (బొబ్బిలి): అధ్యక్షా, ఈ ఉచిత ఇసుక విధానమనేది ముఖ్యమంత్రిగారు ప్రజలకు ఇసుక అనేది భారంగా మారకూడదనే ఒక మంచి ఆలోచన చేశారు. దీనిని

2016వ సంవత్సరం మార్చిలో ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలిసినా కూడా ఈ ఉచిత ఇసుక పాలసీ వల్ల సుమారు 550కోట్ల రూపాయల ఆదాయం రాష్ట్రానికి తగ్గినప్పటికీ ముఖ్యమంత్రిగారు మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టడం జరిగింది. ఏదైతే ఉచిత ఇసుక, ముఖ్యంగా రీచ్ దగ్గర లోడింగ్ చార్జీలు కాకుండా రవాణా ఖర్చు కూడా ఉంటుంది. కాబట్టి ఈ రెండూ తప్ప ఒక్క రూపాయి కూడా అధనంగా తీసుకోకూడదనే ఆలోచనతో ప్రవేశ పెట్టడం జరిగింది. దానికి సంబంధించి అఫీషియల్‌గా రీచ్‌లు ప్రతీ జిల్లాకి కూడా నోటిఫై చేసి, ఆ ప్రకారంగా రీచ్‌లు ఎవరైనా వెళ్లి తీసుకునే విధంగా చేయడం జరిగింది. ముఖ్యంగా మూడు విధాల డిమాండ్ ఇసుకకి ఉంటుంది. ఒకటి ప్రైవేటుగా ఎవరైనా వినియోగించడానికి, సొంత కట్టడాలు కట్టుకోవడానికి వాళ్లు వినియోగించుకుంటే, పెద్ద కాంట్రాక్టర్లు ఎవరైతే గవర్నమెంట్ వర్క్‌లు చేస్తారో ఆ గవర్నమెంట్ కాంట్రాక్టర్లకు సంబంధించిన ఇసుక వాళ్లు తీసుకోవలసినవసరం ఉంటుంది. మూడవ కేటగిరి, మన విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గారు చెప్పినట్లుగా ఏదైతే ప్రైవేటు బిల్డర్స్ ఉన్నారో అపార్ట్‌మెంట్ అవనీయండీ, ఇతర బిల్డర్స్ అవనీయండీ వారికి కూడా ఇసుక అవసరం ఉండే విషయం వాస్తవం. అయితే విశాఖపట్నానికి సంబంధించి ఒక ప్రత్యేకమైన పరిస్థితి. ఎందుకంటే, విశాఖపట్నం జిల్లాలోనే చిన్నా చితక రీచ్‌లు ఉన్నాయి. పెద్ద రీచ్‌లు లేకపోవడం వల్ల పూర్తిగా... వారు చెప్పింది శ్రీకాకుళం జిల్లా అవనీయండీ, ఈస్ట్ గోదావరి జిల్లా మీద పూర్తిగా ఆధారపడే పరిస్థితి ఉంది. విశాఖపట్నం అవసరాలకు సంబంధించి ప్రత్యేకంగా ఒక రెండు రీచ్‌లు శ్రీకాకుళం, ఈస్ట్‌గోదావరి జిల్లాలో ఇప్పటికే గుర్తించడం జరిగింది. స్పష్టంగా ఈ రవాణా ఖర్చు,లోడింగ్ ఖర్చులు ఎంత అనేవి వాటికి సంబంధించి జిల్లా కమిటీ ఏర్పాటు చేయబడింది. ఆ జిల్లా కమిటీలో జిల్లా కలెక్టర్ గారు చైర్మన్‌గా ఉండి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గారు, అదేవిధంగా ఏడి (మైన్స్) వీరంతా కూడా ఆ కమిటీలో సభ్యులుగా ఉండి ఈ రవాణా ఖర్చు ఎంత, లోడింగ్ ఖర్చు ఎంత అనేది నిర్ణయించడం జరుగుతుంది. ఆ ప్రకారం ఏదైతే నిర్ణయించడం జరిగిందో దానిని తు.చ. తప్పకుండా పాటించవలసినవసరం ఉంది. అయితే ఇక్కడ గౌరవ సభ్యులు ఏదైతే తెలియపరిచారో, ఈ లోడింగ్ ఖర్చు అవనీయండీ, ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చు అవనీయండీ, దానికి మించి వసూలు చేస్తున్నారని తెలియపరిచారో, ఇది అనేక విధాలుగా ప్రతీ ఒక్క రీచ్‌ల్లో కూడా ట్యాబ్ ఇవ్వడం జరిగింది.

ఉ.11.00

అక్కడ కూడా ట్యాబ్ ఇచ్చి టెక్నికల్ పర్సనను నియమించి అక్కడ ఎన్ని లారీలు, ట్రాక్టర్లు వస్తున్నాయనే వివరాలు అందులో నమోదు చేయడం జరుగుతోంది. కేవలం రికార్డు చేయడమే కాకుండా రవాణాలో కూడా ఆ లారీలు, ట్రాక్టర్లు ఎక్కడకు వెళుతున్నాయనేది కూడా విచారణ చేయడంతోబాటు ఆ వాహనాలు ఎక్కడికి వెళుతున్నాయో కూడా గమనిస్తున్నారు. పరిష్కార వేదిక అయిన 1100 నుంచి కూడా ఇసుక కొనుగోలు చేసిన వారిని ఎంక్వైరీ చేసి ఎంత రేటుకు ఇసుక కొనుగోలు చేశారనేది కూడా విచారిస్తున్నాం. కొనుగోలు చేసిన రేటుకు మీరు తృప్తి చెందుతున్నారా, లేక అదనంగా ఏమైనా వసూలు చేశారా అనేది కూడా విచారిస్తున్నాం. పరిష్కార వేదికకు కూడా సరైన సమాచారం ఇవ్వడానికి వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమాచారం బయటకు వస్తే తమకు ఇబ్బందులు వస్తాయని భయపడుతున్నారని గౌరవ సభ్యులు చెప్పారు. పరిష్కార వేదిక నుంచి సమాచారం బయటకి వస్తుందనే అపోహలు పెట్టుకోవలసిన అవసరం ఏమాత్రం లేదు. పరిష్కార వేదకకు ఫిర్యాదు చేసినవారి పేర్లను ఎట్టిపరిస్థితుల్లోనూ బయటపెట్టమని తెలియజేస్తున్నాను. పరిష్కార వేదిక 1100 బాగా పనిచేస్తున్నది. బిల్డర్స్‌కు ప్రత్యేకమైన రీచ్‌లు కేటాయిస్తే సమస్య పరిష్కారమవుతుంది. అది దుర్వినియోగం కాకుండా కేవలం వారి వినియోగానికే ఉపయోగించుకుంటే ప్రత్యేక రీచ్‌లు కేటాయించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం.

నరసన్నపేట శాసనసభ్యులు వారి నియోజకవర్గం నుంచి విశాఖపట్నం జిల్లాకు రీచ్ కేటాయించారని, ఎంత ఇసుక తీసుకెళుతున్నారో కూడాడా తెలియడం లేదని చెప్పారు. ప్రతీ రీచ్ దగ్గర ప్రత్యేకంగా ఒక వ్యక్తిని ట్యాబ్‌తో నియమించడంవలన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నమోదు చేస్తున్నారు. అదే విధంగా ఇసుక లారీలు తిరగడం వలన రోడ్లు దెబ్బ తింటున్నాయని కూడా ఫిర్యాదులు వస్తున్నాయి. వాటికి మరమ్మతులు నిర్వహించడానికి ఉపాధి హామీ పథకం నుంచి జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేసేలా చూడడంతోబాటు డి.ఎం.ఎఫ్.నుంచి కూడా మరమ్మతులు చేసుకోవడానికి అవకాశముంది. రవాణా, లోడింగు ఖర్చుల కోసం నిర్దేశించిన మొత్తానికి మించి వసూలు చేస్తున్నట్లయితే దానిని నివారించడానికి అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు (విశాఖపట్నం తూర్పు): అధ్యక్షా, ఈ ప్రశ్నపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. రాష్ట్రంలో పొందుపరచిన ప్రక్రియకు విరుద్ధంగా అనేక మంది వ్యక్తులు అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తున్నారా అంటే మంత్రిగారు సమాధానంలో లేదండీ అన్నారు. ఇక్కడ సభలో ఉన్నవారికి, రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. కానీ మంత్రిగారు అలా సమాధానమివ్వడం చాలా దురదృష్టకరం. అనేకసార్లు ఈ విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. విశాఖ నగరంలో

ప్రభుత్వ పనులకు గానీ, ప్రైవేట్ వ్యక్తులకు గానీ ఇసుక అవసరం చాలా ఉంది. విశాఖ జిల్లాలో ఉన్న ర్యాంపులు చాలా తక్కువ కాబట్టి రాజమండ్రి నుంచి శ్రీకాకుళం జిల్లావరకు కొన్ని ర్యాంపులు విశాఖ జిల్లా కోసం కేటాయించారు. శ్రీకాకుళం జిల్లాలో మడపాం ర్యాంప్‌ను విశాఖ నగరానికి కేటాయించడం జరిగింది. ఈ విషయం గురించి విశాఖపట్నం, శ్రీకాకుళం కలెక్టర్లతో మాట్లాడడం జరిగింది. ఒకసారి ర్యాంపులు కేటాయించిన తరువాత నాకు తెలిసి పోలీసుల జోక్యం అవసరంలేదు. కానీ పోలీసుల జోక్యం ఎక్కువైపోయి అనేకరకాల అక్రమాలు జరుగుతున్నాయి. మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చేదేమంటే, విశాఖ నగరానికి శ్రీకాకుళం జిల్లాలో మడపాం ర్యాంపును ఇవ్వడం జరిగింది. కానీ అదే ర్యాంపును విశాఖ స్టీల్ ప్లాంటుకు కూడా కేటాయించారు. విశాఖ నగరానికి కావలసిన ఇసుకకోసం శ్రీకాకుళం జిల్లాలో మరో రెండు ర్యాంపులు కేటాయించాల్సిన అవసరముంది. లోడింగ్, అన్‌లోడింగ్ ఖర్చులకోసం ప్రభుత్వం మూడు వేల రూపాయలు ఫిక్స్ చేసినట్లుగా తెలిసింది. కానీ అక్కడ ఆరు వేల రూపాయలు వసూలుచేస్తున్నట్లు తెలుస్తున్నది. విశాఖ నగరంలో ఎవరిని అడిగినా ఆ విషయం చెబుతారు. గతంలో నాలుగైదు సంవత్సరాల క్రితం 5 యూనిట్ల 10టైర్ల లారీ ఇసుక పది నుంచి పన్నెండు వేల రూపాయలుంటే ప్రస్తుతం పదిహేను నుంచి పద్దెనిమిది వేల రూపాయలు అవుతుంది. ముఖ్యమంత్రిగారు ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయడం కోసం రాష్ట్ర ఖజానాకు వచ్చే రూ.550కోట్ల రెవెన్యూ పోయినా కూడా ప్రజలకు ఇసుక ఉచితంగా లభించడం సంతోషమే. కానీ ఎక్కడా సక్రమంగా అమలు కావడంలేదు. గతంలో కూడా ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాను. ఇప్పటికైనా మంత్రిగారు ఈ విషయంలో దృష్టి కేంద్రీకరించాలి. ఐదారు సంవత్సరాల క్రితమే అయిదు యూనిట్ల లారీ పన్నెండు వేల రూపాయలుంటే ప్రస్తుతం పదిహేను నుంచి పద్దెనిమిది వేల రూపాయలు ఉంటుంది. ప్రభుత్వం ఉచితంగా ఇసుకను ఇస్తున్నా ప్రభుత్వానికి ప్రజలలో చెడ్డపేరు వస్తుంది. ముఖ్యంగా విశాఖ నగర వాసులకు 5 యూనిట్ల ఇసుక పన్నెండు వేల రూపాయలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని మీద్వారా ప్రభుత్వానికి, మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.కె.అప్పలనాయుడు (గజపతినగరం)ః అధ్యక్షా, ధన్యవాదాలు. మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు మంచి ఉద్దేశంతో ప్రజలకు ఉపయోగం ఉంటుంది కాబట్టి ఇసుకను ఉచితంగా ఇస్తే కాస్త వెసులుబాటు ఉంటుందని ఆలోచిస్తే దానికి చాలావరకు తూట్లు పొడుస్తున్నారు. జిల్లాకొక విధంగా మార్గదర్శకాలు ఉండడంవలన ఇసుక ఎవరు ఇస్తున్నారో, ఏవిధంగా ఇస్తున్నారనేది కూడా తెలియడంలేదు. ముఖ్యంగా మా జిల్లాలో చూసుకుంటే ఇసుకరీచ్‌లు చాలా ఉన్నాయి. ఎన్టీఆర్ హౌసింగ్, ఉపాధి హామీ పనులలో భాగంగా రోడ్లు కూడా వేస్తున్నారు. రీచ్‌నుంచి ఇసుక తరలించాలంటే

అనేక శాఖలనుంచి అనుమతులు పొందాల్సిన అవసరముంది. రెవెన్యూ శాఖ, పోలీసు శాఖనుంచి, ఏ గ్రామం నుంచి ఇసుక తరిలిస్తున్నారో ఆ గ్రామస్తుల నుంచి కూడా పర్మిషన్ అవసరమున్నందున పేద ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఎద్దుల బండ్లమీద ఇసుక తరలిస్తున్నవారు అన్ని జిల్లాలలో ఉచితంగా తరలించుకుంటుంటే విజయనగరం జిల్లాల్లో ఎద్దులబండిపై ఇసుక తరలిస్తున్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెవెన్యూ శాఖ నుంచి, పోలీసు శాఖనుంచి పర్మిషన్ కావాలంటున్నారు కానీ దందాగిరీ చేస్తున్నవారి వాహనాలు మాత్రం చక్కగా రీచ్‌లనుంచి ఇసుకను తరలిస్తున్నాయి. ముఖ్యమంత్రిగారు సదుద్దేశంతో ఇసుకను ఉచితంగా ఇస్తామని చెప్పారు కాబట్టి ఆ ఉద్దేశాన్ని మంచి దిశలో తీసుకెళ్లి ప్రజలకు ఇసుకను ఉచితంగా అందించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి మీసాల గీత (విజయనగరం)ః అధ్యక్షా, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా విజయనగరం జిల్లాలో కూడా వందల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అయితే గత నాలుగైదు నెలలనుంచి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు, అలాగే ప్రైవేటు వ్యక్తుల ఇళ్ల నిర్మాణానికి ఇసుక విషయంలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ విషయాలను మంత్రిగారి దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది.

11.10 am

అందుకు తగు చర్యలు తీసుకుంటామని వారు చెప్పడం జరిగింది. అయితే కొంత మేరకు ఇబ్బంది తీరినప్పటికీ కూడా ఇప్పుడు మాత్రం జిల్లాలో అన్ని నియోజక వర్గాల కంటే విజయనగరం నియోజకవర్గానికి వచ్చేసరికి ఇసుకకు చాలా ఇబ్బంది అవుతోంది. గతంలో ఉండే పాలకులు మాకు చంపావతి వద్ద ఉండే ఇసుక అంతా, మునిసిపాలిటీకి తాగు నీరు అందించే ప్రాజెక్టు వద్ద కూడా ఇసుక మొత్తం తీసేయడం వలన ఈరోజు చాలా ఇబ్బంది అవుతోంది. ఆ విషయం మంత్రి గారి దృష్టిలో పెట్టడం జరిగింది. మాకు విజయనగరానికి దగ్గరిలో ఉండే రీచ్ కేటాయించినట్లైతే తప్పనిసరిగా ఇబ్బంది నుంచి తప్పించుకోవచ్చు, ఇసుక లభ్యత లేదనే మాట రాకుండా ఉంటుందని మంత్రి గారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. గతంలోనే చెప్పినప్పటికీ ఇప్పటి వరకూ చర్యలు తీసుకోలేదు కాబట్టి ఇసుక లభ్యత కలిగించేలా, విజయనగరంలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అభివృద్ధి పనులను ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోమని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి.సూర్యనారాయణ (ధర్మవరం): ధన్యవాదాలు అధ్యక్ష. గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న రూ.550 కోట్ల రెవెన్యూని కూడా వదులుకుని ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం చాలా మంచి పాలసీ. ప్రభుత్వం డబ్బులు వసూలు చేసేటప్పుడు మా నియోజక వర్గంలో దాదాపుగా ఐదారు వేల మంది బేల్దార్లు ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది. ఈరోజు మా నియోజక వర్గం వరకూ ఒక ట్రాక్టరు ఇసుక రూ.650 నుంచి రూ.1000 ధరతో మాత్రమే ఇవాళ ఇసుక సరఫరా చేస్తున్నారు. కాబట్టి ఈ విషయంలో ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి: సార్, కన్‌స్ట్రక్టివ్ యాక్టివిటీతోబాటు డిస్ట్రక్టివ్ యాక్టివిటీ కూడా అంతే వేగంగా పనిచేస్తే సమాజం విధ్వంసం వైపు పోతుంది. ప్రభుత్వం ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ, కఠిన నిబంధనలు ఏర్పాటు చేసినప్పటికీ కూడా అనతి కాలంలోనే అక్రమంగా, ఆర్థికంగా ఆర్జించి ఆకాశమంత ఎత్తు ఎదగాలనే ఆలోచనా విధానం వలన సమాజంలో ఈ పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. అందరిలో పరివర్తన రావాలి. సరఫరా కంటే డిమాండ్ ఎక్కువగా ఉండటం వలన ఈ సమస్యలు వస్తున్నాయి. అది ల్యాండ్ మాఫియానా, లేదా ఎర్ర చందనం మాఫియానా, లిక్కరు మాఫియానా, శాండ్ మాఫియానా ఏదైనా కావచ్చు. మాది రాయలసీమ ప్రాంతం. కోస్తా ప్రాంతంలో ఇసుక లభ్యం ఎక్కువగా ఉంటుంది. మాకు వర్షాభావ పరిస్థితుల మూలాన అక్కడున్న భూగర్భ జలాలన్నీ అడుగంటిపోయే పరిస్థితుల్లో ప్రభుత్వ పరంగా ఫామ్ పాండ్స్ గానీ, లేదా నీటీ కుంటలతో బాటు చెక్‌డ్యాములో నీళ్ల రావడం, నీటిపారుదల సౌకర్యం అవన్నీ కల్పించినప్పటికీ కూడా కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిపోయే పరిస్థితి ఉంది. దీంట్లో బడాబాబులు తప్పించుకుంటున్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాల్లో ఇసుకను వాడుతుంటే కొంత మంది అధికారులు మితిమీరిన ఉత్సాహంతో అధికంగా ఫైన్ వేయడం వలన వాళ్లకు విరక్తి పుట్టి ప్రభుత్వం మీద, ప్రజా ప్రతినిధుల మీద అసంతృప్తి చెందే పరిస్థితులు కూడా ఆ ప్రాంతంలో ఉన్నాయి. ఇటీవల కర్ణాటక ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. ఎమ్ శాండ్‌ను బాగా ప్రోత్సహిస్తూ కఠినమైన నిబంధనలను రూపొందించారు. మన రాష్ట్రంలో కూడా మన ప్రభుత్వం తరపున సబ్సిడీ రేట్లకు ఇండస్ట్రీలన్నీ మండలానికొకటి గానీ లేదా నియోజకవర్గానికి ఒకటి పెట్టి ప్రభుత్వ అభివృద్ధి పథకాల్లో ఎమ్ శాండ్‌ను ఉపయోగించుకుంటే బాగుంటుంది. ఇంజనీర్ల అభిప్రాయం ప్రకారం M Sand is more standard than natural sand అనే భావన ఉంది. కాబట్టి దీనిమీద ఒక నిర్ణయం తీసుకుని ఎమ్ శాండ్‌ను అభివృద్ధి చేసేందుకు రాయితీలు ఇస్తూ, ప్రోత్సహిస్తే ఇసుక లభ్యం ఎక్కువై ఈ విధమైన మాఫియాను కూడా అరికట్టడానికి వీలవుతుందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ రావు వెంకట సుజయ కృష్ణ రంగారావుః అధ్యక్షా, ఇసుక అక్రమ తవ్వకాలు లేదు అన్నానని విశాఖపట్టణం తూర్పు ఎంఎల్ఏ గారు తప్పుపట్టడం జరిగింది. నా ఉద్దేశం ఉచిత ఇసుక విధానం వచ్చిన తరువాత, ఈ పాలసీ ప్రకారం తవ్వకాలు అనేది ఎవరైనా చేసుకోవచ్చు. కాబట్టి అక్రమ విధానం ఉండే అవకాశం లేదు. అయితే ఏదైతే ఇబ్బందులకు గురవుతున్నారో, ఏయే కార్యక్రమాలను నిబంధనల్లో పెట్టడం జరిగిందో వాటిని ఉల్లంఘించినప్పుడు, వాటి మీద తప్పనిసరిగా చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఇందాక తమరికి వివరించిన విధానాల ప్రకారం దీనిని ఎలా చెక్ చేయాలి, అక్రమ తవ్వకాలు జరుగకుండా ఏవిధంగా చూడాలనే విషయంలో అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. గజపతినగరం నియోజకవర్గ శాసనసభ్యులు చెప్పినట్లుగా వివిధ శాఖల అనుమతుల అవసరం ఎక్కువగా ఉండటం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఎడ్లబండిలో తీసుకువెళ్లినా ఇబ్బంది వస్తుందని ఏదైతే తెలిపారో అందుకు నేను చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఎడ్లబండిలో ఇసుక తీసుకువెళ్లేవారిని ఆపే హక్కు ఏ శాఖకూ లేదు. ఆ ప్రకారంగా ఎవరైనా అధికారులు ఆపితే వాళ్లమీద తప్పనిసరిగా చర్యలు తీసుకోబడతాయి. ఎడ్లబండిలో ఎవరికి వారు ఇసుక తీసువెళ్లవచ్చని స్పష్టంగా మనవి చేస్తున్నాను. అదేకాకుండా స్థానికంగా అక్కడ ఏదైతే అవసరముందో ఆ అవసరం మేరకు అధికారికంగా రీచ్ ఇవ్వకపోయినా సరే ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకున్నారు. స్థానిక అవసరాల నిమిత్తం ఇసుక రీచ్‌ను అధికారికంగా డిక్లేర్ చేయనప్పటికీ కూడా అక్కడి స్థానికులకు ఇసుక తీసుకు వెళ్లడానికి అనుమతి ఇవ్వడం జరిగింది. ఆ ప్రకారం కూడా ఇవ్వడం జరుగుతుంది. విజయనగరం శాసనసభ్యురాలు ఏదైతే తెలిపారో వర్షాకాలం వలన కొన్ని రీచ్‌లు ఆపరేషన్‌లో పెట్టినప్పటికీ కూడా నీరు రావడం వలన అవి ఆగడం జరిగింది. కాబట్టి విజయనగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇసుక రీచ్‌ల్లో తక్కువ ఇసుక ఉండటం వలన అక్కడ ఇబ్బంది వస్తోంది.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, ఓవరాల్‌గా సభ్యులు వెల్లడించిన విషయాలను చూస్తే ఉచిత ఇసుక పాలసీ అందరికీ మంచిది. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. కానీ ఆ ఫలం ప్రజలకు అందడం లేదు, దానిని రవాణాలోగానీ, లోడింగ్‌లో గానీ అంతకన్నా ఎక్కువ ఛార్జ్ చేస్తున్నారు. ఇది ప్రతీచోటా జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు కూడా చాలా చోట్ల కోప్పడటం, మందలించటం ఇవన్నీ మీరు కూడా గమనించి ఉంటారు. దానిమీద ఏమి చర్యలు తీసుకుంటారు, ఏ రూల్స్ ఫ్రేమ్ చేస్తారు, ఎట్లా అరికడతారు? These are three fundamental questions. వాటికి సమాధానాలుచెప్పండి సరిపోతుంది.

శ్రీ రావు వెంకట సుజయకృష్ణ రంగారావుః అధ్యక్షా, ముఖ్యంగా ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరుగుతోంది. వినియోగదారులెవరైతే ఉన్నారో వాళ్లందరికీ పరిష్కార వేదిక ద్వారా కాల్స్ వెళతాయి. ఆ కాల్స్ వెళ్లినప్పుడు దానిమీద సమాచారం ప్రకారం సుమారు 90 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ఈ 10 శాతం మందికి సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది. ఎంకరేజ్ చేయడం కూడా జరుగుతుంది. ఎక్కడైతే ఇసుకను అధిక ధరలకు అమ్ముతున్నారో...... విజిలెన్స్ కూడా పెంచడం జరిగింది. ఎవరైతే రీచ్‌ల దగ్గర ట్యాబులో నోట్ చేస్తున్నారో, ఆ నోట్ చేసిన సమాచారం ప్రకారం మరలా వినియోగదారుడి దగ్గరకి వెళ్లిన తరువాత కూడా ఏదైతే ట్యాబులో రీచ్ దగ్గర చెప్పారో అదే రేటుకు సరఫరా చేస్తున్నారా, లేదా కూడా వినియోగదారుడిని అడిగి చెక్ చేసుకోవడం జరుగుతుంది. కాబట్టి అన్ని విధాలుగా దీనిని కంట్రోల్ చేయడానికి ఏదైతే District Committee రవాణా ఖర్చు, లోడింగ్ ఖర్చు నిర్ణయించిందో ఆ రేటుకే సరఫరా చేయడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అనంతపురం శాసనసభ్యులు ఎమ్‌శాండ్ గురించి చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పనులు ఏవైతే ఉన్నాయో వాటిలో కొంత భాగం ఎమ్‌శాండ్ తప్పనిసరిగా వాడాలని నిబంధనలు ఉన్నప్పటికీ కూడా అది పూర్తి స్థాయిలో అమల్లో లేదు. విశాఖపట్టణంలో ఇసుక కొరత తీవ్రంగా ఉంది కాబట్టి విశాఖ జిల్లా, చిత్తూరు జిల్లాలను ఒక పైలట్‌గా తీసుకుని, అక్కడ ఎమ్‌శాండ్ పాలసీ ప్రకారం ఎంత శాతం ఎమ్‌శాండ్ అమలు చేయాల్సి ఉందో అది కచ్చితంగా ముందుగా ఈ రెండు జిల్లాల్లో పైలట్‌గా తీసుకుని వినియోగించే పరిస్థితి ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎక్కడ తప్పు జరుగుతున్నదో దానిని గుర్తించడం జరిగింది. ఉచిత ఇసుక అనేది మన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టింది కాబట్టి, రాష్ట్రం నుంచి బయటకు వెళ్లకుండా కట్టడి చేస్తున్నాం. అదే కాకుండా ఎక్కడైతే స్టాక్ చేస్తున్నారో, అవసరం మేరకు కాకుండా అధికంగా ఇసుక నిల్వ చేస్తున్న చోట కూడా చాలా స్ట్రిక్టుగా పెనాల్టీలు విధించి యాక్షన్ తీసుకోవడం జరుగుతున్నది. కృష్ణా, కడప జిల్లాల్లో ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి అక్రమాలు జరుగకుండా చూసే బాధ్యత తీసుకుంటున్నాం. నెల్లూరు జిల్లాలో కూడా సిలికా శాండ్ అని చెప్పి శాండ్‌ను కర్ణాటక రాష్ట్రానికి, తమిళనాడు రాష్ట్రానికి తీసుకువెళ్లడం జరుగుతున్నది. దానిని కూడా అరికట్టడానికి ఇప్పటికే దాడులు చేయడం జరిగింది. ఇప్పటికే సుమారు 150 వాహనాలను సీజ్ చేయడం జరిగింది.

11.20 am

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు శాండ్ విషయంలో 1100 నుంచి ఎంక్వైరీ చేసినా లేక ఫిర్యాదులను తీసుకున్న తర్వాత ఎంక్వైరీ చేసినప్పుడు 90 పర్సెంట్ శాటిస్‌ఫ్యాక్షన్ ఎక్స్‌ప్రెస్ చేశారని చెప్పడం జరిగింది. అది చాలా సత్యదూరం అధ్యక్ష. కారణమేమంటే 90 పర్సెంటు డిస్–శాటిస్‌ఫ్యాక్షన్ ఎక్స్‌ప్రెస్ చేశారు అని చెప్పడానికి బదులు శాటిస్‌ఫ్యాకన్ ఎక్స్‌ప్రెస్ చేశారని ఆయన చెప్పినట్లుగా నాకు అనిపిస్తుంది. కావాలంటే విశాఖపట్నం నుంచి మంత్రిగారినే ఒక నాలుగు లారీల లోడులను తెప్పించమనండి. ఎవరైనా బిల్డర్‌కి చెప్పి సీక్రేట్‌గా మంత్రిగారి పర్యవేక్షణలో తెప్పించమని చెప్పండి. అప్పుడు అది వాస్తవమా కాదా అనేది కరెక్టుగా తెలుస్తుంది. 90 పర్సెంట్ డిస్–శాటిస్‌ఫ్యాక్షన్ అనేది వాస్తవం. మినిమమ్ 90 పర్సెంటు. 99 పర్సెంటు కూడా డిస్–శాటిస్‌ఫ్యాక్షన్ ఉందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. తమరు దయచేసి దీనిని గుర్తించాల్సిందిగా కోరుతున్నాను. మంత్రివర్యులు ఏదైతే 90 పర్సెంటు శాటిస్‌ఫ్యాక్షన్ అని చెప్పారో దానిని సరిదిద్దుకొని 90 పర్సెంటు డిస్‌శాటిస్‌ఫ్యాక్షన్ అని చెప్పాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

ప్రశ్న నెం.3284(20) **పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర**

సర్వశ్రీ
ముప్పిడి వెంకటేశ్వరరావు,
మొడియం శ్రీనివాసరావు,
ఐతాబత్తుల ఆనందరావు – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో విస్తారంగా సాగుచేస్తున్న పామాయిల్ గెలలకు ధరని నిర్ణయించడం కోసం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఏమిటి?

ఆ) పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధరను అందించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి) గారి సమాధానం.

అ) రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరంలో ఒకసారి ధర నిర్ధారిత సూత్రం ఆధారంగా తాజా పండ్ల గెలల (ఎఫ్ఎఫ్‌బి) ధరను నిర్ణయిస్తుంది. కేంద్రప్రభుత్వ మార్గదర్శకాలు మరియు వ్యవసాయ వ్యయాలు మరియు ధరల (సిఎసిపి) కమీషన్‌చే తెలియపర్చే సూత్రం ధర నిర్ధారిత సూత్రాన్ని నిర్ణయించడమైంది.

ఆ) 2014-15 సంవత్సరంలో పామాయిల్ తాజా పండ్ల గెలల (ఎఫ్ఎఫ్‌బిలు) ధరలు తక్కువగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేటు (ఓఇఆర్) కోసం రూ.14.75 కోట్ల మొత్తమయ్యే 0.45 శాతం రైతులకు అదనపు చెల్లింపును సమకూర్చింది. అంతేగాక, 2015-16 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన ఆధారంగా కేంద్ర ప్రభుత్వం మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.7,888/- ల ఆమోదిత ధరతో పామాయిల్ కోసం మార్కెట్ ప్రమేయ పథకాన్ని (ఎంఐఎస్) మంజూరు చేసింది. తదనుసారంగా, రూ.17.39 కోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాలకు విడుదల చేయడమైంది.

శ్రీ ముప్పిడి వెంకటేశ్వర రావు (గోపాలపురం)ః ధన్యవాదాలు అధ్యక్ష. పామాయిల్ ఉత్పత్తి అనేది మన రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా ఎంతో అవసరం. దీనిని ఎంకరేజ్ చేయాలి ఉత్పత్తిని పెంచాలనే ఉద్దేశంతో 1986లో అప్పుడున్న శ్రీ నందమూరి తారక రామారావు గారు మొదటిసారిగా పశ్చిమ గోదావరి జిల్లాలోని పెదవేగులో సీతారామపురం అనే గ్రామంలో మొదటిసారి దీనిని ప్రారంభించడం జరిగింది. అప్పుడు దీనికి ఇటు కేంద్ర ప్రభుత్వం 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం నిధులను కేటాయించి ఈ ఆయిల్‌ఫామ్ ఉత్పత్తును పెంచాలని ఉద్దేశించడం జరిగింది. దీనిని రైతులు ఎక్కువగా సాగుచేయాలంటే మొట్ట ప్రాంతం ఎక్కువగా అనుకూలంగా ఉన్న పరిస్థితి. ఈ పంట చెట్లు పెరిగి రైతుకు ఆదాయం రావాలంటే సుమారు మూడున్నర నుండి నాలుగు సంవత్సరాల కాలం పట్టే పరిస్థితి ఉంది. ఇది ఇతర పంటల మాదిరిగా ఏదో ఆరు నెలలకో, సంవత్సరానికో వేసి తీసేసి మళ్లీ గిట్టుబాటు ధర లేకపోతే వేరే పంట సాగు చేయడానికి అనుకూలమైన పరిస్థితి ఉండదు. ఈ చెట్లు పెరగడానికే సుమారు మూడున్నర నుండి నాలుగు సంవత్సరాలు పడుతుంది. ఆ తర్వాత ఆదాయం వచ్చే పరిస్థితి ఉంటుంది. ఎకరానికి ఆరు నుండి ఏడు టన్నుల ఉత్పతిని పండించే పరిస్థితి దీంట్లో ఉంటుంది. అయితే మంత్రిగారు చెబుతున్నట్లు, ఓసిఆర్ అనేది దేని ప్రకారం ఈ రేటును నిర్ణయించే పరిస్థితి ఉందో, ఇది గనుక చూసుకున్నట్లయితే రైతులు చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. ఎందుకంటే, రైతు ఒక టన్నును ఉత్పత్తి చేయాలంటేనే సూమారు రూ.10 వేలు ఖర్చవుతుంది. లాభాల మాటను ప్రక్కన పెట్టి, అది ఉత్పత్తి చేయాలంటే రైతు ఖర్చు చేసేది రూ.10 వేలు అయితే కేవలం రూ.7

వేలను మాత్రమే దీనికి మార్కెట్‌లో రేటు ఇస్తున్న పరిస్థితి ఉంది. ఈ అక్టోబర్ నెలలో అయితే రూ.8,222 ఇస్తున్న పరిస్థితి ఉంది. కానీ గతంలో పోయిన నెల వరకు మరీ ఘోరంగా రూ.7 వేలు మాత్రమే ఇచ్చిన పరిస్థితి ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని తీసుకొని, రూ.7 వేల నుండి రూ.10 వేల వరకు పెంచాలని రైతులు ఏదైతే కోరుతున్నారో, అది కేంద్ర ప్రభుత్వం భరించేటట్లుగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరి ఆ విధమైన చర్యలను తీసుకోకపోయినట్లయితే పామాయిల్ ఉత్పత్తి మొత్తం పడిపోయే పరిస్థితి ఉంది. ఇవాళ దేశంలో పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాల నుండి మాత్రమే 75 శాతం వరకు పామాయిల్ పండించే పరిస్థితి ఉంది. ఇండోనేషియా, మలేషియా వంటి ఇతర దేశాల నుండి కూడా పామాయిల్‌ని ఎక్కువగా మనం దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. కానీ మన రాష్ట్రంలో ఈ పంటను పండించడానికి, ఉత్పత్తిని పెంచడానికి అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి. కాబట్టి కేంద్ర ప్రభుత్వ సహకారంతో, ఏదైతే గిట్టుబాటు ధర కావాలని రైతు సోదరులు కోరుతున్నారో, దానిని తీసుకొస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఇవాళ తెలంగాణా రాష్ట్రంలో కూడా మన కంటే 2 శాతం అదనంగా ఇస్తున్నారని రైతుసోదరులు చెబుతున్న పరిస్థితి ఉంది. అంతేకాకుండా ఈ ఆయిల్‌పామ్‌కి సంబంధించిన కంపెనీలు ఏవైతే ఉన్నాయో, ఒక్క పశ్చిమ గోదావరిలోని పెదవేగులో మాత్రమే ప్రభుత్వ ఫ్యాక్టరీ ఉంది, మిగిలిన అన్ని ప్రాంతాల్లో ప్రైవేటు ఫ్యాక్టరీలు మాత్రమే ఉన్నాయి. దాని వల్ల రైతులు కూడా కొంత ధరను కోల్పోతున్న పరిస్థితి ఉందని రైతు సోదరులు చెబుతున్నారు. ఇది కూడా 15 నుండి 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీ కాబట్టి దాని మెషినరీ మొత్తం పాతదని రైతు సోదరులు అడుగుతున్న పరిస్థితి ఉంది. ఇవాళ వ్యవసాయం చేసే రైతుసోదరులను ఖచ్చితంగా ఆదుకునే ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది మన ముఖ్యమంత్రి గారు, తెలుగుదేశం ప్రభుత్వమే. ఇవాళ రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వడం గానీ, లేక రూ.1,50,000లను రుణమాఫీ చేయడం గానీ, అన్ని పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలని ఇవాళ ప్రభుత్వం ఆలోచిస్తుంది కాబట్టి, దానికి అనుకూలంగా ఆయిల్‌పామ్ రైతులను కూడా ఆదుకోవాలంటే ఖచ్చితంగా రూ.10 వేలు రేటు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి (వ్యవసాయ శాఖా మంత్రి): అధ్యక్షా, పామాయిల్ రైతులను మనం ఎంకరేజ్ చేసే దానికి నేషనల్ మిషన్ ఫర్ ఆయిల్ సీడ్స్ అండ్ ఆయిల్‌పామ్ ప్రొడక్షన్ దాంట్లో ఇప్పటికే దాదాపు రూ.21 కోట్ల 35 లక్షలను మనం ఖర్చు చేశాము. మనకు బడ్జెట్ కేటాయింపులు కూడా రూ.58 కోట్ల 20 లక్షలు ఉంది. ఇప్పటి వరకు రూ.34 కోట్లను రిలీజ్ చేశాము. రూ.21 కోట్లను

ఖర్చు చేయడం జరిగింది. 12,500 హెక్టార్లలో ఆయిల్‌పామ్ పంటను వేయాలనే లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటికే 6200 హెక్టార్లలో అదనంగా చేయగలిగాము. గౌరవ సభ్యులు వెంకటేశ్వరరావు గారు చెప్పినట్లు, పామాయిల్ రైతులను ప్రోత్సహించే విషయంలో, మైక్రో ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్, ఇన్‌పుట్స్, సీడ్‌లింక్స్ వీటన్నింటి ద్వారా హెక్టారుకు రూ.23,500 లను ఇస్తున్నాము. పెద్ద రైతులకు 50 శాతం, మీడియమ్ ఫార్మర్స్‌కి 70 శాతం, స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి 100 శాతం సబ్సిడీతో వీళ్లకు ఇవ్వడం జరగుతోంది. అదే విధంగా అంతర్గత పంటలను సాగు చేసే దానికి కూడా, మొదటి 5 సంవత్సరాలు హెక్టార్‌కి రూ.5 వేల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. రేటు ఫిక్సేషన్ వచ్చేసి, కేంద్ర ప్రభుత్వం – కమీషనర్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైసెస్ వాళ్ల పాలసీ ప్రకారం వాళ్లు నిర్ణయిస్తారు. ఉదాహరణకు 2014–15 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం సహాయం చేయకపోయినా, మనం వీళ్లకు అదనపు రేటు ఇచ్చి, టన్నుకు రూ.7 వేలు ధరను ఫిక్స్ చేసి రూ.14 కోట్ల 75 లక్షలను ఖర్చు చేశాము. 2015–16లో మాత్రం రూ.5800 రేటు ఉంటే, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ ద్వారా గవర్నమెంటు ఆఫ్ ఇండియాను అప్రోచ్ అయితే అప్పుడు రూ.7,888ల లెక్కన రూ.17 కోట్ల 39 లక్షలను మనం రైతులకు చెల్లించడం జరిగింది. 2016–17లో అప్పుడున్న మార్కెట్ రేటు ఒక టన్నుకు రూ.8300 చొప్పున కొంటున్నారు. మంచి రేటుకే కొంటున్నారు. ఏది ఏమైనా గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఫిక్స్ చేసిన తర్వాత, ఉదాహరణకు 7.06 నుంచి 0.45 యాడ్ చేసి అప్పుడు కూడా మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.14 కోట్ల చిల్లర ఖర్చు పెట్టాము. రెండో సంవత్సరం 2015–16లో కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీములో మన ప్రపోజల్‌ని యాక్సెప్ట్ చేసింది. ఇద్దరం చెరిసగం బడ్జెట్‌ని కేటాయించి ఖర్చు చేయడం జరిగింది. ఆ విధంగా రూ.17 కోట్ల 39 లక్షలు ఇచ్చాము. 2016–17లో టన్నుకు రూ.8300 మార్కెట్లో రేటు ఉంది. ఇప్పుడు కూడా ఏదైనా అవసరమైతే తప్పకుండా మనం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీములో ఎంటర్‌ఫియర్ అవుతాము. రైతుల దగ్గర మనం పర్చేజ్ చేస్తాము. రెండోది, పెదవేగిలో గవర్నమెంటు ఫ్యాక్టరీ ఉంది, మొత్తం 13 ఫ్యాక్టరీలు మన రాష్ట్రంలో ఉన్నాయి. రైస్ విషయంలో కూడా OER విషయంలో తేడా వస్తే, ఆయిల్‌పామ్ ఫార్మర్స్ అసోసియేషన్ మేము ఒక ఫ్యాక్టరీ పెడతాము, దాంట్లో ఎంత OER వస్తే అంత ప్రైవేటు ఫ్యాక్టరీలు ఇవ్వాలనే ఒక ప్రతిపాదన ఇస్తే దానికి కూడా మనం సరే అన్నాము. మీరు ఫ్యాక్టరీ పెట్టండి, మీ ఫ్యాక్టరీలో ఎంత OER రేషియో వస్తుందో దాని ప్రకారం ప్రైవేటు ఫ్యాక్టరీలు చెల్లించాలనే దానికి మేము ఒప్పుకున్నాము. అది కూడా మీటింగ్ పెట్టుకున్నాము. ఎప్పటికప్పుడు పర్యవ్య చేసి రేటు తగ్గినప్పుడు రైతులను ఆదుకునే దానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

MR.SPEAKER: Now, tea Break for 10 minutes.

(The House then adjourned at 11.30 a.m.)

మ. 1.10

(తేనేటి విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం.1.15 ని.లకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

MR SPEAKER: A Statement on the Boat Accident that occurred near Ferry Ghat Area, Ibrahimpatnam, Krishna District on 12.11.2017 by the Leader of the House Sri Chandrababu Naidu garu.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, నిన్న సాయంత్రం గం. 5.15 ని.లకు ఇబ్రహీంపట్నం ఫెర్రి ఘాట్ ఏరియాలో ఈ బోట్ ప్రమాదం జరగడం చాలా బాధాకరం. దీనికి సంబంధించి విచారణ చేసినప్పుడు River Boating and Adventures Pvt. Ltd., దీన్ని ఇల్లీగల్‌గా ఆపరేట్ చేయడం, అదే సమయంలో కెపాసిటికి మించి దగ్గర దగ్గర 45 మంది including 3 crew members ఎవరైతే ఉన్నారో వాళ్లతో కలిపి బోట్‌లో ఎక్కించడం జరిగింది. అందులోనే ముగ్గురు crew members ఉండటం జరిగింది. ప్రమాదంలో మొత్తం 19 మంది చనిపోవడం జరిగింది. ఇప్పుడే అందిన సమాచారం ప్రకారం ఒక క్రూ మెంబర్ డెడ్‌బాడీ కూడా రికవర్ అయింది. అంటే, మొత్తం ఇప్పటికి 20 dead bodies recover అయినాయి. ప్రమాదంలో గాయపడిన వారిలో 17 మందికి ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ ఇప్పించిన తదుపరి వారు ఇంటికి వెళ్లారు. మరో నలుగురు ఇంకా ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. ఇంకా ఇద్దరు సివిలియన్స్ యొక్క ఆచూకీ మనకు తెలియడం లేదు. ఆ డెడ్‌బాడీస్ రికవర్ కావల్సిన అవసరముంది. ఇంకో వైపున మరో ఇద్దరు క్రూ మెంబర్స్ కూడా మిస్సింగ్‌లో ఉన్నారు. అందులోనూ, చనిపోయిన వాళ్లను చూస్తే అందరు కూడా వాకర్స్ క్లబ్ ప్రకాశం జిల్లా వాసులు. వీళ్లందరూ కూడా ఇక్కడకు కార్తీక దీప మహోత్సవానికి వచ్చి, అదే విధంగా పవిత్ర సంగమం వద్దకు కూడా వెళ్లి చూడాలనే ఆశతో ప్రకాశం జిల్లా నుండి రావడం జరిగింది. అలాంటి వారు ఇలాంటి ప్రమాదానికి గురై మరణించడమనేది చాలా బాధేస్తోంది. చనిపోయిన వారి వివరాల్లోకి వెళ్తే -

1. శ్రీ కొల్లగుంట ఆంజనేయులు, 53 సంవత్సరాలు, ఒంగోలు టౌన్;
2. శ్రీమతి పోపూరి లలితమ్మ, 56 సంవత్సరాలు, ఊటుకూరు గ్రామం, నెల్లూరు జిల్లా;
3. శ్రీ అరవపల్లి గురునాథరావు, 63 సంవత్సరాలు, హెచ్.బి.కాలని, దేవుడుచెరువు, ఒంగోలు, ప్రకాశం జిల్లా;

4. శ్రీ కూరపాటి నారాయణ రాజు, 55 సంవత్సరాలు, గాంధీనగర్, ఒంగోలు;
5. శ్రీ తిప్పారెడ్డి కుసుమాంబ, 59 సంవత్సరాలు, గొడుగుపాలెం గ్రామం, ఒంగోలు;
6. శ్రీమతి దాచర్ల భారతి, 45 సంవత్సరాలు, కర్నూలు రోడ్, ఒంగోలు టౌన్;
7. శ్రీ జెట్టి ప్రభాకర రెడ్డి, 62 సంవత్సరాలు, కోర్టు సెంటర్, కె.బి.నగర్, ఒంగోలు;
8. శ్రీమతి పెండ్యాల సుజాత, 47 సంవత్సరాలు, బొందెలవీధి, ఒంగోలు;
9. శ్రీమతి వాగిరెడ్డి బిందుశ్రీ, 40 సంవత్సరాలు, గొడుగుపాలెం, ఒంగోలు టౌన్,ప్రకాశం జిల్లా;
10. శ్రీ సాయని కోటేశ్వరరావు, 68 సంవత్సరాలు, 5th క్రాస్‌రోడ్, కర్నూలు రోడ్, ఒంగోలు టౌన్;

1.20PM

11) బూసరపల్లి వెంకటేశ్వర్లు, వయస్సు 66 సంవత్సరాలు భీమవరపు వారి స్ట్రీట్, ఒంగోలు టౌన్
12) కల్లగుంట వెంకటరమణ, వయస్సు 49 సంవత్సరాలు, మర్రిచెట్టు బజార్, గద్దలకుంట, ఒంగోలు
13) సాయన వెంకాయమ్మ, వయస్సు 58 సంవత్సరాలు, ఎన్.జి.వో కాలని, ఒంగోలు టౌన్
14) దేవబత్తిన లీలావతి, వయస్సు 50 సంవత్సరాలు, ఒంగోలు పబ్లిక్ స్కూల్, ఒంగోలు
15) పసుపులేటి శీతారామయ్య, వయస్సు 55 సంవత్సరాలు, లాయర్ పేట్, ఒంగోలు
16) పసుపులేటి అంజమ్మ, వయస్సు 45 సంవత్సరాలు, లాయర్ పేట్, ఒంగోలు
17) కటారి సుధాకర్, వయస్సు 60 సంవత్సరాలు, శ్రవంతి ట్రేడర్, నియర్ బస్‌స్టాండ్, ఒంగోలు
18) పోపూరి హారిక, వయస్సు 33 సంవత్సరాలు, బందరు రోడ్డు, విజయవాడ
19) కోసూరి రిషిత్, వయస్సు 14 సంవత్సరాలు, ఒంగోలు.

దగ్గరదగ్గర 19మంది డెడ్ బాడీస్ కూడా రికవరీ అయినాయి. ఉదయం చూస్తే ఇంకొక అతను ఎవరు అయితే క్రూ మెంబరు ఉన్నారో ఆ క్రూ మెంబర్‌లో ఒకరైన బైరవ స్వామి, అసిస్టెంట్ డ్రైవర్ ఆఫ్ ది బోట్, అతని డెడ్ బాడీ కూడా రికవరీ అయింది. ఇందులో 17 మంది దగ్గర దగ్గర రికవరీ అయిన వారు ఇళ్లకు వెళ్లారు. మరో నలుగురు ఆంధ్రా హాస్పిటల్‌లో ఉన్నారు. అందులో ఒకరి పరిస్థితి కొంచెం సీరియస్‌గా కూడా ఉంది. ఇంకా రికవరీ కావల్సిన ఇద్దరిలో సుజన, ఒంగోలు టౌన్, ఇంకొక పాప పోకూరి అశ్విక, వయస్సు 07 సంవత్సరాలు. వీరిద్దరి డెడ్ బాడీల ఆచూకీ తెలియాల్సిన అవసరం ఉంది. బోటులో ఉన్న వ్యక్తులు సూరిబాబు.. డ్రైవర్ ఆఫ్ ది బోట్, ఇంకొక అతను హెల్పర్ రామారావు, వీరిద్దరి ఆచూకీ తెలియాల్సిన అవసరం ఉంది. ఆ సమయంలో ఈ విషయం తెలియగానే సమీపంలో ఉన్న ఫెర్రీ ఘాట్ నుండి నేరుగా చూసిన వ్యక్తులు వెంటనే రెస్క్యూకు వెళ్లారు. రెస్క్యూకు వెళ్లిన నది కుడితి

పిచ్చయ్య, కన్నా శివయ్యలతో నేను మాట్లాడాను. మొదట అక్కడకు వస్తానే నేరుగా అతను రెస్క్యూకి వెళ్లాడు. అతను చెప్పిన దాని ప్రకారం 09 మందిని అతడు కాపాడగలిగాడు. ఇంకొక వ్యక్తి అక్కడే కొంచెం దూరంలో ఉంటే వెనువెంటనే వచ్చారు. వచ్చిన వెంటనే 4, 5మందిని కాపాడగలిగాడు. వారందరూ కలిసి గట్టిగా అరవడం చూసిన తరువాత మిగిలిన మన ఎన్‌డీఆర్‌ఎఫ్ 75 మందితో కలిసిన బృదం అక్కడకు చేరుకున్నాయి. **The NDRF has rushed 75 member team and Deep Drivers, Oxygen Cylinders, six rubber boats, dingy boats, emergency lights, sensors etc. and SDRF deployed 6 teams with boats. The State Fisheries Deprtment has sent 15 boats along with 43 expert swimmers while Fire Departtment has sent 4 boats along with lifebuoys, life jackets to conduct rescue operations.** వీళ్లందరూ అక్కడకు వచ్చి చేశారు. రాష్ట్ర మత్స్య శాఖ వారు 15 పడవలను, 43 మంది నిపుణులైన ఈత గాళ్లను పంపించారు. వెనువెంటనే ఫైర్ డిపార్టుమెంట్ రావడం జరిగింది. అక్కడకు కావల్సినవన్నీ పంపించారు. విషయం తెలుసుకోగానే మంత్రులు పి.నారాయణ, అఖిలప్రియ, చినరాజప్ప గారు వీరంతా ఘటనా స్థలానికి వెళ్లారు. సీనియర్ ఆఫీసర్స్ డీ.జీ.పి, కమిషనర్ ఆఫ్ పోలీస్, టూరిజం సెక్రటరీ, కలెక్టర్ వీరందరూ వెళ్లి రెస్క్యూ ఆపరేషన్స్ చేపట్టారు, కంట్రోల్ రూమ్స్ కూడా ఓపెన్ చేశారు. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వీరందరనూ ఎక్కడడికక్కడ అప్రమత్తం చేయడం జరిగింది. వెనువెంటనే కేసును కూడా బుక్ చేయడం జరిగింది. ఆ కేసును చూస్తే, an FIR was filed in CR. NO. 604/2017, U/S 304 PART-II IPC OF IBRAHIMPATNAM PS ON 12-112017, లో Five persons belonging to M/s. River Boating and Adventures Partners పై కేసును కూడా బుక్ చేశారు. అందులో కూడా అయిదు మంది పేర్లు పెట్టారు. ఆ పేర్లు 1. Sesham Moda Kondala Rao, 2. Neelam Sesha Giri Rao, 3. Gedala Sinu (Boat Driver in TADA, AP Tourism) ఇతను earlier గా టూరిజంలో పనిచేస్తున్నాడు, ఇతనిపై కూడా సందేహం ఉంది, అందుకనే అతనిపై కూడా కేసు నమోదు చేయడం జరిగింది. 4. Vinjamuri Vijaya Saradhi, 5. Chitti. వీరి అయిదు మందిపైన ఎవరైతే Guilty అని First hand Information వచ్చిందో వారందరిపై కేసు నమోదు చేయడం జరిగింది.

ఈ కేసు పూర్వపరాలు చూస్తే, ఇంత వరకు మన దగ్గర ఉన్న యాక్ట్‌ను ఒకసారి చూసినప్పుడు కాలువలు మరియు Public Ferries 1230 ప్రకారం కార్యనిర్వాహక ఇంజనీరు, కృష్ణా మధ్య విభాగం, విజయవాడ లేక వారి సూచనలు మేరకు జనరల్ సూపరింటెండెంట్, పి.డబ్ల్యు.డి వర్క్‌షాప్ సీతానగరం-గుంటూరు వారు దీనిని సూపర్‌వైజ్ చేస్తారు. ఈ యొక్క కాలువల్లో స్టీమర్లు గాని, మోటారు పడవలు గాని, తిరిగేవి ఏమున్నా వాటికి లైసెన్స్ ఇవ్వడం, రెగ్యులేట్ చేసే అధికారం

పేరికుంటుంది. ఇప్పటి వరకు రెగ్యులేషన్ సరిగా లేదు కాబట్టి ఇటువంటి సంఘటనలు జరిగే అవకాశం ఉంది. ఈమధ్య కొన్ని సంఘటనలు జరిగాయి. వీటన్నింటినీ ఒక అథారిటీ కిందకు తీసుకురావాలి. వెహికల్స్‌కు ఏవిధంగా రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ వంటి అనుమతులు ఇస్తామో, ఏ విధంగా సూపర్ విజన్, రెగ్యులైజ్ చేస్తామో బోట్స్‌కు కూడా అలాగే చేయడానికి ఒక అథారిటీని యాక్సెప్ట్ చేసాం. ఏదైతే ఈరోజు Directorate - ports ఉన్నారో వారికి ఇవ్వాలని ఒక బిల్లు కూడా, ఒక Rules and Regulations Fame చేశాం. ఈ సంఘటనకు వచ్చే సరికి, ఇటీవల మన రాష్ట్రంలో వాటర్ ఎక్కువగా రావడం, స్పోర్ట్స్ కింద వెళ్లడం, ఇంకా చాలా మంది యువత ఉత్సాహంగా వెళ్లడం, వెళ్లిన తరువాత ఎలా బయటకు రావాలో తెలియక యువత ప్రాణాలు పోగొట్టుకోవడం జరుగుతోంది. అది సెపరేట్‌గా డీల్ చేస్తాం. ఈ సంఘటనకు వచ్చే సరికి.. ఇతను, ఈ ఆపరేటర్ ఒక ఎం.ఓ.యు చేశారు. టూరిజం డిపార్టుమెంట్ కూడా ఆ ఎం.ఓ.యులో సంతకాలు చేసింది. The operator shall ensure that all permissions and approvals have been taken from relevant Government Departments for the boating water based.. and storage facilities proposed by the operator within three weeks from the date of agreement and submit to APTDC.

అదే సమయంలో ప్రొసీజర్‌ను ఒక్కసారి చూస్తే, పర్మిషన్ తీసుకోవాలన్నప్పుడు ఏమేమి చేయాలనో చూస్తే, The Applicant should approach the Tourism Department with the proposal to start boating activities. The Tourism Department then refers the application to the Irrigation Department for checking the following.

Checking the boat from the angle of safety of the boat. The Irrigation Department checks sthe structural strength of the boat and secondly it checks the provisions of life safety and fire fighting equipment. ఇవన్నీ చెక్ చేసిన తరువాత వాళ్లు వెరిఫై చేసి తరువాత certify చేస్తారు. Then River Conservator then gives route permission on which the boats can be Navigated. అంటే ఇవన్నీ చేసిన తరువాత River Conservator Permission ఇస్తారు. ఈ బోట్ ఏవిధంగా, ఏ ఏరియాస్ పోవాలి, ఎక్కడ నావిగేట్‌డ్ చేయాలి, రూట్ పర్మిషన్స్ ఏంటి ఇవన్నీ వాళ్లు ఇస్తారు. అదే సమయంలో Once the operator gets the above NOC from the Irrigation Department, the Tourism Department asks the boat operator to go for trial runs and once the trial are completed, the permission to carry passengers is given. ఇది మాములుగా ప్రొసీజర్ .

1.30 PM.

ఇక్కడ జరిగిన సంఘటన చూస్తే ఇతనికి పర్మిషన్ లేదు. అక్కడ ప్రత్యక్ష సాక్షి కూడా చెప్పినది ఏమంటే నిన్న సాయంత్రం వరకూ కొంచెం లేటు అయింది, మేము ఇప్పుడు ఎవర్నీ ఎక్కించుకుపోలేము, టైం అయిపోయిందని టూరిజం డిపార్ట్‌మెంట్ వాళ్లు చాలా క్లియర్‌గా చెప్పారు. ఆ సమయంలో వీళ్లు ఆ

బోటును అప్రోచ్ కావడం, అతను డబ్బులకు ఆశపడి వీళ్లకు ఆఫర్ చేయడం, వీళ్లు కూడా వచ్చాం, పని పూర్తి చేసుకొని పోవాలనే ఉద్దేశంతో అక్కడినుంచి ఆ బోటు ఎక్కడం, ఆ బోటు వచ్చిన విధానం కూడా, అక్కడికి తీసుకొచ్చి పవిత్ర హారతి చూపించి మళ్లీ తీసుకుపోయి బవానీ ఐ లాండ్ దగ్గర వదిలిపెట్టాలనే ప్రయత్నం చేశారు. అది రావడం కూడా చూశాను. దగ్గరకెళ్లి చూశాను. హెలికాప్టర్‌లో కూడా చూశాను. మళ్లీ దగ్గరకి కూడా వెళ్లి చూశాను. చూసినప్పుడు అక్కడున్న ప్రత్యక్ష సాక్షి ప్రకారం కూడా ఆ బోటు రావడం, బోటు తిప్పిన సమయం, ఎక్కడైతే ఆ బోటు ఉందో అక్కడనుంచి గోదావరి వాటర్ రావడం, అక్కడ కొద్దిగా ఇసుక మేట ఉండడం, అది చూసిన తర్వాత ఆ రూట్‌లో ఇతను ఎప్పుడూ ట్రయల్స్ వేసిన సందర్భాలు లేవు. టకాటకామని ఈయన తిప్పడం, తిప్పిన తర్వాత వాళ్లు భయపడి అందరూ ఒకపక్క ఒరగడం, ఒరిగేటప్పటికి అతనికి కంట్రోల్ తప్పింది. అనుభవం లేని డ్రైవర్ కాబట్టి, ఆయన ఆ రూటు కూడా చూసుకోలేదు. కాబట్టి, ఇమ్మీడియట్‌గా అది కొలాప్స్ అయిపోయి అక్కడ పడిపోవడం జరిగింది. పడిన దగ్గర లోతుగా ఉంది. కొంతమంది లోపల, కిందన కూడా పడిపోయారు. మళ్లీ బోటు తిప్పిన తర్వాత వాళ్లని బతికిస్తే కొంతమంది బయట పడ్డారు. ఒక మహిళ అయితే ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటోంది. నలుగురిలో ఒకరిని కలిచాను. ఒక ఇద్దరు అన్ కండిషన్లో ఉన్నారు. ఇంకో ఇద్దరితో మాట్లాడాను. మాట్లాడినప్పుడు వాళ్లు చెప్పినది "కొన్ని క్షణాల్లోనే ఇవన్నీ జరిగిపోయాయి, మేమైతే చూస్తూనే ఉన్నాం, నేను ఆ బోటును గట్టిగా పట్టుకున్నాను కాబట్టి ఆ బోటు తిప్పినప్పుడు నన్ను కాపాడారు" అని వారు చెప్పడం జరిగింది. ఏదిఏమైనా చాలా బాధాకరమైన సంఘటన. వీళ్లందరూ కూడా వాకర్స్ అసోసియేషన్ వాళ్లు. దగ్గరదగ్గర ఒకే కుటుంబానికి చెందినవారు ఇద్దరు ముగ్గురు ఉన్నారు, బంధువులు కూడా ఉన్నారు. అందరూ కలిసి వచ్చారు. ఒక విహారయాత్రకు అని కలిసి వచ్చి, ఈరోజు వారు ప్రాణాలు పోగొట్టుకోవడం చాలా బాధేస్తుంది. వాళ్లల్లో చూస్తే ఒక తండ్రి, సిపిఐ నారాయణ యొక్క వైఫ్, బ్రదర్, వాళ్ల కుటుంబం, ఆ కుటుంబంలో కూడా ముగ్గురుండే పరిస్థితి. ఇది చూస్తే చాలా బాధేస్తోంది. వాళ్లు కూడా చాలా బాధ పడుతున్నారు. మేం వెళ్లొద్దని చెప్పాం, కానీ మావాళ్లు వచ్చారు. వారికి జరిగిందని చాలా బాధ పడుతున్నారు. ఏదేమైనా ఈ సంఘటన జరిగిన విధానం చాలా బాధేస్తోంది. కొంతమంది స్వార్థం కోసం... ఒక పద్ధతి ప్రకారం బాగా ట్రైనింగ్ ఇచ్చి, పర్మిషన్ తీసుకుని, సేఫ్టీ ప్రి కార్షన్స్ తీసుకుని ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు. సేఫ్టీ జాకెట్లు కూడా ఇవ్వలేకపోయారు. అక్కడ ఆపరేషన్ చేసిన వ్యక్తులు చెప్పిన మొదటి సమాచారం ప్రకారం చనిపోయిన వారందరిలో ఒక్క మహిళకు మాత్రం సేఫ్టీ జాకెట్టు ఇచ్చారు. మిగతా వాళ్లకు సేఫ్టీ జాకెట్లు ఇవ్వలేదు, ప్రికార్షన్స్ తీసుకోలేదు, డ్రైవర్‌కు అనుభవం లేదు, రూట్ నేవిగేట్ చేయలేదు. ఇవన్నీ చేయకుండా ఈ ప్రమాదానికి గురి చేసే పరిస్థితి వచ్చింది. ఇది తప్పకుండా బాధ్యతారాహిత్యం. ఇది మంచి పద్ధతి కాదు.

ఎవరైతే ఈ ఆపరేషన్‌లో ఇన్‌వాల్వ్ అయి వాళ్ల ప్రాణాలు రక్షించారో వాళ్లందర్నీ అభినందిస్తున్నాను. ప్రత్యేకంగా ఎవరైతే ఫిషర్‌మెన్ కమ్యూనిటీకి సంబంధించి, పక్కనే ఉండే ఫెర్రీ ఘాట్ నుంచి ఈ సంఘటన చూడగానే వెంటనే స్పందించి ఒక బాధ్యత తీసుకుని వీళ్లందర్నీ కాపాడారు. అలాంటి వారి ఇద్దర్నీ కూడా ఎవరైతే శ్రీ నడికుదిటి పిచ్చయ్య, శ్రీ కన్నా శివయ్య వీళ్లద్దర్నీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అదే సమయంలో ఈ సంఘటన జరిగిన విధానం చాలా బాధేస్తుంది. వీళ్లని ఎవరైనా సరే, స్వార్థంతో చట్టాన్ని ఉల్లంగించి, కనీసం మనం మనుషులను తీసుకుపోతున్నాం, వాళ్ల ప్రాణాలు ఏమవుతాయో అన్న ఆలోచనా కూడా లేకుండా బాధ్యతారాహిత్యంగా ఆలోచించడం, ఇది క్షమించరాని నేరం. ఇది చాలా దారుణం. దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నా, గర్హిస్తున్నాను. ప్రతీ ఒక్క వ్యక్తి బాధ్యతతో ప్రవర్తించాల్సిన అవసరం ఉంది. బాధ్యత లేకుండా ప్రవర్తించారు. అందుకే వారిని ఎట్టి పరిస్థితుల్లో శిక్షించాల్సిన అవసరం ఉంది. వాళ్లని మొత్తం తరో ఎంక్వైరీ పోలీసు కేసు పెట్టాం. ఒకపక్క పోలీసు కేసు ద్వారా తరో ఎంక్వైరీ చేసి వాళ్లని శిక్షిస్తాం. దాంట్లో రాజీ లేదు. ఎట్టి పరిస్థితిలో ఎక్కడా కూడా ఏమాత్రం కూడా అశ్రద్ధ తగదు అని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

రెండో పక్కన ఇలాంటి సంఘటనలు జరగడానికి వీలు లేదు. ఎందుకంటే మనకు 1,000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. విశాఖపట్నం దగ్గర్నుంచి, శ్రీకాకుళం దగ్గర్నుంచి, నెల్లూరు వరకు తీరప్రాంతం ఉంది. ఇటీవల మనవాళ్లు సముద్రం దగ్గరకు వెళ్లడం, ఒక్కోసారి సముద్రం కూడా రఫ్‌గా ఉండడం, ఒక్కోసారి డీప్ సీ ఇమ్మీడియట్‌గా రావడం, అక్కడా కూడా దెబ్బతినే పరిస్థితికి వస్తున్నారు. కొంతమంది రిజర్వాయర్స్‌లోకి వెళ్లి, అదీ కూడా తగిన ప్రి కార్షన్స్ లేకుండా, అక్కడ కూడా దెబ్బతినే పరిస్థితికి వస్తున్నారు. ఈరోజున నేను అక్కడికి పోతే వాళ్లు అడిగిన విధానం అధ్యక్షా, "ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడండి, మా కుటుంబం పూర్తిగా బలైయిపోయింది. మేము పూర్తిగా కుటుంబ సభ్యులను కోల్పోయాం. ఇంకా మేం ఎవరికోసం బతకాలనో" అని ఆవేదనను వ్యక్తం చేసినప్పుడు చాలా బాధేస్తోంది. అలాంటి బాధాకర సంఘటన. ఒక బాధ్యత లేని వ్యక్తుల వల్ల కుటుంబాలు కుటుంబాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఇంత ఘోర విపత్తుకు కారణమయ్యారు. అందుకే అధ్యక్షా, ఈ కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.10 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని, పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం తరఫున నిర్ణయిస్తున్నాం. ఆ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నాను.

అందుకనే అధ్యక్షా, ఈరోజు ఒక కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వడం, ఇద్దరు ఆఫీసర్స్‌తో అవసరమైతే ఒకటి, రెండు ఎక్స్‌పర్ట్ కమిటీలు కూడా తీసుకుని, దేశంలో ఉండే ఎక్స్‌పర్ట్స్ గానీ, ఇంటర్నేషనల్‌గా తీసుకున్న ప్రికార్షన్స్ అన్నీ కూడా తీసుకుని ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతం కాకుండా చేయడానికి అవసరమైతే ఒక అథారిటీనే క్రియేట్ చేస్తాం. ఎందుకంటే మన దగ్గర ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ పెద్ద ఎత్తున పోతున్నాయి. పోయినప్పుడు ఒకపక్కన లాభాలు ఎంతవరకు ఉంటాయో, ఇలాంటి నష్టాలు కూడా వచ్చే పరిస్థితి ఉంటుంది. ఈ నష్టాలను పూర్తిగా కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది. ఒక ఐఏఎస్ ఆఫీసర్, ఒక ఐపిఎస్ ఆఫీసర్, కొంతమంది ఎక్స్‌పర్ట్స్‌తో కమిటీ వేసి ఆ కమిటీ రిపోర్టు వస్తూనే తప్పకుండా ఏమేమి చేయాల్నో, ఆ కమిటీ రిపోర్టు కొరకు కూడా వెయిట్ చేయకుండా ఇమ్మీడియట్‌గా షార్ట్ టర్మ్, మీడియం టర్మ్, లాంగ్ టర్మ్‌లో ఏం చేయాలనో ప్రి కార్షన్స్ అన్నీ తీసుకుంటామని చెప్పి కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను. ఏదేమైనా కుటుంబ సభ్యుల్ని కోల్పోయిన వారి బాధ వర్ణనాతీతం. ఆ కుటుంబ సభ్యుల్ని తిరిగి తేలేము. కానీ ఆ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి ఈ అసెంబ్లీ ద్వారా తీర్మానం ప్రవేశపెడుతూ,

అధ్యక్షా, నవంబరు 12వ తేదీ, ఆదివారం సాయంత్రం కృష్ణా నదిలో జరిగిన బోటు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీవ్ర విచారణను తెలియజేస్తోంది. అత్యంత దిగ్భ్రాంతికి గురిచేసిన విషాద సంఘటన ఎంతో బాధాకరమైనది. విజయవాడలోని భవానీ ద్వీపం నుంచి ఇబ్రహింపట్నం సమీపంలోని ఫెర్రీ ఘాటుకు వెళ్తోన్న బోటు తిరగబడటంతో ప్రమాదం జరిగింది. విహారయాత్రకు వచ్చి ఇలా విషాదాంతం కావడం దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఈ దుర్ఘటనలో మృతి చెందినవారికి నివాళిలు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తుంది. సొంతవాళ్లని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తోంది. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సభ ప్రార్థిస్తుంది. ఈ ముగ్గురు బోటు సిబ్బంది సహా మొత్తం 45 మంది యాత్రికులతో వెళ్తోన్న ఈ పడవ సాయంత్రం గం. 5.15నిమిషాలకు అదుపు తప్పి తిరగబడటంతో 19మంది మృతి చెందగా మరికొందరు గల్లంతు కావడం కలచివేస్తోంది. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. సురక్షితంగా బయటపడిన మరో 21 మందిలో 17 మందిని స్వస్థలాలకు తరలించి మిగిలిన నలుగురికి వైద్య చికిత్స అందించడం ఉపశమనం కలిగిస్తోంది. NDRF, SDRF, Police, అగ్నిమాపక, జల వనరులు, రెవెన్యూ, పురపాలక, వైద్య ఆరోగ్య, పర్యాటక శాఖ యంత్రాంగం, రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొని రాత్రి తెల్లవారులూ శ్రమించింది. తక్షణమే స్పందించి, ప్రమాదంలో చిక్కుకున్న వారిని ప్రాణాలకు తెగించి కాపాడిన స్థానిక మత్స్యకారులకు ఈ సభ కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ముఖ్యంగా

ప్రాణాలకు తెగించి మానవత్వం చాటిన మత్స్యకారులకు శ్రీ నడికుదిటి పిచ్చయ్య, శ్రీ కన్నా శివయ్యను రాష్ట్ర శాసనసభ అభినందిస్తోంది. గల్లంతైన మిగిలినవారి ఆచూకీ కోసం చేస్తున్న కృషి సత్వరం ఫలించాలని శాసనసభ ఆశిస్తుంది. ఈ పెను విషాదానికి సంతాపాన్ని ప్రకటిస్తూ ఈ సభ రెండు నిమిషాలు మౌనం పాటించాల్సిందిగా కోరుతున్నాను.

(ఈ సమయంలో సభ్యులంతా తన స్థానాల వద్ద నిలబడి రెండు నిమిషాలు మౌనం పాటించారు)

1.40 PM

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, పవిత్ర సంగమం దగ్గర నిన్న జరిగిన బోట్ ప్రమాదం చాలా బాధాకరం. ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రి గారు సంతాప తీర్మానాన్ని కూడా పెట్టడం జరిగింది. అమరావతి రాజధానిని ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం, ఇప్పుడిప్పుడే అక్కడ అన్ని రకాలుగా కూడా అమరావతి బ్రాండ్ ఇమేజ్ గానీ, పవిత్ర సంగమం ఎక్కడైతే రెండు నదులు కలిసేచోట విపరీతంగా టూరిస్టులు వస్తున్నారు. అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు అక్కడకు వచ్చి, ప్రజలందరు కూడా ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు గానీ, అందులో కృష్ణా నదిలో విహరించడానికి గానీ, వేలాదిమంది వస్తున్న తరుణంలో ఇలాంటి దుర్ఘటన కొంతమంది స్వార్థంతో చేస్తున్న కార్యక్రమం. ఈ సంఘటన అందరినీ కలచివేసింది, చాలా దిగ్భ్రాంతికి గురైయ్యాం అధ్యక్షా.

మొదటగా చిన్న ప్రమాదం అని చెప్పారు. రాత్రి తెలిసిన తరువాత మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రమాధ స్థలానికి వెళ్లడం, హాస్పిటల్‌కు వెళ్లడం జరిగాయి అధ్యక్షా. వాళ్లు ఒక పవిత్రమైన కార్యక్రమం కోసం, వాకర్స్ క్లబ్, ఒంగోలు వారు అందరూ కలిసి రెండు బస్సులు వేసుకొని విజయవాడకు రావడం జరిగింది. పవిత్రమైన కార్తీక మాసంలో విజయవాడలో కోటిదీపోత్సవం భారీఎత్తున జరుగుతున్నందున రావడం, కృష్ణా నదిలో భవానీ ఐలాండ్ నుంచి పవిత్ర సంగమం వరకు వెళ్లాలని వారు అనుకోవడం, ఒక మంచి ఉద్దేశంతో వారు రావడం, పుణ్యా కార్యానికి రావడం, ఇలాంటి అనుకోని సంఘటనలో కుటుంబాలు, కుటుంబాలు చనిపోవడం అనేది అందరికీ కలచివేస్తోంది, అందరం బాధ పడ్డాం అధ్యక్షా.

నిన్న జరిగిన సంఘటనలో అక్కడ ఉన్న టూరిజం అధికారులు ఆ బోట్లు ఎక్కవద్దని చెప్పడం, ఎందుకంటే ఎక్కువ బోట్లు పెట్టియుంటే వీరికి కూడా సరిపోయేవి. కార్తీకమాసంలో ఎక్కువ మంది రావడం, ఉన్న బోట్లన్నీ కూడా ఎక్కువ ట్రిప్పులు ఉండడం వల్ల ఈ దుర్ఘటన జరిగింది. ఈ బోట్లను ఏ కంపెని ఆపరేట్ చేసిందో వారికి ఎటువంటి అనుమతులు లేని బోట్లను ఆపరేట్ చేయడం వల్ల,

అనుభవం లేని బోట్ డ్రైవర్ వల్ల ఈ సంఘటన జరగడం అందరినీ కలిచివేసింది. అందరూ 50, 55 సంవత్సరాల వయస్సు, నడి వయస్సులో ఉన్న వాళ్లు, కుటుంబాలు కుటుంబాలు పోవడం, 4 సంవత్సరాల వాళ్లు, 15 సంవత్సరాలు ఉన్న వాళ్లు ఉండడం చాలా దిగ్భ్రాంతికి గురిచేసింది అధ్యక్షా.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఈ సభలో.. ముఖ్యమంత్రి గారు చెప్పినవిధంగా అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం, ఒక అథారిటి కూడా ఫాం చేస్తున్నాం, దీనిపై ఒక ఐఏఎస్, ఐపీఎస్ సీనియర్ అధికారులతో ఒక ఎంక్వైరీకి చేపడతాం అన్నారు. ఇవన్నీ కూడా వారికి ఒక ధైర్యాన్ని, భవిష్యత్తులో రాబోయే టూరిస్టులకు ఒక భద్రతను, భరోసాను ఇచ్చారు.

అలాగే బందర్‌లో కూడా సీకోస్ట్.. సముద్రంలోకి వెళితే Beach Policing అనేది ఉంటుంది అధ్యక్షా. అలాగే Tourist Attraction places లో ఇక్కడ నుంచి మనం సాగర్ వరకు, శ్రీశైలం వరకు బోటింగ్ నడపాలని చూస్తున్నాం. ఇలాంటప్పుడు SDRF, NDRF బృందాలు, ఎప్పుడైనా వారికి ప్రమాదం జరిగినప్పుడే అలర్ట్ అవుతారు కాబట్టి మిగతా సమయాల్లో, దగ్గరలో అందుబాటులో ఉంచటం, కృష్ణా రివర్‌లో ఎక్కువగా టూరిస్టులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి River Policing కూడా పెట్టడం లాంటివి భవిష్యత్తులో చర్యలు తీసుకుంటే, ఎప్పుడు ప్రమాదం జరిగిన లేదా ప్రమాదం జరగబోయేటప్పుడు safety measures తీసుకోకపోయినా, life jacket వేసుకోకపోయినా, కొంతమందికి బోట్లలో లైఫ్ జాకెట్ ఇచ్చినా ఎలా అని అర్థంగాక కొందరు కావాలని వేసుకోకపోవడం జరుగుతోంది. అలాంటివి జరగకుండా ఇటు టూరిజం గానీ, అటు ఇరిగేషన్ గానీ, ఎన్‌డిఆర్ఎఫ్ గానీ, ఎస్‌డిఆర్ఎఫ్ గానీ, ఫైర్ సర్వీసెస్ గానీ వారి వారి అబ్జర్వేషన్‌లో గనుక ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో.. ఎందుకంటే నీటిలో మునిగిపోతే రెండు, మూడు నిమిషాల్లో ప్రాణాలు పోతాయి అధ్యక్షా. రెండు, మూడు నిమిషాల్లో లంగ్స్‌లో నీళ్లు వెళితే వారు తేరుకోవడం కూడా ఉండదు. ప్రమాదం జరగకుండా చూడ్డం అనేది ఒకటి, జరిగిన సందర్భంలో వారిని ఏవిధంగా రెస్క్యూ చేసి కాపాడడం ఒకటి. అలాగే ప్రమాదం జరిగినపుడు ప్రమాదం నుంచి ఏవిధంగా బయట పడాలి, బయట పడతారు అనేది safety measures తీసుకోవడం ఒకటి కాబట్టి వాటిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

నిన్న రాత్రి టీవీలలో చూశాం, ఉదయం మీడియాలో చూశాం. ఒంగోలులో వాకర్స్ క్లబ్‌లో వారు నిత్యం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, స్వచ్ఛాభారత్ గానీ, ఒంగోలులో మంచి కార్యక్రమాలు చేసే ఒక మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తులందరూ కలిసి ఒక 'వాకర్స్ క్లబ్' గా ఏర్పడి ఒక మంచి సదుద్దేశంతో

విహారానికి ఇక్కడికి వస్తే ఈ దుర్ఘటన జరగడం అటు ఒంగోలు వాసులకు, ఇటు కృష్ణా జిల్లా వాసులకు, మొత్తం రాష్ట్రంలో ఈ సంఘటన చూసినవాళ్లకు మనసులు కలచివేశాయి. ఇలాంటివి భవిష్యత్తులో రిపీట్ కాకుండా చూడాల్సింది ఉంది.

నిన్న మాకు వచ్చిన సమాచారం ప్రకారం, బోట్ క్లబ్ వారు తీసుకొచ్చిన బోట్ కూడా, used boat ను తీసుకొచ్చారు అనేది ఉంది. అది ఎంతవరకు నిజమనేది విచారణలో తేలుతుంది. విచారణలో తేలిన తరువాత ఐదుగురి భాగస్తులపై కేసులు కూడా కఠినంగా ఉంటాయని డీజీపీ గారు సివిల్, క్రిమినల్ ప్రొసీడింగ్స్ కూడా పెట్టారు.

భవిష్యత్తులో కృష్ణా నదిలో ఏ బోట్ రైడ్‌కు వెళ్లాలన్నా దానికి సర్టిఫికేషన్ ఇవ్వాలి. దాని నాణ్యత, జీవిత కాలం, ఇంతకుముందు ఏమైనా ప్రమాదం జరిగిందా అన్న అంశాలు పూర్తిగా చూడాలి. అలాగే నడిపే డ్రైవర్లు, వారి అనుభవం కూడా చాలా ముఖ్యం. నిన్న జరిగిన ప్రమాదంలో కేవలం అనుభవం లేని డ్రైవర్ దానిని నడపడం వల్ల ఒక చిన్న ఇబ్బంది వస్తే ఆ ఇబ్బందిని ఎలా ఓవర్‌కం అవ్వాలో తెలియక సరిగా హేండిల్ చేయకపోవడం, వీరందరు కూడా ఒక పక్కకు వచ్చేయడం, దానితో boat up and down కావడం జరిగిందని మనకు వార్తలు వస్తున్నాయి. బోట్ నదిలోకి వెళ్ళేటప్పుడు డ్రైవర్‌కు ఉన్న అనుభవాన్ని కూడా కచ్చితంగా తీసుకోవల్సిన అవసరం ఉంది అధ్యక్షా.

పవిత్ర సంగమం దగ్గర నదిలోకి వెళ్ళే వారే కాదు.. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడ బ్రహ్మాండంగా అభివృద్ధి చేయడం, రెండు నదులు అక్కడ కలవడం వల్ల ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు అక్కడికి రిక్రియేషన్‌కు వస్తున్నారు. అది ఒక టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి అయ్యింది అధ్యక్షా. పూర్తిగా Police Vigilance లో వారు గనుక ఉంటే బాగుంటుంది. నదిలో వెళ్లిన వారే కాకుండా, నది బయట ఉండే వారికి కూడా అంటే చిన్న చిన్న స్విమ్ చేయడానికి కొన్ని సేఫ్టీ మెజర్స్ తీసుకుంటే బాగుంటుంది.

ఇప్పుడే ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ టూరిస్టుల సేఫ్టీకి కఠినమైన నిబంధనలు, వారు అక్కడికి వచ్చి వాళ్ల ఇళ్లకు సేఫ్టీగా చేరేదానికి అన్ని రకాల కఠినమైన చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి. నిన్న సంఘటన జరగగానే ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత మంత్రి, ఉప ముఖ్యమంత్రి శ్రీ చిన రాజప్ప గారు, శ్రీ నారాయణ గారు, శాసనసభ్యులందరం అక్కడికి వెళ్లి అన్ని రకాలుగా అక్కడ బాధ్యత తీసుకొని, బాధితులకు అండగా నిలబడ్డాం అధ్యక్షా. కానీ పోయిన మనుషులను మనం తీసుకురాకపోయినా ప్రభుత్వపరంగా వారికి ముఖ్యమంత్రి గారు వెంటనే పరిహారం ప్రకటించడం, దీనికి బాధ్యులైన వారిపై

క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకొని.. వీటన్నింటి వల్ల బాధిత కుటుంబాలకు ఊరట కలిగిందని భావిస్తున్నాను అధ్యక్షా.

అత్యున్నతమైన ఆంధ్రప్రదేశ్ శాసనసభ కూడా చనిపోయిన వారికి ఇవాళ సంతాపం తెలపడం మనందరి బాధ్యతగా తీసుకున్నాం, దీనిని బాధ్యతగా కూడా వ్యవహరించాం. భవిష్యత్తులో దీనిని అన్ని చోట్ల కూడా పూర్తిగా నిరోధించాల్సిన అవసరం ఉంది కాబట్టి టూరిస్టుల ప్లేసులలో ఎక్కడైతే పబ్లిక్ వస్తున్నారో అక్కడ మాత్రం కఠినమైన పోలిసింగ్, విజిలెన్స్, సీసీకెమెరాలు, బోట్లకు లైసెన్సులు, పర్మిట్లు ఒకటికి నాలుగుసార్లు వెరిఫై చేయడం,

1.50PM

ఆ బోట్ల నాణ్యతను గానీ, ఇప్పుడు ఉండే బోటుల ఫొటోలు చూశాం. (బెల్) కొంచెం ఇదిగా పేపర్లో కనబడుతున్నాయి. ఇప్పుడున్న బోటులు కూడా పూర్తి స్థాయిలో పరిశీలించి భవిష్యత్తులో చిన్న ఇన్సిడెంట్ కూడా జరగకుండా చూడాలని ఈ సభ ద్వారా మిమ్మల్నీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: బుచ్చయ్య చౌదరిగారూ.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, ఒక మానవ తప్పిదం వల్ల 19మంది ప్రాణాలు పోగొట్టుకొని ఆ కుటుంబాలకు విషాదం మిగల్చడం చాలా బాధాకరం. ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపట్టి ఒకవిధి విధానాలతో సాగుతున్న, కొంతమంది అనాలోచితంగా ఆదాయం పరామర్థంగా చేసిన కార్యక్రమాల వల్ల ఈరోజున ఒంగోలుకి సంబంధించి వాకర్స్ క్లబ్ సోదర సోదరిమణులు మరణించడం చాలా బాధాకరం. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో టూరిజం భాగా పెరుగుతుంది. గత కాలంలో చంద్రబాబుగారు తీసుకున్న నిర్ణయం మరలా ఇప్పుడు అమరావతి కేంద్రంగా మనం వచ్చిన తరువాత కూడా టూరిజంకి ప్రాధాన్యత ఇచ్చి ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు లభించేలా చేయడానికి అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ఇవాళ ఏదైతే జరిగిన సంఘటన దిగ్భ్రాంతి కల్గిస్తోంది. ఖర్చు పెట్టే విధానంలో మార్పు వచ్చింది.

ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ నుంచి యాత్రికులు అనేక దేశాలకు వెళుతున్నారు, ఖర్చుపెడుతూ ఉన్నారు. పొదుపు కంటే కూడా జీవితంలో కొంత చూడాలి, చెందాలి అనే ఆలోచనలు పెరిగాయి. పర్యవసానంగా రాష్ట్రాల్లో కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లేవాళ్లు, మన దగ్గర టూరిజం పెరిగింది. ఇప్పుడిప్పుడే వేలాదిగా తరలివస్తున్నారు. ఎక్కడైతే infrastructure తయారవుతుందో అక్కడికి భారీగా

వస్తున్నారు. ఈ సందర్భంగా ఇక్కడ జరిగిన సంఘటన. కృష్ణాలో జరిగిన సంఘటన కొంచెం ఇబ్బందికరంగా వచ్చింది. ఎందుకంటే, ఇవాళ ఏదైతే లైసెన్సింగ్ లేకుండా పడవ పెట్టడం. ఇవాళ ఒక విధివిధానాలున్నాయి. దాని ప్రకారం అధునాతమైన బోటులు వస్తున్నాయి. నేను తమరి ద్వారా... ముఖ్యమంత్రిగారు, మేము కూడా కూడా ఇతర దేశాలు చూశాము. చూసినప్పుడు ఆ jetty లు విధానం అయితే ఎక్కడికక్కడ కంట్రోల్లో ఉంటుంది. దురదృష్టవశాత్తు మన వాళ్లు ఎక్కడా కంట్రోల్ చేయడం లేదు. పడవ రావడం, గుంపులు గుంపులుగా ఎక్కేయడం, గుంపులు గుంపులుగా రావడం, కంట్రోల్ లేకుండా.. నావిగేషన్ పరికరాలు ఏ పడవకూ ఉండటం లేదు. మనకు పాపికొండలకు విహారయాత్ర పెరిగింది. ఒకప్పుడు ఒక బోటు వేస్తే గొప్ప అన్నారు. ప్రైవేటు రంగంలోకి గానీ, ప్రభుత్వ రంగంలోకి గానీ భారీగా రోజుకి 3 నుంచి 4వేల మంది వచ్చే పరిస్థితి ఉన్నప్పుడు ఆ కంట్రోల్ లేకుండా పోతుంది. దానికి అసలు రిజిస్టర్ ఉండదు. రైలు ఎక్కినా, విమానం ఎక్కినా మన డీటెయిల్స్ ఉంటాయి. ఎవరైతే బోటు ఎక్కుతున్నారో అడ్రస్ ఉండదూ, ఎవరెవరు ఏ ఊరు వాళ్లో అని తెలియని పరిస్థితి వస్తోంది. నేను ముఖ్యమంత్రిగారిని విజ్ఞప్తి చేసేదేమంటే ఎక్కడైతే ఈ టూరిజం బోట్లు నడుస్తున్నాయో అక్కడ కంట్రోల్ గేట్స్ పెడతారు, చైయిన్స్ పెట్టి ఒక ఆర్డర్‌లో బోటు ఎక్కేలా, దిగేలా చేయడం వస్తుంది. బోటు ఎక్కించుకునే ముందు రిజిస్టర్ ఉండాలి. ఒక ఫారం ఫిలప్ చేయాలి. వారి అడ్రస్, ఊరు, ఫోన్ నంబరు, ఎవరెవరు ఏ బోటు నుంచి ఎక్కారో, ఏ బోటు నుంచి వెళుతున్నారనే డేటా రావల్సినవసరం ఉంటుంది. కంప్యూటరీకరణ వచ్చింది. (బెల్) అధ్యక్షా, రెండు నిమిషాలు. కంట్రోల్ కమాండ్ ఉండాలంటే ఆల్‌రెడీ కంప్యూటరీకరణ జరుగుతుంది గనుక ఒక లిస్ట్ అవుట్ చేసుకుంటే ఈజీ అవుతుంది. వెంటవెంటనే ఎవరూ ఎక్కడ అనేది తెలుస్తుంది. చాలా చోట్ల బల్ల కట్లు ఉన్నాయి. ఒకప్పుడు గోదావరి జిల్లాలో బల్లకట్లు ఉంటే ఆ తరువాత పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో పాత్‌వేలు అన్నీ కట్టిన తరువాత బల్ల కట్లు తీసేశారు. ప్రమాదాలు తగ్గినాయి. ఇంకా రాష్ట్రంలో బకింగ్‌హాం కెనాల్ మీద కూడా అక్కడక్కడ ఈ కాలువల్లో బల్లకట్లు వాడుతున్నారు. కృష్ణా రివర్‌లో కూడా బల్లకట్లు వాడుతూ ఉన్నారు. కోటిపల్లి దగ్గర బల్లకట్లు వాడుతూ ఉన్నారు. దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. Overcrowding. ఇవాళ ఏదైతే 100మంది కెపాసిటీ ఉంటే 200మందిని ఎక్కిస్తున్నారు. పైగా గోదావరికి వచ్చేసరికి ఇసుకమేటలున్నాయి. సీజన్ సీజన్‌కి మారిపోతుంది. సరంగులు అంటే డ్రైవర్లు. సరైన నాలెడ్జ్ లేకుండా వాళ్లు గనుక నడిపితే ఇసుక మేటలకు ఎక్కితే పడవ ఒరిగిపోతుంది. అలాంటి సంఘటనలు చాలా సార్లు జరుగుతున్నాయి. రెండవది, పెద్ద కెపాసిటీలున్న బోట్లకు రెండు ఇంజన్‌లు ఉండాలి. తప్పనిసరిగా 100 Horse Powers కి పైన ఇంజన్లు ఉంటే గానీ అది బ్యాలెన్స్ కాదు. మీరు చూసే ఉంటారు. మాములు వెహికల్స్ కూడా

గేర్లు లేకుండా ఇంజన్ ఆపితే కంట్రోల్ కాదు. గేర్లో ఉండి రన్నింగ్‌లో ఉంటే మాత్రమే కంట్రోల్ అవుతుంది. అలాగే పడవకి కూడా రెండు ఇంజన్లు ఉండాలి. రన్నింగ్‌లో ఉండాలి. నీటి ప్రవాహంలో ఇంజన్ ఆగిపోతే మధ్యలోనే ప్రమాదం వస్తుంది. పాపికొండల దగ్గర కూడా అనేక సంఘటనలు జరుగుతున్నాయి. ఒకటి కెపాసిటీకి మించి ఒక్కమనిషిని ఎక్కించుకోకుండా చూసుకునే అవసరం ఉంటుంది. ఏదైతే పోలీసు, ఫైర్, వాటర్ రీసోర్సెస్ డిపార్ట్‌మెంట్ సమన్వయం చేసుకుంటే కాదు. అలాగే jetty ల దగ్గర కంట్రోల్ సిస్టం ఉండాల్సినవసరం ఉంది. ఎక్కడైతే ప్రమాదాలు జరుగుతున్నాయో అక్కడకే వెళుతుంటారు. మా దురదృష్టమేమిటంటే, పోచమ్మ గండి ఉంది. మొన్ననే చంద్రబాబు నాయుడుగారు ఓపెన్ చేసిన పురుషోత్తమపట్నం పైనే పక్కనే పోచమ్మ గండి ఉంది. అక్కడ చాలా సుడులు వస్తుంటాయి. గుడికి వెళ్లి దిగిపోతారు. సంవత్సరానికి ఎంత జాగ్రత్తలు తీసుకున్నా 50, 60మంది చనిపోతున్నారు. (బెల్) అలాగే సముద్ర తీర ప్రాంతాల్లో ఇందాక సోదరుడు చెప్పినట్లుగా Bay watch teams ఉంటాయి. ఇతర దేశాల్లో bay watch teams పెట్టి ఇమ్మీడియట్ కంట్రోల్‌లోకి వస్తారు. మన దగ్గర అంత టీమ్స్ లేవు. అంతర్వేదిలో కావొచ్చు, బాపట్లలో కావొచ్చు, విశాఖపట్నంలో కావొచ్చు, సముద్రతీరంలో కావొచ్చు. Bay watch చేయడానికి rescue teams ఉంటాయి. మన దగ్గర చాలా తక్కువగా ఉన్నాయి. ఏదో వదిలేస్తారు, ఎక్కడికక్కడకు వెళ్లిపోతారు, అది కంట్రోల్‌గా ఉండవలసిన అవసరం ఉంటుంది. అలాగే కాకినాడలోనో, విశాఖపట్నంలోనో డ్రైవర్స్‌కి ట్రైనింగ్ ఉండాలి. నావిగేషన్ ప్రకారం సింప్లిఫైడ్ అయ్యి వచ్చాయి. చిన్న పడవులకు కూడా అధునాతమైన పడవలు వస్తున్నాయి. మన దగ్గర నాటుగా తయారు చేస్తున్నారు. దాని కెపాసిటి ఎంత అనేది క్లారిటీ లేకుండా ఉంది. గోదావరి కావొచ్చు, కృష్ణాలో కావొచ్చు, boat inspectors తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. వాళ్లు సరైన శ్రద్ధ తీసుకుంటే బోటు లైసెన్సింగ్ ఇచ్చేటప్పుడు ఏదో మాముళ్లతో సరిపెట్టే పరిస్థితి కాకుండా సక్రమంగా చేస్తే ఈ పరిస్థితి రాదు. ఒకటి కెపాసిటికి మించి ఎక్కకుండా చూసుకోవాల్సినవసరం ఉంది. సరంగులకి కూడా ట్రైనింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది. అలాగే ఈ మొత్తం రిజిస్ట్రేషన్ సిస్టం కూడా తేవాల్సిన అవసరం ఉంది. మారేడుమిల్లు దగ్గర పాములేరులో కూడా ఇదే పరిస్థితి ఉంది. సరైన infrastructure ఉండటం లేదు. వెళ్లిన వాళ్లు పాములేరు దగ్గర సుడిగుండాల్లో పడి చనిపోతున్నారు. మాకు తాకిడి ఎక్కువ జరుగుతుంది. ఎక్కడైతే బల్లకట్లు ఉన్నాయో alternative arrangement చేయాల్సినవసరం ఉంది. పాత్‌వే బ్రిడ్జీలన్నా కట్టాల్సిన అవసరం ఉంది. సంవత్సరానికి రెండు, మూడు వేల మంది చనిపోతున్నారంటే వాటిని ఆపాలి. ఇదొక్కటే కాదు సంఘటన. అందువలన ఈరోజున ఏదైతే ఇక్కడ జరిగిన సంఘటనకి సంతాపం తెలియజేస్తూ వారి (బెల్) కుటుంబానికి చాలా దురదృష్టం అయినా కూడా రాబోయే రోజుల్లో ఇంకా బాగా యాత్రికులు

పెరిగే విధంగా సమగ్రమైన ఒక విధానానికి గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకుంటారని దాని ద్వారా ప్రమాదాలు లేకుండా ఇంకా ఎక్కువ సౌకర్యాలు సమకూర్చడానికి వీలవుతుందని తెలియజేస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః విష్ణుకుమార్ రాజు గారూ.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ఒక విహారయాత్ర విషాదమైన యాత్ర కింద మిగిలిపోవడం మన ఆంధ్రరాష్ట్రానికి ఒక దురదృష్టకరం. ముఖ్యంగా మన అమరావతి నగరం సమీపమున రాజధానిలో ఇటువంటి పరిస్థితి రావడం చాలా దురదృష్టకరం. ఎక్కడో సముద్ర తీరముంది, విశాఖపట్నముంది. అక్కడ సముద్ర తీరంలో కంట్రోలింగ్ సిస్టం లేని మూలాన ఎవరికి వాళ్లు ఈతకు వెళ్లి, ఒక వేళ ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే అది వేరే విషయం. ఇక్కడ మాత్రం ఎవరైతే టూరిజం బోటులు పార్క్ చేస్తారో ఎక్కడైతే jetty ఉందో, jetty నుంచి టూరిస్ట్లు వెళతారో సమయం మించి పోయింది కాబట్టి ఈ ప్రైవేటు ఆపరేటర్స్ అరేంజ్ చేసిన బోటులో ఈ ఒంగోలు నుంచి, నెల్లూరు నుంచి వచ్చిన వారు దాంట్లో దురదృష్టం కొలది ఆ బోటులో ప్రయాణం చేయడం జరిగింది. నేను కూడా పేపర్లో చూశాను. ఎవరైతే టూరిజం డిపార్ట్మెంట్ అధికారులో, లేకపోతే సూపర్వైజర్సో వారిని వారించడం, ఇది ఎక్కకూడదు, పర్మిషన్ లేదని చెప్పడం జరిగింది. వారిని బ్లేమ్ అయితే చేయడం లేదు గానీ వారే గనుక పోలీసుకో, ఇంకెవరైనా పై అధికారులకు చెప్పి గనుక ఉండి ఉంటే, ఇంకా కొంత కఠినంగా యాక్ట్ చేసి ఉంటే ఇటువంటి పరిస్థితి రాకపోదు. అలాగే ప్రైవేటు ఆపరేటర్ కూడా ఎక్కడో బోటు తీసుకువచ్చి పార్క్ చేయడం, తరువాత దాంట్లో ఎక్కించుకొని తిరగడం అంటే ఈ చట్టాలను నీటిలో ముంచేసి ఏమీ జరగదు అనే ఒక తేలిక భావాన్ని ప్రదర్శిస్తూ చేసిన పనికి ఇవాళ దురదృష్టం కొలది ఇంతమంది ప్రాణాలు పోవడం జరిగింది.

మ.2.00

ఇపుడే గౌరవసభ్యులు మాట్లాడుతూ బోట్లలో వెళ్లే ప్రయాణీకుల పేర్లను రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. అంటే వారు తిరిగి రారని, పేర్లను రిజిస్ట్రేషన్ చేయాల్సిన అవసరం ఏముందో ఏమో నాకైతే తెలియదు. నేను ఇతర దేశాల్లో కూడా తిరిగాను. అక్కడ కూడా జలవిహారానికి టికెట్ తీసుకోవడం తెలుసు. కానీ, పాస్పోర్టు, ఐడెంటిటీ కార్డు లాంటివి లేకుండా గట్టిభద్రత ఏర్పాటుచేయాల్సిన అవసరముంది. గౌరవ ముఖ్యమంత్రిగారు నేను చెప్పే విషయాలను కొంచెం వినాలని నా కోరిక. ఈ రాష్ట్రంలో ఎక్కడైనా,

ఎవరికైనా సరే, ఏ విధమైన ప్రమాదం జరగకుండా కాపాడుకోవలసిన అవసరముంది. అందుకు అవసరమైన చట్టాలు ఏవిధంగా తీసుకురావాలో గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ఈ సంఘటన జరిగిన తర్వాత బోట్లకు పర్మిషన్ గురించి నేను విశాఖపట్నంలో కూడా విచారించాను. విశాఖపట్నంలో కూడా బోట్లలో ప్రయాణించేవారికి లైఫ్ సేవింగ్ జాకెట్లు అందించకుండానే సముద్రంలోకి తీసుకెళుతున్నారని తెలిసింది. విశాఖపట్నం పోర్టు ట్రస్టు దగ్గర కూడా ఎపిటిడిసి ద్వారా నిర్వహిస్తున్న బోటు సామర్థ్యం 30 కాగా, సామర్థ్యానికి మించి జలవిహారానికి తీసుకెళుతున్నారని తెలిసింది. అక్కడ కూడా లైఫ్ సేవింగ్ జాకెట్లు ఇవ్వడంలేదని తెలుస్తున్నది. బెర్త్ నంబరు 8 నుంచి జలవిహార్ పేరుతో నడుపుతున్నారని కూడా చెప్పారు. బోట్లకు అవసరమైన రిజిస్ట్రేషన్, వ్యాలిడేషన్, సర్టిఫికేషన్ జలవనరులశాఖ ఇస్తున్నదని చెబుతున్నారు. కానీ జలవనరులశాఖలో సమర్థవంతులైన, నైపుణ్యం కలిగిన ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారా అని నాకు ఒక పెద్ద ప్రశ్నగా మిగిలిపోయింది. బోట్లు నడపడానికి అవసరమైన సిబ్బంది ఉన్నారా, అవి పరిశీలించేందుకు నైపుణ్యం కలిగిన ఇంజనీరింగ్ అధికారులున్నారా అని అడుగుతున్నాను. అందుకోసం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావలసిన అవసరముంది. ఇక్కడ లాయడ్స్ రిజిస్ట్రార్ ఆఫ్ షిప్పింగ్, ఐఆర్ఎస్ షిప్పింగ్ ఉన్నాయో, అలాంటి హైలీ ర్యాంక్‌డ్ ఏజెన్సీలు లేదా ప్రైవేట్ ఇండివిడ్యువల్ సంస్థల ద్వారా ఆయా పడవలలోని సౌకర్యాలు, భద్రతా చర్యలు గానీ చూసిన తర్వాతే గోదావరి, కృష్ణా నదులలో టూరిజం గానీ, సముద్రంలో టూరిజం గానీ ఏర్పాటుచేయాల్సిన అవసరముంది.

నిన్న జరిగిన సంఘటనలో వెంటనే చర్యలు తీసుకొని సహాయసహకారాలు అందించారు. కానీ ఆలోపు కొన్ని ప్రాణాలు పోయాయి. నీటిలో సహాయం అందించడంలో 5 నిమిషాలు ఆలస్యమైనా ప్రాణాలు పోతాయని మనకు తెలుసు. ఈ విషయంలో నేను ప్రభుత్వాన్ని నిందించడంలేదు. కానీ జరిగిన సంఘటనను ఒక పాఠంగా తీసుకొని భవిష్యత్తులో అలాంటివి జరగకుండా చేయవలసిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రిగారిపైన ఉంది. అలాగే విశాఖపట్నం సముద్రంలో కూడా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినపుడు పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు, చనిపోయినవారికి ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం చెల్లిస్తున్నది కానీ ప్రాణాలు కోల్పోకుండా ఏవిధమైన చర్యలు తీసుకోవాలో, సముద్రంలో ఇలాంటి విహారయాత్రలకు వెళితే ప్రాణాలు కోల్పోకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఒక నివేదిక తెప్పించుకోవలసిన అవసరముంది. బే వాచ్ అని మనం టీవీలలో చూస్తున్నాం, ఇతర దేశాలలో కూడా చూస్తున్నాం. ఆ విధంగా విశాఖపట్నంలో మెరైన్ పోలీసు స్టేషన్ పెట్టారు. ప్రారంభంలో బాగానే ఉంది కానీ నిధులు లేకనో, మరోవిధమైన కారణం చేతనో సరిగా

పనిచేయడంలేదు. సముద్రంలో ఈతకు వెళ్లినవారు ఏదైనా ప్రమాదానికి గురైతే అక్కడ ఆ సమయంలో మత్స్యకారులుంటే రక్షిస్తారు కానీ స్పెసిఫైడ్ టీమ్స్‌లాంటివి ఏమీ లేవు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. పడవ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఇటువంటి సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రమాదస్థలికి వెళ్లి బాధితులను పరామర్శించి, మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం హర్షదాయకం. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు పిచ్చయ్యతోపాటు మరొక మత్స్యకారుడు లేకపోతే ఇంకా అదనంగా 13 మంది ప్రాణాలు కోల్పోయేవారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది కానీ, ఫైర్ సర్వీసుల సిబ్బంది, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది కానీ పోస్ట్ ఆపరేటివ్‌గా తరవాత చేయడానికి పనికివస్తాయి తప్ప ముందుగా ఫ్రంట్ ఎండ్ ఆపరేషన్‌లో రెస్క్యూ ఏవిధంగా చేయాలనే సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక పెట్టుకుని దానిని తూ.చ తప్పకుండా అమలుచేయాలి. ఏదైనా ఒక సంఘటన జరిగిన తరవాత ముందుగా సంతాపం తెలుపుతాం, తరవాత విచారణ వేస్తాం. (బెల్) విచారణ కమిటీ రిపోర్టు వచ్చిన తరవాత ఏమి చర్యలు తీసుకుంటున్నామనేది నేనెక్కడా పేపర్లలో కూడా చూడలేదు. ఎంక్వైరీ తరవాత ఏమైందో కూడా తెలియడంలేదు.

మనం టూరిజంను ఎక్కువగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నాం కాబట్టి దీనిమీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయాల్సిన అవసరముంది. ప్రత్యేకమైన బాధ్యతగా స్వీకరించాలి. ఈ విషయంలో తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని నేను మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌: అధ్యక్షా, నిన్న జరిగిన పడవ ప్రమాదం చాలా హృదయ విదారకమైన సంఘటన. ఒంగోలు వాకర్స్ అసోసియేషన్‌కు సంబంధించినవారు కార్తీకమాసం సందర్భంగా పవిత్ర స్థలాలను సందర్శించాలని గుంటూరు జిల్లా అమరావతిలోని శ్రీ అమరేశ్వరస్వామిని దర్శించుకొని భవానీ ద్వీపానికి వచ్చి పవిత్ర సంగమానికి వెళ్లే సమయంలో ఆ సంఘటన జరిగింది. చాలా కుటుంబాలు వారి కుటుంబీకులను, సన్నిహితులను కోల్పోయారు. ఆ సంఘటనలో చిన్న పిల్లలు కూడా చనిపోవడం చాలా ఆందోళన కలిగిస్తున్నది. ప్రభుత్వంనుంచి గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలో ప్రకటన చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం కొన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని వాటిమీద విచారణ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు రివర్ బోటింగ్ అండ్ అడ్వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ కృష్ణా నదిలో బోట్లు నడపడానికి ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొన్నదని ముఖ్యమంత్రిగారి ప్రకటన ద్వారా సభకు స్పష్టం చేయడం జరిగింది. టూరిజం డిపార్టుమెంట్ బోటులో పవిత్ర సంగమం వద్దకు వెళ్లడానికి బోట్లు లేవని, ఖాళీలు లేవని, టిక్కెట్లు లేవని

నిరాకరించడంతో ప్రైవేట్ బోటులో వారు ప్రయాణించినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకోవాల్సిన కొన్ని ప్రధానమైన అంశాలున్నాయి. అసలు భవానీ ద్వీపంలో టూరిజం శాఖనుంచి పర్యవేక్షణకోసం అధికారులెవరైనా ఉన్నారా, లేరా అని అడుగుతున్నాను. ఆ శాఖనుంచి పర్యవేక్షణ కోసం టూరిజం అధికారులు ఉండి ఉంటే, ఎటువంటి పర్మిషన్ లేకుండా ప్రమాదానికి గురైన బోటు అక్కడ ఎలా నిలిపి ఉంచారని అడుగుతున్నాను. ఎటువంటి పర్మిషన్ లేకుండా ఆ బోటును నడపడానికి ప్రయత్నించినపుడు సంబంధిత టూరిజం అధికారులు దానిని ఎందుకు నియంత్రించలేకపోయారని అడుగుతున్నాను. బోటుకు పర్మిషన్ లేనపుడు, లంగరు వేసి ఉన్నప్పుడు ప్రయాణీకులకు ఎక్కించాలని బోటు నిర్వాహకులు ప్రయత్నిస్తే కచ్చితంగా వారిని నిలువరించాల్సిన బాధ్యత టూరిజం అధికారులమీద ఉంది. కానీ ఎందుకు ఆపలేకపోయారని నేను ప్రశ్నిస్తున్నాను. వారు పవిత్ర సంగమం వద్దకు వెళ్లడానికి బోట్లు లేవని టూరిజం శాఖాధికారులు చెప్పడం కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా బోట్లు తిప్పాలని ప్రయత్నిస్తున్నపుడు వాటిని ఆపాల్సిన బాధ్యత టూరిజం అధికారులమీద ఉంది.

2.10 PM

టూరిజమ్ శాఖ వైఫల్యమే ఈ ప్రధానమైన సంఘటనకు కారణమని నేను భావిస్తున్నాను. చాలా ఆరోపణలు వస్తున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఒక ప్రకటన చేశారు. ఎవరైతే ఒక డ్రైవర్ టూరిజమ్‌లో పనిచేసే వ్యక్తులు కూడా దీనిలో భాగస్వాములుగా ఉన్నారని చెప్పారో, అధ్యక్షా, ఇవి కొత్తగా వస్తున్న ఆరోపణలు కాదు. గతంలో రెండు, మూడు సార్లు పేపర్‌లో కూడా పబ్లిష్ చేయడం జరిగింది. ఎవరైతే కొంత మంది అధికారుల యొక్క భాగస్వామ్యంతో unauthorized గా ఇవన్నీ నడుపుతున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యం కూడా ఉంది. టూరిజమ్ అధికారులు భాగస్వామ్యమై ఉంటే అది చాలా తీవ్రమైన అంశం. టూరిజమ్ అధికారులు ఈ సంస్థలో భాగస్వాములుగా, ఇన్‌డైరెక్టుగా వాళ్లకు భాగస్వామ్యం ఉన్నా, వాళ్లు నడపడానికి ప్రభుత్వం ఎంఒయు చేసుకున్నంత మాత్రాన మాకు లైసెన్సు ఇచ్చినట్లే అని భావించే విధంగా వీటిని నిర్వహించడమంటే అది సరైన విధానం కాదు. కాబట్టి దీనిని పర్యవేక్షించటంలో గానీ, వాటిని నియంత్రించడంలో గానీ, వైఫల్యం చెందిన అధికారుల మీద చర్యలు తీసుకోవలసిన అవసరముందని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సంఘటన జరిగిన తరువాత అక్కడక్కడా కొన్ని ఆర్టికల్స్ కూడా దీనిలో వచ్చాయి. విజిలెన్స్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి కూడా దీనికి సంబంధించి కొన్ని రికమెండేషన్స్ చేశారు. ఈ విధంగా ఎటువంటి అనుమతులు లేకుండా, సరియైన సర్టిఫికేషన్స్ లేకుండా వాటిని నడపటం కరెక్టు కాదని కొన్ని నివేదికలు ఇచ్చినట్లుగా నేను చదివాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్నతాధికారులతో విచారణ వేశారు కాబట్టి ఆ విచారణ పరిధిలోకి ఈ అంశాలన్నీ ఉండే విధంగా సమగ్రమైన విచారణ దీనిమీద జరగాలి. అధ్యక్షా, నేను కోరేది ఒకటే. కొంత మంది ఎవరైతే స్వార్ధపరులున్నారో, వారు తమ స్వార్ధం కోసం కొన్ని సంస్థలను ఏర్పాటు చేసి దానిలో కొంత మంది అధికారులు భాగస్వాములుగా ఉండి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారో అటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం క్షమించకూడదు. అటువంటి వారెవరైతే ఉన్నారో వాళ్ల మీద విచారణ జరిపి తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరముందని నేను డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే గతంలో కూడా కొన్ని సంఘటనలు జరిగాయి. బోటింగ్ ఏజెన్సీలు ఏవైతే ఉన్నాయో బరంపార్కు నుంచి తిప్పాలనుకున్నప్పుడు కూడా అక్కడ కొంత ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యం గానీ, అక్కడ నడపడానికి వీళ్లేదని చెప్పిన నేపథ్యం గానీ కొన్ని వార్తలు కూడా గతంలో వచ్చాయి. కాబట్టి నేను కోరేది ఒక్కటే. ఎక్కడైతే బరంపార్కులు గానీ, దుర్గాఘాట్ గానీ, పున్నమి ఘాట్ గానీ, ఏ ఘాట్‌లోనైనా సరే దాని పర్యవేక్షణ బాధ్యతంతా టూరిజమ్ శాఖలో ఉంది. ఇటువంటి వారెవరైనా బోటు నడపాలనుకున్నప్పుడు ఏ బోట్ ఏజెన్సీ అయినా authorized కాకుండా unauthorized గా ఎవరు నడిపినా సరే వారిని నియంత్రించాల్సిన బాధ్యతంతా టూరిజమ్ శాఖ మీద ఉంది. అటువంటి పరిస్థితుల్లో unauthorized గా నడిపే వారిని నియంత్రించడంలో, నేను అనుకోవడం వచ్చిన వార్తలు గానీ, మనం చదువుతున్న దానిని బట్టి గానీ కొంత మంది అధికారులు, "అందరూ అని" నేను అనను గానీ కొంత మంది అధికారులు దానిలో భాగస్వాములు కావొచ్చు, కొంత మంది అధికారుల సహకారం ఉండబట్టే ఇవన్నీ సాధ్యపడతాయని మనకందరికీ తెలిసిందే. కాబట్టి అటువంటి అలక్ష్యాన్ని ప్రదర్శించిన అధికారులెవరైతే ఉన్నారో వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే దీనిలో చాలా ప్రొసీజర్స్ ఉన్నాయి. ఎవరైనా బోటు నడపాలంటే డ్రైవర్‌కు లైసెన్స్ ఉండాలి. మనకున్న సమాచారం ప్రకారం ఈ బోటు నడిపిన డ్రైవరు ఎవరైతే ఉన్నారో అతనికి కనీసం లైసెన్సు కూడా లేదని చెబుతున్నారు. ఒక వాహనాన్ని మామూలుగా చూస్తుంటాం. లైసెన్సు లేకుండా మామూలుగా ఒక బండి నడిపితేనే మనం వాళ్లను శిక్షిస్తాం. అటువంటిది ఎటువంటి లైసెన్సు లేని వ్యక్తి ఈ బోటుని నడపడానికి ఎలా సాధ్యపడిందని ఒక ప్రశ్న. అటువంటి పరిస్థితుల్లో

ఎందుకు అక్కడున్న అధికారులు ఆపలేకపోయారు, ఎందుకు నియంత్రించలేక పోయారు? ఆ పని చేసివుంటే ఈరోజు ఇంత మంది ప్రాణాలను మనం రక్షించగలిగే వాళ్లమని నేను తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నేను కోరేది ఒక్కటే. నేను ప్రభుత్వాన్ని, గౌరవ ముఖ్యమంత్రి గారిని కూడా కోరుతున్నాను. ఎందుకంటే మనకు River Conservative Board ఉంది. దానిలో చాలా ఉన్నాయి. బోటుకి సంబంధించిన సర్టిఫికేషన్ కావచ్చు, దానికి సంబంధించిన రూట్‌మ్యాప్ కావచ్చు, ఏవిధమైన అనుమతులు లేకుండా వాళ్లు తిప్పే ధైర్యం వాళ్లకు ఉంది. అంటే ఎంతో కొంత అధికారుల అండ ఉండబట్టే అది సాధ్యపడుతుందని మనందరికీ తెలిసిన విషయమే. ముఖ్యమంత్రి గారు కూడా స్పష్టంగా ఈ సభకు చెప్పారు. టూరిజమ్‌కు సంబంధించిన ఒక బోట్ డ్రైవర్ ఎవరైతే ఉన్నారో వాళ్లు భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. వాళ్లే ఉన్నారా, ఇంకెవరైనా కొంత మంది ప్రమేయం దీనిలో ఉందా, సమగ్రమైన విచారణలోకి ఈ అంశాలన్నీ తీసుకు వచ్చినప్పుడే ఇటువంటి సంఘటనలు జరుగకుండా ఉండటానికి ఆస్కారం ఏర్పడుతుంది. కేవలం సమర్థవంతమైన పర్యవేక్షణ ద్వారానే వీటిని మనం నియంత్రించగలం. కాబట్టి వీటిని పర్యవేక్షించే ప్రక్రియలో ఒక ప్రత్యేకమైన యంత్రాంగాన్ని, వ్యవస్థను ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వ పరంగా దృష్టి నిలపాలని నేను కోరుకుంటూ చనిపోయిన కుటుంబాలు ఎవరైతే ఉన్నారో వారికి ప్రగాఢమైన సానుభూతిని తెలియచేస్తున్నాను. ఎందుకంటే నేను చూశాను. చనిపోయిన వాళ్లు స్నేహితులు, రోజూ ఒకచోట వాకింగ్‌కు వెళుతుండే వాళ్లు. కులాలకు, మతాలకు అతీతంగా అందరూ కలిసి ఒక కుటుంబ సభ్యులుగా విహార యాత్రకు బయలుదేరిన సభ్యులు. కొంత మంది అలక్ష్యం వలన, నిర్లక్ష్యం వలన, స్వార్థం వలన వారు ప్రాణాలు కోల్పోవడం, ముఖ్యమంత్రి గారు కూడా వచ్చి వాటన్నింటినీ పర్యవేక్షించడం కూడా జరిగింది. నేను ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాను. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా దానిని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి (కొండేపి): అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం. నిన్న సాయంత్రం ఈ ఘటన గురించి తెలియగానే ప్రకాశం జిల్లా యావత్తూ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఒంగోలు నగరంలో సుమారు 5000 మంది ఆరోగ్య సంరక్షణలో భాగంగా రంగారాయుడి చెరువు మీద వాకింగ్ చేస్తూ ఉంటారు. వాళ్లల్లో కొంత మంది కార్తీక మాసం సందర్భంగా పుణ్య స్నానాలు ఆచరించాలని విహారయాత్రకు రావడం జరిగింది. అందులో అనుకోకుండా ఈ

దుర్ఘటన జరగడం, వారిలో ఎక్కువ మంది భార్యా భర్తలను కోల్పోయిన వాళ్లు, ఇద్దరూ చనిపోయిన వాళ్లు, కూతుర్ని, భార్యని కోల్పోయిన వాళ్లు ఉన్నారు. చనిపోయిన వారిలో మా నియోజకవర్గం కామేపల్లి గ్రామం నుంచి దాచర్ల భారతి గారు చనిపోయారు. ఆమె భర్త శివన్నారాయణ గారు ఆ బోటును పట్టుకున్నందు వలన ఆయన బ్రతికి బయటపడ్డారు. వాళ్లు చెప్పిన దాని ప్రకారం వద్దని చెప్పిన తరువాత కూడా త్వరగా వెళ్లి హారతి చూద్దామని, పవిత్రంగా జరుగుతున్న కార్యక్రమాన్ని దర్శించుకోవాలనే ఉద్దేశంతో రావడం జరిగింది. ఆ సమయంలో కొంత మందిని కాపాడిన మత్స్యకారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వెంటనే ఎస్‌డిఆర్‌ఎఫ్ టీములు వచ్చి గాలింపు చర్యలు చేపట్టడం, రెస్క్యూ ఆపరేషన్లు చేయడం, ముఖ్యమంత్రి గారు టెలి కాన్ఫరెన్సు ద్వారా అప్పటి నుంచీ ఇప్పటి వరకూ వెన్నంటే ఉంటూ మృతదేహాలను వెలికి తీయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఆ సమయంలో అందుబాటులో ఉన్న స్థానిక శాసనసభ్యులు గానీ, హోం మినిస్టర్ గారు, అఖిలప్రియ గారు, శిద్దా రాఘవరావు గారు, నారాయణ గారు వీళ్లందరూ వచ్చి ఆపరేషన్‌లో పాల్గొన్నందుకు ప్రజలు కూడా ప్రభుత్వం చేస్తున్న చర్యల పట్ల బాధ సమయంలో కూడా అండగా నిలిచినందుకు అభినందిస్తూ, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా లైసెన్సు ఇచ్చే విషయంలో కఠిన నిబంధనలను అమలు పరచాలి. టూరిజమ్‌కు సంబంధించి ఏవైతే నిబంధనలు ఉన్నాయో లైఫ్ జాకెట్లు తీసుకోవడం లాంటివన్నీ విధిగా పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రాణం చాలా విలువైంది. ముఖ్యమంత్రి గారిని మనం చూస్తున్నాం. ప్రజల ప్రాణాల కొరకు చాలా ఖర్చు పెడుతున్నారు. వైద్య పరీక్షలు కావచ్చు, ప్రజారోగ్యానికి, ప్రాణానికి విలువనిస్తూ వాళ్లను కాపాడటం కోసం చర్యలు తీసుకునే సమయంలో ఏ ఒక్క ప్రాణ నష్టం కూడా, వ్యక్తులు చేసే చర్యల వల్ల కావచ్చు, వ్యవస్థలో లోపాల వల్ల కావచ్చు, జరగకూడదనే లక్ష్యంతో పూర్తిగా చర్యలు తీసుకోవలసిన అవసరముంది.

ఈరోజు బాధిత కుటుంబాలకి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినందుకు వాళ్లకు జరిగిన నష్టాన్ని తీర్చలేకపోయినా ప్రభుత్వం ఆర్థికంగా ఆసరాగా ఉండేందుకు చేసిన ప్రయత్నానికి ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కొందరు తల్లి, తండ్రి కోల్పోయిన పిల్లలున్నారు. అటువంటి వారిని ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి గారు వాళ్లకు విద్య పరంగా వాళ్లను ఆదుకోవడంలో ఉదాసీనంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నిబంధనలు మార్చి రాత్రే పోస్టు మార్టం చేసి, వాళ్లకు అనుకూలంగా చేసి ఉదయానికే మృతదేహాలను ఇంటికి పంపించినందుకు ముఖ్యమంత్రి గారికి మా జిల్లావాసుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసుకుంటూ ఇటువంటి

సంఘటనలు ఎక్కడ జరిగినా రాష్ట్ర వ్యాప్తంగా టూరిజమ్ శాఖ ద్వారా కఠినమైన చర్యలు తీసుకోవాలి. లైసెన్సు విషయంలో గానీ, బోటు కాల పరిమితి విషయంలో కూడా ఎప్పటికప్పుడు చెక్ చేసి తగు చర్యలు తీసుకుని అందర్నీ కాపాడే విధంగా చూడాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

2.20 pm

డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు)ః అధ్యక్షా, ఏదైతే కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం, పవిత్ర సంఘమం వద్ద జరిగిన పడవ ప్రమాదంలో 19 మంది మరణించడమనేది తెలుగు ప్రజలందరి మనస్సులను చాలా బాధించింది. ఎందుకంటే ఇందులో చాలా మంది అబంసుభం తెలియని చిన్న పిల్లలు, మహిళలు ఉన్నారు. ఒకే కుటుంబంలో ఒకరు బ్రతికుండి ఒకరు చనిపోయిన దురదృష్టకరమైన పరిస్థితులు ఉన్నాయి. ఇవన్నీ మన తెలుగు ప్రజలందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిన పరిస్థితి. అందులో ప్రత్యేకించి, చనిపోయిన వ్యక్తులు ఒకే ప్రాంతానికి చెందిన, వాకర్స్ అసోసియేషన్ ఏదైతే ఒక సేవా దృక్పథంతో నడిచే ఒక అసోసియేషన్ నుంచి ఇంత మంది చనిపోవడం చాలా బాధ కలిగించింది. ఇటువంటి సంఘటనలు గతం నుంచి జరుగుతున్నాయి. గతంలో మా ప్రాంతంలో నర్సాపురంలో బియ్యపుతిప్ప వద్ద పడవ ప్రమాదం జరిగి 11 మంది చనిపోయిన పరిస్థితిని మేము చూశాము. అయితే ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అప్పటికప్పుడు సీరియస్‌గా తీసుకొని చర్యలు తీసుకోవడం, తర్వాత ఒకటి రెండు సంవత్సరాలు గడిచేటప్పటికి మళ్లీ ఆ సమస్యలు పాతపడిపోవడంతో మరలా ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయనే విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాలి. మన రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలను తీసుకోవాలి. ఎందుకంటే విడిపోయిన ఈ నవ్యాంధ్రప్రదేశ్‌లో టూరిజంను బాగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్నారు. వాస్తవం మరి. ఎందుకంటే గతంలో పర్యాటకులు ఎవరైనా ఊటీ గానీ, కొడైకెనాల్ గానీ వెళ్లేవారు. కానీ ఇవాళ అవన్నీ పొల్యూషన్‌తో నిండిపోవడంతో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహజ సిద్ధమైన గోదావరి అందాలు, పాపి కొండలు, శ్రీశైలం ఇటువంటి మంచి పర్యాటక ప్రాంతాలు ఇక్కడ ఉండటం వలన వాళ్లందరూ ఆకర్షితులవుతున్నారు. అందులో ప్రత్యేకించి కృష్ణా జిల్లాలో, ఏదైతే అమరావతి రాజధాని నిర్మాణాన్ని చూడాలనే ఉద్దేశంతో, కృష్ణమ్మతల్లి ఆశీస్సులను పొందాలనే ఉద్దేశంతో, పవిత్రమైన గోదావరి జలాలు కృష్ణా నదిలో కలిసే ప్రాంతాన్ని చూడాలనే ఉద్దేశంతో అనేక మంది పర్యాటకులు, వేలాది మంది, లక్షలాది మంది ఈరోజు ఈ రాష్ట్రానికి వస్తున్న విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకొని, కచ్చితంగా మంచి

జాగ్రత్తలను తీసుకోవాలి. సాధారణంగా పరిమితికి మించి ఎక్కువ మందిని బోటులోకి ఎక్కించడం ద్వారా ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఎందుకంటే గతంలో జరిగిన సంఘటనలను పరిశీలిస్తే పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించడం వలన ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. అలాగే డ్రైవర్లకు సరైన అనుభవం లేకపోవడం, అక్కడ ఉన్న రూట్ మీద సరైన అవగాహన లేకపోవడం, ఆ పడవలో, లేక బోట్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడం, లైఫ్ జాకెట్ల గురించి వార్తా పత్రికల్లో విభిన్న కథనాలను చూస్తున్నాము. అసలు లైఫ్ జాకెట్లే లేవని, కేవలం ఒక నలభై జాకెట్లను కొంటే అయ్యే ఖర్చు 40 వేలు, ఆ 40 వేలకు కూడా ఆ యజమాని కక్కుర్తిపడ్డాడని కొన్ని చోట్ల, కొన్ని చోట్ల 25 లైఫ్ జాకెట్లు ఉన్నాయి. కానీ ఎక్కువ మంది ఉన్నారు కాబట్టి కొంత మందికి ఇచ్చి మరి కొంత మందికి ఇవ్వకపోతే ఇబ్బందవుతుందని ఇవ్వలేదని రాశారు. అంటే ఈ రకంగా లైఫ్ జాకెట్ల విషయం గానీ, జాగ్రత్తల విషయాలను కూడా కచ్చితంగా మనం పరిశీలించి కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఇటువంటి సంఘటనలు సాధారణంగా కాలం చెల్లిన పడవులు, బోట్లను ఉపయోగించడం ద్వారా జరుగుతుంటాయి. అందులో మన ఏపీటిడీసీ బోటింగ్ యూనిట్ పరిధిలో కూడా ఇంకా చాలా పాత బోట్లు ఉన్నాయి. అధికారులతో చర్చించిన సందర్భంలో పాత బోట్ల స్థానంలో కొత్త బోట్లను తీసుకోవాలని సమావేశాల్లో నిర్ణయం తీసుకుంటున్నారు. కానీ ఆ నిర్ణయాన్ని అమలు చేసే విధానంలో ఆలస్యం కావడం వలన ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఏదేమైనా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఈ విషయం మీద ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టి బాధ్యులు ఎవరైతే ఉన్నారో వారి మీద క్రిమినల్ కేసులను నమోదు చేయాలి. ఎందుకంటే ఒకసారి ఒక తప్పు చేస్తే వంద సార్లు ఆలోచించుకునే విధంగా క్రిమినల్ చర్యలు వారి మీద ఉండాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ, వెంటనే స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకునే విధంగా రూ.10 లక్షలను ఎక్స్‌గ్రేషియాగా ప్రకటించడం మరియు వేగంగా పరిశీలించి పర్యవేక్షించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలను తెలియజేసుకుంటూ, ఏదేమైనా ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని, చనిపోయిన కుటుంబాలు ఎవరైతే ఉన్నారో వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుణ్ని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కదిరి బాబూరావు (కనిగిరి)ః అధ్యక్షా నిన్న కృష్ణా జిల్లాలో ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాటు, పవిత్ర సంఘమం దగ్గర ఏదైతే సంఘటన జరిగిందో, ఈ దుర్ఘటన చాలా విచారకరమైన దుర్ఘటన. ముఖ్యంగా 19 మంది చనిపోతే అందులో మా ప్రకాశం జిల్లాకు సంబంధించిన వారు 15 మంది చనిపోవడం చాలా దురదృష్టకరం. వాకర్స్ అసోసియేషన్ క్లబ్‌లో అయిదు వేల మంది సభ్యులు ఉంటారు. వారు ప్రతి రోజు

ఒంగోల్లోని రంగరాయుడు చెరువు దగ్గర వాకింగ్‌కి వెళుతుంటారు. కార్తీక మాసం సందర్భంగా విజయవాడలో పవిత్ర సంఘమం దగ్గరకు పోతే పవిత్రంగా ఉంటాము, ఇక్కడ పర్యటించాలని ఒక టూర్‌గా పెట్టుకొని కొంత మంది సభ్యులు ఇక్కడకు వచ్చారు. బోటు దగ్గరకు వచ్చింది 40 మంది గానీ, టోటల్‌గా నూటయాభై మంది రావడం జరిగింది. వాళ్లు 40 మంది ఈ బోటు దగ్గరకు రావడం, ఇక్కడ బోటు లేనప్పుడు లైసెన్స్ లేని బోట్లు అక్కడ ఉన్నప్పుడు, ఆ బోటులో ఎక్కడం చాలా దురదృష్టకం. అక్కడ అధికారులు గానీ, టూరిజానికి సంబంధించిన వ్యక్తులు గానీ, ఈ బోటుకు పర్మిషన్ లేదని వారికి చెప్పి ఉంటే, వాళ్లు ఎక్కకుండా ఉండేవాళ్లేమో. ఆ పరిస్థితులేమీ లేకుండా వాళ్లు ఆరోజు బోటు ఎక్కడం, అనుకోని పరిస్థితిల్లో అక్కడ ఇసుక దిబ్బలు ఉండటం వలన బోటు తిరగబడి, ఆ బోటు వాళ్ల పైన పడటం, వాళ్లు అక్కడి నుండి బయటకు రాలేని పరిస్థితుల్లో 15 మంది ప్రకాశం జిల్లా నుండి, ఒకరు నెల్లూరు జిల్లా నుండి మరొకరు ప్రక్క జిల్లా నుండి వచ్చి చనిపోవడవం చాలా దురదృష్టకరం. అంతేకాకుండా బాగా అభివృద్ధి చెందిన దేశాల్లో పడవులు గానీ, బోట్లు గానీ చాలా sophisticatedగా అందుబాటులోకి వచ్చాయి. మన క్రొత్తగా అభివృద్ధి చెందుతున్న అమరావతిలో, అది కాకుండా మనకు కృష్ణా నది కంటే అమరావతి రాజధాని చాలా బ్రహ్మాండమైన ఎడ్వైర్‌టైజ్‌మెంటుగా ఉంది. కొత్త రాజధాని ఏర్పడుతుంది. ఈ రాజధానిని చూడటానికి టూరిజం నుండి, ఇతర రాష్ట్రాల నుండి, అదే విధంగా మన రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రతి ఒక్కరు కూడా అమరావతిని చూడాలనే ఉద్దేశంతో వస్తున్న పరిస్థితి. అందులో భాగంగానే వీళ్లు కూడా రావడం జరిగింది. వీళ్లలో నాకు తెలిసిన వారు ఇద్దరు చనిపోవడం జరిగింది. వాళ్లలో ఒక మహిళ - ఒక పురుషుడు చనిపోవడం జరిగింది. ఆ సంఘటనపైన మన ప్రభుత్వం వెంటనే స్పందించి, మంత్రి సిద్ధా రాఘవరావు గారు గానీ, నారాయణ గారు గానీ, స్థానిక కృష్ణా జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలందరూ కూడా స్పందించిన తీరు చాలా బాగుంది. వెంటనే స్పందించి వారిని ఆసుపత్రులకు పంపించడం చాలా మంచి పరిణామం. ఎందుకంటే వాళ్లలో కొంత మంది చనిపోయినా, ఒక ఇరవై ముప్పై మంది బాగా దెబ్బలు తగిలిన వాళ్లు ఉన్నారు. వాళ్లందర్నీ ఆసుపత్రిలో చేర్పించి వెంటనే ఫస్ట్‌ఎయిడ్ చేయించి, వారిలో ఒక 17 మందికి వెంటనే బస్సులను ఏర్పాటు చేసి వారి స్వగ్రామాలకు పంపించడం, ఈ విధంగా ప్రభుత్వం స్పందించిన తీరు చాలా ప్రశంసించతగిన విషయం.

అదే విధంగా ఇద్దరు, ముగ్గురు కనిపించకుండా పోయారు. వాళ్లను కూడా మనం వెతకాల్సిన అవసరం ఉంది. వారి గురించి గాలింపు చర్యలను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాబోయే రోజుల్లో టూరిజం బాగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కృష్ణా నది అంటేనే పవిత్రంగా భావిస్తారు. ఇతర దేశాల్లో మంచి టెక్నాలజీతో కూడిన బోట్లు అందుబాటులోకి వచ్చాయి. మన

ముఖ్యమంత్రి గారు కూడా చాలా దేశాల్లో పర్యటించి వచ్చారు కాబట్టి, రాబోయే రోజుల్లో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా టూరిజమ్ శాఖ వారు స్ట్రాంగ్ డెసిషన్ తీసుకుని, ఈ సంఘటనకు బాధ్యులైన అధికారుల మీద తీవ్రమైన చర్యలు తీసుకొని, మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉందని నేను తెలియజేసుకుంటూ ముఖ్యమంత్రి గారు స్పందించిన తీరుకి మరోసారి మా ప్రకాశం జిల్లా తరఫున, చనిపోయిన కుటుంబాల తరఫున వారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. అదే విధంగా చనిపోయిన కుటుంబాల వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించడమనేది శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని అభినందించాల్సిన విషయం. ఈ విధంగా ముఖ్యమంత్రి గారు రాబోయే రోజుల్లో కూడా వారి కుటుంబాల వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా చూడాలని కోరుకుంటూ, ఆ చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు): అధ్యక్షా, కృష్ణాజిల్లాలో ఫెర్రీ ఘాటు పవిత్ర సంఘమం వద్ద, పవిత్రమైన రోజు, ఒక విహార యాత్ర విషాద యాత్రగా మారిన సంఘటన గౌరవ శాసన సభ్యులందరూ మాట్లాడారు. ఈరోజు గౌరవ ముఖ్యమంత్రివర్యులు చెప్పిన విధంగా ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ గానీ, టూరిజం గానీ, అమరావతి గడ్డ మీద ఈ రాష్ట్రంలో ముందుకు తీసుకుపోవాల్సిన సమయంలో ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు జరగడం చాలా బాధాకరం. ఎక్కడైనా గానీ భద్రతా ఏర్పాట్ల లోపం, శాసన సభ్యులు చెప్పిన విధంగా అందరూ కూడా ఈ టూరిజానికి వచ్చినప్పుడు లైసెన్స్ విషయం గానీ, అదే విధంగా బోట్ల ప్రమాణాలు గానీ, అదే రకంగా ఇక్కడ ఉన్న చట్టపరంగా, భద్రత పరంగా ఈ టూరిజం డిపార్ట్‌మెంటు తరఫున తీసుకోవాల్సిన అన్ని చర్యలను తీసుకొని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది.

మ. 2.30

అత్యున్నత చట్ట సభ మన శాసనసభ. ఈ సభలో మనమందరం కూడా జరిగినటువంటి ఈ సంఘటన మళ్లీ పునరావృతం కాకుండా చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అంతర్జాతీయంగా గానీ, జాతీయంగా గానీ ఒక అపారమైన అనుభవం ఉన్నటువంటి నాయకుడిగా ముఖ్యమంత్రివర్యులు అనేక Best proven facilities చూసి వచ్చినటువంటి వ్యక్తిగా వారికి ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సభలో ఎవరమైతే మనమందరం మాట్లాడినటువంటి వివరాలు గానీ, భద్రతపరంగా, ముఖ్యంగా అన్ని ప్రాంతాలలో ఎక్కడైనా గానీ మా రాయలసీమ ప్రాంతంలో కావచ్చు,

కృష్ణా జిల్లాలో కావచ్చు, ఎక్కడైనా కావచ్చు. కానీ ఈ విధంగా నీటికి సంబంధించిన ఒక ప్రాముఖ్యత గురించి, వారి భద్రత గురించి, ఈ యొక్క ఘటన జరిగినటువంటి పరిస్థితుల గురించి అందరం తెలుసుకున్నాం. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తూ మళ్లీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ (పిఠాపురం): అధ్యక్షా, పుణ్యకార్యానికి వచ్చి ప్రమాదానికి గురై చనిపోవడం దురదృష్టకరం. ఇటువంటివి మళ్లీ జరగకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముంది. ఎందుకంటే, రాష్ట్రంలో టూరిజమ్ అభివృద్ధి బాగా జరుగుతున్నటువంటి తరుణంలో ఇటువంటి సంఘటనలు జరగడమనేది దురదృష్టకరం. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో సంబంధిత అధికారులు తక్షణమే సంఘటనపై స్పందించి సత్వర చర్యలను చేపట్టిన కారణంగా 19 మంది రక్షించగల్గడమనేది జరిగింది. అందుకు కారకులైన వారందరినీ కూడా అభినందించాల్సిన అవసరముంది. ఇదే సందర్భంగా నేను కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలిచాను.

అధ్యక్షా, పర్మిషన్ ఉన్న బోట్స్‌ను మాత్రమే నదిలో అనుమతించే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలి. సాయంకాలం సమయం అయిపోయిన తరువాత జెట్టి ఎంట్రీ ఏదైతే ఉంటుందో ఆ ఎంట్రీని క్లోజ్ చేసే విధంగా చర్యలు చేపట్టడం వలన బయట పర్మిషన్ లేని బోట్లు జెట్టీకి రావడానికి వీలు లేకుండా ఉంటుందని చెప్పి తెలియజేస్తున్నాను. ఇటువంటి దుర్ఘటనలను దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత సముద్రతీర ప్రాంతాల్లో వేలాది సంఖ్యలో ఉన్న బోట్స్ అన్నింటికి safety equipments ఇవ్వడం జరిగింది. కొన్ని 100% subsidy మీద ఇచ్చారు. మరికొన్ని సబ్సిడీ మీద కూడా ఇవ్వడం జరిగింది. ఇన్ని కోట్ల రూపాయల మొత్తాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు బోట్స్‌కు సంబంధించి safety equipments మీద పెట్టినాక, బోట్స్ నడిపేవారు ఈ సేఫ్టీ ఈక్విప్‌మెంట్స్ వాడుతున్నారా లేదా అనేది పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులందరి మీద ఉంది. ఆ విధంగా అధికారులందరూ తక్షణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఉంది. ఎందుకంటే, ప్రభుత్వం అన్ని కోట్లు సేఫ్టీ ఎక్విప్‌మెంట్స్ పైన ఖర్చు చేస్తున్నప్పుడు వాటిని బోట్స్‌లో ఉపయోగిస్తున్నారో, లేదో కూడా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉంది. లైఫ్ జాకెట్స్ వగైరాలాంటివి తప్పనిసరిగా బోట్స్ నడిపేవాళ్లు ఉపయోగించాల్సి ఉంటుంది. జరిగిన ప్రమాదంపైన విచారణ చేయడానికి గానూ సీనియర్ ఆఫీసర్స్‌తో కూడిన ఒక కమిటిని వేస్తున్నట్టుగా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ కమిటిలో టెక్నికల్ సిబ్బందిని కూడా సభ్యులుగా వేయాల్సిన

అవసరముంది. ఇరిగేషన్ శాఖకు సంబంధించి గానీ, టూరిజమ్ డిపార్ట్‌మెంట్‌తోపాటు ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ గానీ, మెరైన్ డిపార్ట్‌మెంట్ వారికి పర్యవేక్షణ అవసరముంటుంది. కాబట్టి వీళ్లందరినీ కూడా కమిటీలో add చేస్తే బాగుంటుందని భావిస్తున్నాను. ఇదే కాకుండా నదుల్లో, కాలువల్లో ఎక్కడైతే బోటింగ్ జరుగుతుందో అక్కడ sand pockets ఏవైతే ఉన్నాయో, సంబంధిత శాఖకు సంబంధించి టెక్నికల్‌గా ఏ శాఖకు వస్తుందో ఆ ఏరియాస్‌ను ఐడెంటిఫై చేసి ఇప్పుడున్న బోట్స్‌ను నడిపించేవాళ్లకు రూట్ మ్యాప్‌ను ఇచ్చినట్లైతే బోటు ప్రమాదాలు జరగకుండా ఉంటాయనే విషయాన్ని తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా బోట్స్‌కు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికేట్స్‌పైన పర్యవేక్షణ అవసరం. అన్ని ప్రాంతాల్లో పర్యవేక్షణ అనేది తప్పనిసరిగా ఉండాలి. ఎందుకంటే, కోస్టల్ ఏరియా ఎక్కడైతే ఉందో, అన్ని ప్రాంతాల్లో తప్పనిసరిగా మెజర్స్ తీసుకోవాల్సిన బాధ్యత కూడా ఉందని తెలియజేస్తున్నాను. అంతేగాకుండా జరిగిన సంఘటనపైన గౌరవ ముఖ్యమంత్రి గారు తక్షణమే స్పందించి చేపట్టిన కార్యక్రమాల పట్ల కొంత వరకు నష్టం తగ్గింది. అందుకు గానూ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, జరిగిన సంఘటనలో ప్రమాదంబారిన పడకుండా ఉన్న వారిని రక్షించిన మత్స్యకారులు ఎవరైతే ఉన్నారో వారిని కూడా మన రాష్ట్రం తరఫున గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఎందుచేతనంటే, వాళ్లు కూడా ప్రాణాలకు తెగించి ప్రమాదం నుంచి పర్యాటకుల్ని రక్షించారు. కాబట్టి వాళ్లను గౌరవించాల్సిన అవసరముంది. అలా గౌరవించినట్లైతే రాబోయే రోజుల్లో ఎటువంటి బోటు ప్రమాదాలు జరగకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకోగల్గుతారని నేను భావిస్తున్నాను. అందులో మత్స్యకారుల పాత్ర కూడా ఉంటుందని కూడా నేను భావిస్తున్నాను. ప్రభుత్వం తరఫున మత్స్యకారులను గౌరవించి వాళ్లకు కూడా ఎంతో కొంత ఆర్థికంగా సహాయపడితే బాగుంటుందని సలహా ఇస్తున్నాను. రాబోయే రోజుల్లో మరింత కఠినతరమైన చట్టాలు చేసి మానిటరింగ్ చేస్తామని చెప్పిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఏలూరి సాంబశివరావు (పర్చూరు): అధ్యక్షా, నిన్న పవిత్ర సంగమం దగ్గర బోట్ ప్రమాదం జరగడమనేది చాలా దురదృష్టకరం. ఆ ప్రమాదంలో 19 మందికి పైగా యాత్రికులు చనిపోవడం, అందులో కూడా 17 మంది ప్రకాశం జిల్లావాసులు కావడం, అలాగే 21 మంది తీవ్రంగా గాయపడటం, మరో ఇద్దరి ఆచూకి లభించకపోవడం చాలా బాధాకరం, దురదృష్టకరం. ఇలాంటి సంఘటనలు కచ్చితంగా భవిష్యత్తులో మళ్లీ జరగకూడదని నేను ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ, ఇట్లాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కొంత వరకు దృష్టి పెట్టినట్లైతే ప్రమాదాలను కచ్చితంగా నివారించేందుకు అవకాశం ఉంటుంది. మీద్వారా ఈ సభ దృష్టికి రెండు విషయాలను

తీసుకువస్తున్నాను. కేవలం ఒక ఫెర్రి దగ్గరే, పవిత్ర సంగమం దగ్గరే కాకుండా మన రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో water transportation అనేది జరుగుతోంది. అంటే, మనకు సుమారు వెయ్యి కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఉంది. కాలువల మీద ఎక్కువగా water transportation అనేది జరుగుతోంది. సముద్రతీర ప్రాంతంలో ఫిషర్‌మెన్‌కు సంబంధించి గానీ, టూరిజమ్‌కు సంబంధించిన బోట్స్ గానీ తిరుతుంటాయి. అలాగే కృష్ణా, గోదావరి నదుల్లో నిత్యం కొన్ని వేల సంఖ్యలో బోట్స్ ద్వారా ట్రావెల్ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 100, 200 చోట్ల నిత్యం water transportation అనేది జరుగుతోంది. కొన్ని చోట్ల కేవలం విహార యాత్రకే కాకుండా బతుకుదెరువు నిమిత్తం కూడా ప్రజానీకం ఈ విధంగా బోట్స్ ద్వారా water transportation systemను ఉపయోగించుకుంటోంది. ఉదాహరణకు జగ్గయపేట నుంచి పల్నాడు ప్రాంతానికి వెళ్లడానికి కూడా ఒక పెద్ద జెట్టీ ఉంది. లారీల ద్వారా, జెట్టీ ద్వారా కూడా ట్రాన్స్‌పోర్టేషన్ అనేది జరుగుతోంది. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్‌పోర్టేషన్ ఎక్కడెక్కడైతే జరుగుతుంటుందో, అన్నింటినీ ప్రభుత్వం ఒకసారి సమీక్ష చేయవల్సిన అవసరం కచ్చితంగా ఉంది. అన్నింటిని సమీక్షించి అక్కడక్కడ తీసుకోవాల్సిన చర్యలపైన ప్రభుత్వం సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ప్రస్తుతం రోడ్డు సేఫ్టి వారోత్సవాలను చాలా బ్రహ్మాండంగా నిర్వహిస్తోంది. అటువంటి కార్యక్రమాలపైన ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా గానీ, ప్రభుత్వాధికారులను అందులో ఇంకా బాగా భాగస్వాములను చేయడం ద్వారా చాలా వరకు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో చాలా వరకు రోడ్డు ప్రమాదాలను నివారించుకోగలిగాం. అలాగే, దీనికి కూడా ఒక water safety organization ను గానీ, లేకపోతే బోట్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టి ఆర్గనైజేషన్‌ను గానీ ఏర్పాటుచేసి, ఏదోఒక యాక్టివిటీని తీసుకుని అందులో ప్రజలు మరియు అధికారులను ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరముంది. అయితే, ఇప్పటికే కొన్ని చట్టాలు, నిబంధనలు ఉన్నప్పటికి కూడా వాస్తవంగా ఎక్కడైతే ఈ పరిస్థితులున్నాయో అక్కడ వాటిని పాటించకపోవడమనేది బాధాకరం. అందువల్లే ఈ ప్రమాదం జరిగింది. వాటిని ఇంకా కొంత స్ట్రిక్ట్‌గా మనం ఇంప్లిమెంట్ చేయాలంటే, వాళ్లకు అవగాహన కల్పించడం కూడా అవసరం. ఇప్పుడేదైతే Road Transport Corporation ఉందో అలాగే భవిష్యత్తులో మనం inland water ways ద్వారా transportation ను పెంచుకోవాలని అనుకుంటున్నాం. అలాగే టూరిజమ్ నందు కూడా ట్రాన్స్‌పోర్టేషన్‌ను పెంచుకోవాల్సిన అవసరముంది. మనకు river based capital ఉంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారు రాజధాని అభివృద్ధిని బ్రహ్మాండంగా ముందుకు తీసుకుపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనం భద్రత పరంగా చర్యలు తీసుకుని ఒక నమ్మకాన్ని, భరోసాను టూరిస్ట్‌లకు గానీ, ప్రజలకు గానీ కల్పించాల్సిన బాధ్యత మనపైన ఉంది. కాబట్టి సంబంధిత సిబ్బందికి ఆ రకమైన ట్రైనింగ్ ఇప్పించడంలో గానీ, అర్హులైన వారికి

లైసెన్స్‌లు ఇప్పించడంలో గానీ, బోట్స్‌కు సంబంధించి అక్కడ క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితుల గురించి గానీ perfect గా అన్ని నిబంధనలను పాటించే విధంగా సిస్టమేటిక్‌గా సిబ్బందికి శిక్షణనిచ్చే కార్యక్రమాన్ని చేపట్టాల్సిన అవసరముంది. అందుకుగానూ ఒక ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటుచేయాల్సిన అవసరముంది. ఎందుకంటే, ఇప్పుడు చాలా కొత్త పరిస్థితి మనకు ఎదురైంది. ఎక్కడైనా కూడా గతంలో unorganized గా జరుగుతోంది. దీన్ని institutionalize చేయవల్సిన అవసరముంది కాబట్టి మన రాష్ట్రంలో రాష్ట్ర స్థాయిలో ఒక Training Institute ను గనుక ఏర్పాటుచేసుకోగల్గితే ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే, ఇలాంటి బోట్ ప్రమాదాలు జరిగినప్పుడు ఒక బ్లూ మాన్యువల్‌ను తయారుచేసుకుని, ఇటువంటి ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా ఏ వ్యవస్థ సత్వరమే స్పందించాలి, ఏ డిపార్ట్‌మెంట్ బాధ్యత తీసుకోవాలనే అంశంపై గనుక ఒక స్పష్టతతో, ఒక manual ను తయారుచేసుకోగల్గితే అనుకోకుండా ఏదైనా దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగినప్పుడు ఆ విధానాన్ని మనం ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి, జరిగిన సంఘటనకు సంబంధించి, మరణించిన వారి కుటుంబాల వారికి ఈరోజున సభ మొత్తం ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తోంది, మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటుంది. అన్ని రకాలుగా ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలను అందిస్తున్నందుకు మీద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ మరణించిన వారందరి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

2.40 PM

మిస్టర్ స్పీకర్ ః ప్రభాకర్ చౌదరి గారు..

శ్రీ వి. ప్రభాకర్ చౌదరిః అధ్యక్షా, నిన్నటి రోజున జరిగిన సంఘటనకు సంబంధించిన దృశ్యాలను టీవీల్లో చూస్తుంటే, చూస్తున్న ప్రతిమనిషి మనసును కలచివేశాయి. ఆ సమయంలో ముఖ్యమంత్రి గారు వేరే రాష్ట్రంలో ఉండి ఉన్నప్పటికీ కూడా అధికారులను అప్రమత్తం చేసి ఎస్.పి గారిని, కలెక్టర్ గారిని ఘటనా స్థలానికి వెళ్లాల్సిందిగా సూచనలు చేశారు. అది నిజంగా ప్రశంసనీయం. ఈ రాష్ట్రాన్ని తన స్వంత కుటుంబంగా భావిస్తూ, ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యలు, పర్యవేక్షణా మూలంగా కొంత ప్రాణనష్టాన్ని కూడా నివారించుకోగలిగాం. చిన్న విషయాన్ని తమకు మనవి చేస్తాను.. ఇటీవల నేను అనంతపురం శిల్పారామంనకు సంబంధించి బోట్ కావల్సి ఉండగా ముంబాయ్ వారితో మాట్లాడాను. అందులో సింగల్ ఇంజన్, డబుల్ ఇంజన్ ఉంటాయి ఏం కావాలని అడిగారు, వాటికి సంబంధించి పలు రేట్లును కూడా చెప్పడం జరిగింది. దీనిని బట్టి నాకు అర్థం అయింది ఏమిటంటే నాణ్యతను బట్టి వారు

రేట్లు నిర్ధారించేటువంటి పరిస్థితి ఉన్నట్లు అర్థం అయింది. ఆవిధంగా మొదటిగా మనం ప్రభుత్వపరంగా బోటు నాణ్యత పట్ల కూడా దృష్టి సారించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. నిర్వహణలో ఎక్కడైనా అప్రమత్తంగా ఉండకుండా అలసత్వం వహించినట్లైతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటే మా అందరికీ కూడా ఆత్మ స్థైర్యం వస్తుంది. ఈ రాష్ట్రం బాగా అభివృద్ధి చెందాలి, టూరిజం హబ్‌గా ఏర్పడాలని ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పర్యాటకుల ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా, వారి ఆత్మస్థైర్యాన్ని పెంచాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. ఇందులో మత్స్యకారులు కూడా వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి, రక్షించే ప్రయత్నం చేశారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఆ ఇరువురిని శాసనసభలో ప్రశంసించడం అరుదైన విషయం. ఇంతగా సమాజంలో మేము మంచి చేస్తే మంచిని పెంచి, పోషించే రీతిలో ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం ఉందనే భావన వారిలో నెలకొనేందుకు దోహద పడుతుంది. దీనితోపాటు ఒక అథారిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిజంగా ఈ విధానం మంచి ఉద్దేశం. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ అథారిటీ దోహదపడుతుందని తెలియజేస్తున్నాను. పర్యాటకుల ఆత్మస్థైర్యాన్ని మరింతగా పెంచేందుకు ప్రభుత్వం మరింతగా చర్యలు తీసుకుంటుదని సభ ద్వారా కోరుకుంటూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటున్నాను.

MR.SPEAKER: Phillip Tocher Garu.

SRI PHILLIP C.TOCHER: Speaker Sir, I am pained and convey my heart felt condolences to the members of the bereaved families who lost their loved ones in the holy pilgrimage tour. I also thank our Chief Minister who took swift action, visited the site and also granted compensation to the families who lost their dear ones. I pray God that the departed souls may rest in peace and the family members may overcome the tragedy.

మిస్టర్ స్పీకర్ : ఆంజనేయులు గారు.

శ్రీ జి.వి.ఆంజనేయులు (వినుకొండ): నిన్న జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం, బాధాకరం అయినప్పటికీ మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆ సంఘటన జరిగినప్పుడు ఇక్కడ లేకపోయినా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ సహాయక చర్యలు అత్యవసరంగా చేపట్టాలని వారు ఆదేశాలు ఇవ్వడం సహాయక చర్యలన్నీ కూడా వేగవంతంగా జరగడం జరిగింది. దీనిలో భాగం పంచుకున్నవారిని, సహాయక చర్యల్లో పాల్గొన వారికి అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. వారిని సత్కరించాల్సిన అవసరం ఉందని కూడా తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలోటూరిజం

పెరిగేందుకు అనేక అవకాశాలున్నాయి. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆలోచన కూడా టూరిజాన్ని అభివృద్ధి చేయాలి అని, భారత దేశంలోనే మొదటి స్థానంలో ఉండాలనేటువంటి వారి ఆకాంక్షలు నెరవేరాలి. ఇతర రాష్ట్రాల నుండి మాత్రమే కాకుండా ఇతర దేశాల నుండి వేలాదిమంది మన రాష్ట్రానికి వచ్చి టూరిజాన్ని సంతోషంగా చూడాలి, ఎంజాయ్ చేసే పరిస్థితి రావాలి. అలాగే మన రాష్ట్ర ప్రజలకు కూడా టూరిజం వారియొక్క ఆనందానికి, ఆహ్లాదానికి, రాష్ట్ర ప్రజలకు కూడా ఉపయోగపడే విధంగా, ఆహ్లాదకరంగా భవిష్యత్తులో టూరిజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. జరిగిన సంఘటనకు విచారించాల్సిన అవసరం ఉంది. అయితే దీనివలన మనం కుంగి పోవాల్సిన అవసరం లేదు. దీనిని ఒక లెసన్‌గా మనం తీసుకుని, అత్యాధునిక బోట్స్ వినియోగంలోకి తీసుకురావాలి, పెద్దపెద్ద బోట్స్ కాకుండా చిన్నచిన్న బోట్స్ కూడా various types of boats ను 10 మంది వచ్చినా, 40 మది వచ్చినా 50 వచ్చినా కూడా వెళ్లేందు వీలుగా various types of boats ను వాడటం అవసరం . అలాగే చిన్నచిన్న ప్రమాదాలను సైతం తట్టుకునేందుకు శక్తి ఉండే ఆధునిక పరిజ్ఞానంతో కూడిన బోట్స్‌ను వావడం అత్యంత అవసరం. ఇటువంటి వాటిపై అభద్రతా భావం తొలగిపోవాలంటే మంచి శిక్షణా కేంద్రాన్ని ఏర్పరచి శిక్షణ ఇవ్వాలి. ఇటువంటి శిక్షణా కేంద్రాలను పెంచాలి. మనకు మంచి అవకాశాలు ఉన్నాయి కాబట్టి టూరిజం బాగా అభివృద్ధి చెందేందుకు వాటన్నింటినీ ఉపయోగించుకోవాలి. ఇటువంటి సంఘటనలు ఇకముందు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నాను. దీనికి బాధ్యులైన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలి. మనకు పెద్దఎత్తున ఉన్న కోస్టల్ కారిడార్, గోదావరి, కృష్ణా రివర్స్‌ను కూడా ఉపయోగించుకుంటూ ట్రాన్స్‌పోర్ట్‌ను కూడా పెంపొందించుకోవాలి. ట్రాన్స్‌పోర్టు వలన లాభపడిన అనేక దేశాలు కూడా ఉన్నాయి. కాబట్టి ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానాలను అమలు చేసినట్లైతే తప్పనిసరిగా మనకున్న నదులను, సముద్రయానాన్ని పెద్ద ఎత్తున ఉపయోగించుకుని ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు పెద్ద ఎత్తున తగ్గించుకోగలం. దీనితో కోట్లాది రూపాయల ఆదాయం రాష్ట్రానికి సమకూర గలదు. దీనిని అమలు చేయాల్సిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, చాలా మంది గౌరవ సభ్యులు అనేక సూచనలు చేశారు. ఈ సంఘటన పట్ల ఆవేదన కూడా వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఎవరన్నా చనిపోతే రూ.5.00లక్షలు ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇటీవల జీవిత బీమాను కూడా తీసుకువచ్చాం. ప్రమాదంలో పూర్తిగా వికలాంగులు అయితే కూడా

రూ.5.00లక్షలు ఇవ్వాలని కూడా నిర్ణయం తీసుకుంటూ ముందుకు పోతున్నాం. జాతీయ రహదారుల్లో జరుగుతున్న ప్రమాదాలను తగ్గించేందుకు, దానిని స్ట్రీమ్ లైన్ చేస్తూ పూర్తిగా కంట్రోల్ చేయడం కోసం అనేక చర్యలు చేపట్టాం. అయితే ఊహించని విధంగా ఈ సంఘటన జరగటం చాలా బాధ కలుగుతోంది. మనకున్న వెయ్యి కిలో మీటర్ల సముద్ర తీరాన్ని, నదులను ట్రాన్స్‌పోర్టేషన్‌కు ఉపయోగించుకుంటే ఉపయోగకరంగా ఉంటుదని చాలా మంది సభ్యులు చెప్పారు. Inland Water Ways మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం, అది కూడా ముక్త్యాల నుండి ఇక్కడకు తీసుకురావడం, అమరావతి వరకు Inland Water ways కు ఫౌండేషన్ వేసి, ఇనాగ్యురేషన్ చేసి వర్క్స్‌ను స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం. అటువంటి సమయంలో రాష్ట్రం అంతటా వాటర్‌ను ఏవిధంగా ఉపయోగించుకోవాలని, ఇప్పుడే కాదు ఎప్పుడూ కూడా మన రాష్ట్రంలో బావులు, చెరువులు, రిజర్వాయర్స్‌కు, సముద్ర తీరానికి ఈతకు వెళ్లడం వంటివి అలవాటు చేసుకున్నారు. ఇటువంటి సందర్భంలో వ్యక్తులు కూడా వారి స్వార్థానికి వెళ్లి సమస్యలు సృష్టిస్తున్నారు. అందుకే అటువంటి వారిపట్ల నిర్మొహమాటంగా వ్యవహరిస్తూ, వారిని కఠినంగా శిక్షిస్తాం. ప్రస్తుతం మన సభ్యులు కొన్ని సూచనలు ఇచ్చారు. దీనికి ప్రత్యేకమైన వ్యవస్థ ఎందుకంటే ఇన్‌లాండ్ వాటర్ వేస్ వస్తుంది. ఎందుకంటే ఒక ప్రక్క రవాణా, మరో ప్రక్క టూరిజానికి ఉపయోగపడుతుంది కాబట్టి దీనికొక వ్యవస్థను క్రియేట్ చేయడమే కాకుండా దీంట్లో కూడా వారిని రక్షించడానికి, సేఫ్టీ చాలా ముఖ్యం. కాబట్టి సేఫ్టీ మెజర్స్ మనం తీసుకోవల్సిన అవసరం ఉంది. ఇందులో ప్రధానంగా అందరు చెప్పేది బోట్స్‌కు ఒక standard ఉండాలి. ఇందుకొక వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని అనుకున్నాం. అన్ని వెహికల్స్ రిజిస్ట్రేషన్ చేయడం, మోటారు వెహికల్స్‌కు ఎటువంటి స్టాండర్స్ ఉన్నాయో అటువంటి standards fix చేయడం, అందులో ఉండే డ్రైవర్స్‌కు ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వడం. స్కిల్ డెవలప్‌మెంట్ చేయడం, వారిని రెగ్యులైజ్ చేయడం, ఎవరైనా సరిగా చేయని వారిపై చర్యలు తీసుకునే వ్యవస్థను కూడా తయారు చేయాల్సిన అవసరం ఉంది.

2.50 PM.

అదేమారుగా ఎప్పటికప్పుడు ఈ సర్వీసు స్టాండర్డ్స్‌లో గానీ, సేఫ్టీ స్టాండర్డ్స్‌లో గానీ.. ఇప్పుడే కొంతమంది మిత్రులు చెప్పినట్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా బాగా డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది. ఎక్కడనో బల్ల కట్టూ ఇలాంటివి కట్టేసి వెళ్లిపోవడం, ఇసుక మెట్ట పడినప్పుడు ఆ వాటర్ వేస్ కరెక్టుగా.. ఇక్కడ కూడా జరిగాయి. ఇన్సిడెంటు చూస్తే, టెక్నికల్‌గా there is a problem. వాళ్లకు రూటు కరెక్టుగా తెలిసి ఉంటే ఆ రూటుకు పోయేవాడు కాదు. అది గానీ జరిగి ఉంటే ఈ ప్రమాదం వచ్చేది కాదు. నాలెడ్జ్ లేకుండా, జాగ్రత్త లేకుండా ఇష్టానుసారంగా చేయడం వలనే ఈ ఘోర ప్రమాదం జరిగే పరిస్థితి

వచ్చింది. అదేమారు కొంతమంది మాట్లాడినప్పుడు... నావిగేషన్‌కు ఎక్విప్‌మెంట్ కూడా లేటెస్ట్‌గా వచ్చింది. అలాంటి ఎక్విప్‌మెంట్‌ను మనం ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. అలాంటి ఎక్విప్‌మెంట్ ఉపయోగించే ముందు... కొన్ని అయితే ఎట్లా అయితే మనకు ఎక్విప్‌మెంట్‌లో మనం లేటెస్ట్ ఎక్విప్‌మెంట్స్, అన్ మేన్డ్ డ్రైవర్స్ కూడా కార్లకు వస్తున్నారు. అలాంటివి వచ్చినప్పుడు ఎప్పుడూ కూడా eco friendly గా మనవాళ్లు కొంతమంది Eco sound system వస్తుందని సూచనలు చేశారు. అలాంటిది ముందుగా అండర్ గ్రౌండ్‌లో కూడా వాటర్‌లో పోయేటప్పుడు ఎక్కడైనా గానీ ఈ సాండ్ కేస్టింగ్ గానీ ఇలాంటివి ఉంటే, అలాంటివన్నీ కూడా డిటెక్ట్ చేయడానికి అవకాశాలున్నాయి. అవన్నీ కూడా డెఫినేట్‌గా తీసుకుంటాం. అదేమారుగా, ఇంకోపక్కన చూస్తే, డబుల్ ఇంజిన్ ఒక్కటే కాదు, ఇప్పుడు లేటెస్ట్‌గా చాలా వచ్చాయి. ప్రపంచమంతా వచ్చాయి. మనం కూడా అలాంటి టెక్నాలజీస్ అన్నీ అడాప్ట్ చేయాల్సిన అవసరం ఉంది.

ఇంకోపక్కన అధ్యక్షా, ఈరోజు సభ్యులు విష్ణుకుమార్ రాజుగారు చెప్పినట్లు ఎక్కడైనా negligence ఉంటే inaction of Tourism Department గానీ, లేకుంటే ఇంకా కొన్ని ఇటువంటి ఇష్యూలుంటే చాలా జాగ్రత్తగా వెళ్లాల్సిన అవసరం ఉంది. టూరిజం డిపార్ట్‌మెంట్‌లో ఎక్కడా కూడా సేఫ్టీ దగ్గర compromise కాలేదు. Tourism లో నడిపే బోట్లకు సంబంధించి టూరిజం మరియు ఇరిగేషన్ రెండు డిపార్టుమెంట్‌లు రెగ్యులేట్ చేస్తున్నారు. ఇంకా ఈ వ్యవస్థని పటిష్టం చేస్తాం. విశాఖపట్నంలో నడిపే బోట్లలో కూడా లైఫ్ జాకెట్లు లేవని చెప్పి ఫిర్యాదు చేస్తున్నారు. అలాంటివి ఉంటే మాత్రం, ఎక్కడైనా సరే మీరు నడపకపోయినా ఫర్వాలేదు గానీ, సేఫ్టీ దగ్గర ఎవ్వరూ compromise కావడానికి వీలు లేదు. చాలా ఫర్మ్‌గా కూడా యాక్ట్ చేస్తామని చెప్పి నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇంకొక పక్కన అధ్యక్షా, ఈరోజు మనం చూస్తే ఏదైతే మెరైన్ పోలీసు కూడా యాక్టివ్‌గా లేరని కొన్ని సూచనలు ఇచ్చారు. ఇప్పుడు మన దగ్గర ఇటీవలి కాలంలో ఈ టూరిజంను బాగా ప్రమోట్ చేయడం, అదేమారుగా వాటర్ టూరిజం, వాటర్ రిలేటెడ్ యాక్టివిటీస్‌ని ఎక్కువగా మనం ప్రమోట్ చేసే పరిస్థితికి వచ్చాం. దానివల్ల దీనికి మ్యాచింగ్ ఏదైతే ఉందో దానిని కూడా మనం పర్ఫెక్ట్ చేసుకుని సేఫ్టీ కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఒకవేళ ఆలస్యం అయినా పర్వాలేదు గానీ, నేను ఈరోజు వెళితే అధ్యక్షా, ఒక బాధితుడు చెప్పిన మాటలు వింటే చాలా బాధ కలుగుతుంది. ఆయన ఒకటే అన్నాడు. మీరు టూరిజం అన్నారు, పవిత్ర సంఘం అన్నారు, మావాళ్లు ఇక్కడికి వచ్చారు, ఈరోజు సంఘటన జరిగింది. సేఫ్టీ లేదనే బాధపడే పరిస్థితికి వచ్చాడు. అది చూశాక మనసుకు చాలా బాధేసింది. ఒక వ్యక్తి గానీ, ఒక వ్యవస్థలో ఉండే లోపాలు గానీ కరెక్టు చేయలేకపోతే ఏవిధంగా పబ్లిక్ ఫీల్ అవుతారనేది ఇది ఒక

ఉదాహరణ. అదేమారుగా ఇంతకుమునుపే సభ్యులు నరేంద్ర గారు, మిగిలిన వాళ్లు కొన్ని విషయాలు చెప్పారు. భవానీ ఐలాండ్‌లో ఉండే టూరిజం వాళ్ల సూపర్‌వైజర్ టీం.. ఏదైతే unauthorized boat వచ్చిందో, అది ఎట్లా వచ్చిందీ, ఎట్లా అక్కడ ఉంది, ఉన్నప్పుడు మన వాళ్లు కంట్రోల్ చేశారు గానీ ఎందుకు వాళ్లని నివారించలేకపోయారు, అదేమారుగా ఎంప్లాయిస్ కొంతమంది ఎవరైనా ఇన్‌వాల్వ్ అయి ఉంటే వాళ్లపైన ఏమి యాక్షన్ తీసుకున్నారు అని కూడా అడిగారు. నేను ఇప్పుడే డిపార్ట్‌మెంట్‌లో అడిగితే ఒక మూడు నెలల ముందు ఒక ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంట్‌కు వచ్చింది. ఎవరైతే భవానీ ఐలాండ్‌లో పనిచేసే హోటల్ మేనేజర్ పైన, అదేమారుగా ఒక బోటు డ్రైవర్ "గేదెల శీను" అని ఆయనపై వచ్చిందని చెప్పారు. దానిపైనే వాళ్లని ఇక్కడ్నుంచి బదిలీ చేశారు. బదిలీ చేసిన తర్వాత ఇంకా ఎంక్వైరీ చేస్తున్నారు. ఆ రిపోర్టు కూడా వస్తూనే... అదేమారు ఇప్పుడు కూడా accused గా "గేదెల శీను" ని పెట్టడం జరిగింది. తప్పకుండా, ఎవరైనా సరే తప్పు చేస్తే మాత్రం తప్పించుకోలేరు. డెఫినీట్‌గా కఠినంగా శిక్షిస్తామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. ఒకవేళ గానీ వాళ్లు ఇన్‌వాల్వ్ అయి ఉంటే, ఇలాంటి ఆశకు లోబడి, ఇలాంటి అఘాయిత్యం గానీ వాళ్లు చేసుంటే డెఫినీట్‌గా క్రిమినల్ కేసూ కూడా పెట్టి వాళ్లని శిక్షిస్తాం. ఉద్యోగమే కాదు, క్రిమినల్ కేసు కూడా పెట్టి, ప్రాణాలతో ఆడుకునే అవకాశం ఎవ్వరికీ లేదు. అలాంటివి చేసిన వాళ్లపై మాత్రం కఠినంగా యాక్షన్ తీసుకోవల్సిన అవసరం ఉంది. డెఫినీట్‌గా కఠినంగా శిక్షిస్తామని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇంకొక పక్కన ఇందులో పార్టనర్స్ ఉన్నారని అన్నారు. అవి కూడా ఎంక్వైరీ చేస్తాం. Everything enquiry చేసి, ఎవరైనా సరే తప్పు చేస్తే మాత్రం వదిలిపెట్టే సమస్యే లేదని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అదేమారుగా విజిలెన్స్ కూడా చెప్పారు. విజిలెన్స్‌పై కూడా నేను ఇప్పుడే మనవాళ్లని అడిగాను. విజిలెన్స్ వాళ్లు నవంబరులో ఒక రిపోర్టు ఇచ్చారు. వాళ్లు కూడా ఇదే మారుగా వెరిఫై చేసి ఆ రిపోర్టును బేస్ చేసుకుని కొన్ని నిర్ణయాలు కూడా చేశారు. ఇంకా అవన్నీ కూడా వెరిఫై చేపిస్తాం. విజిలెన్సే కాకుండా ఇంతవరకు ఎవరిపైన అయినా ఫిర్యాదులు వచ్చి ఉన్నా అవన్నీ కూడా వెరిఫై చేస్తాం. ఎవరైనా డిపార్ట్‌మెంట్‌లో take it for granted గానీ, లేకుంటే collusion ఉంటే మాత్రం చాలా ఫర్మ్‌గా యాక్షన్ తీసుకుంటామని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇంకోపక్కన అధ్యక్షా, ఈరోజు మనవాళ్లు చెప్పినదానిపైన డ్రైవర్స్‌కు లైసెన్స్ లేకుండా crew ఎవరైతే ఉన్నారో, అలాంటివి కూడా కొన్ని ఇప్పుడే మనవాళ్లు రిఫర్ చేశారు. టోటల్ వ్యవస్థనే ప్రక్షాళన చేయడం కోసం, అవసరమైతే ప్రత్యేకంగా ఒక వ్యవస్థ క్రియేట్ చేస్తాం. ఇంతవరకూ టూరిజం పికప్ కాలేదు. ఇప్పుడిప్పుడే పికప్ అవుతోంది. వాటర్ టూరిజంపైన ఆసక్తి పెరిగింది. అలాంటిది పెరిగినప్పుడు

దీనిపైన చాలా ఫర్మ్‌గా ఉండాల్సిన అవసరం ఉంది. ఎవరైతే ప్రయాణీకులున్నారో, టూరిస్టులున్నారో వాళ్లకి ఒక నమ్మకం కల్పించాలి. నమ్మకం కల్పించడమే కాకుండా ఇంకొక పక్కన వాళ్ల యొక్క సేఫ్టీ అన్ని విధాలా కాపాడాల్సిన అవసరం ఉంది. ఒక రోడ్డు సేఫ్టీ ఎట్లా అయితే కాపాడుతున్నామో, ఒక రెయిల్ సేఫ్టీ ఏవిధంగా అయితే కాపాడుతున్నామో, విమానాల్లో ఎక్కినపుడు విమానాల్లో ఎక్కిన పాసెంజర్లుకు సేఫ్టీ ఎట్లా అయితే ఇస్తున్నామో, అదేమారుగా ఈ బోట్స్ గానీ, ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్‌లో ప్రయాణించే వ్యక్తుల యొక్క సేఫ్టీ కూడా కాపాడవలసిన అవసరం ఉంది. దానికి కూడా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పి నేను మీకు తెలియజేస్తున్నాను.

అదేమారుగా అధ్యక్షా, కొంతమంది చాలా కఠినంగా కూడా యాక్టు చేయాలని అన్నారు. నేను ఒకటే హామీ ఇస్తున్నాను. ఈ సంఘటను ఒక demonstration గా తీసుకుంటాం. కొంతమంది బాగా పనిచేసిన వాళ్లు ఉన్నారు. వాళ్లని అభినందిస్తున్నాను. అదే సమయంలో ఎక్కడైనా ల్యాప్సెస్ ఉంటే అవన్నీ కరెక్ట్ చేసుకుంటాం. అదేమారుగా కొంతమంది collude అయి ఉంటే మాత్రం వాళ్లపైన గట్టిగా యాక్షన్ తీసుకుంటామని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

అదేమారుగా అధ్యక్షా, ఈరోజు ఇంకా మిగిలిన సభ్యులు various suggestions ఇచ్చారు. అన్నిటికంటే ముఖ్యంగా confidence ఒకటి క్రియేట్ చేయాలి. ఆ కాన్ఫిడెన్స్ క్రియేట్ చేస్తే ప్రజల్లో ఒక నమ్మకం వస్తుందని కూడా చెప్పడం జరిగింది. రెండవది కూడా మనం చూస్తే పోయిన ప్రాణాలు మనం తేలేము గానీ ప్రాణాలు విలువైనవి. వారి బాధ చూసినప్పుడు చాలా బాధ కలుగుతుంది. ఒకే కుటుంబం, ఒక ఆశయంతో, ఎవరైతే వాకర్స్ అసోసియేషన్ పెట్టుకుని, తద్వారా వాలంటరీ సర్వీసు చేస్తూ వాళ్లందరూ కలిసి 60 మంది ఒక టీంగా ఇక్కడికి రావడం, అందులో దగ్గరదగ్గర 25 నుంచి 30 మంది వాళ్లు దీంట్లో ఎక్కడం చాలా బాధ కలుగుతుంది. వాళ్లు ఒక పవిత్రమైన కార్యక్రమం కోసం వచ్చారు. అలాంటి వాళ్లు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందంటే చాలా బాధ కలుగుతుంది. ఏదేమైనా ఈ ఘటన జరిగిన వెంటనే, నేను కేరళలో ఉంటే వెంటనే ఫోన్ చేసి మాట్లాడాను. మళ్లీ టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాను. నిరంతరం పర్యవేక్షించాం. రాత్రి అంతా కూడా మన వాళ్లందరూ కూడా యాక్టివ్‌గా పనిచేశారు.

అదేమారుగా అధ్యక్షా, మీరు చూస్తే అక్కడికి వచ్చిన వీళ్లే కాకుండా ఇద్దరు మామూలుగా ఫిషర్‌మెన్. వాళ్ల లైవ్‌లీహుడ్ కోసం అక్కడ బోట్లు పెట్టుకుని తిరుగుతున్నారు. అలాంటి శ్రీ నడికుదిటి పిచ్చయ్య, శ్రీ కన్నా శివయ్య. వీళ్లిద్దర్నీ మనస్ఫూర్తిగా అభినందించాలి. ఎందుకంటే మాకెందుకులే

అనుకోకుండా అక్కడ ఎక్కడైతే అరుపులు వినపడ్డాయో, ప్రమాదం కనపడిందో వెంటనే స్పాట్‌కి వెళ్లిపోయారు. స్పాట్‌కి వెళ్లి వాళ్లకి తగిన విధంగా, వాళ్ల ప్రాణాలు కూడా లెక్కపెట్టుకోకుండా ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నం చేశారు. దీనివల్ల ప్రాణ నష్టం కొంత తగ్గింది. అలాంటి ఇద్దరికీ కూడా చెరో రూ.5 లక్షలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం తరఫున నిర్ణయం తీసుకున్నాం.

(ఈ సమయంలో సభ్యులు అంతా బల్లలు చరిచారు)

ఎందుకంటే ఒకపక్క బాధ్యత లేకుండా ప్రవర్తించిన crew. ఒకపక్క ప్రమాదం జరిగింది అనగానే బాధ్యతతో ప్రవర్తించిన ఫిషర్‌మెన్ కమ్యూనిటీ. అంటే ఈ రెండూ కూడా మనం చూస్తే ఎంత contrast ఉందో మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. అక్కడ లాభాల కోసం కక్కుర్తి పడి ప్రాణాలు పోగొట్టిన వ్యక్తులు, ఇక్కడ లాభాలు కాకుండా ప్రాణాలు కాపాడటానికి ప్రాణత్యాగం అయినా ఫర్వాలేదు, ఏమైనా ఫర్వాలేదు అని చెప్పి ముందుకుపోయిన వ్యక్తులు. That is the difference. అలాంటివారిని మనం అన్ని విధాలా అభినందించాల్సిన అవసరం ఉంది.

అదేమారుగా అధ్యక్షా, డిపార్ట్‌మెంట్ కూడా, మిగిలినవారందరూ కూడా వెళ్లారు. వెళ్లి ఎక్కడికక్కడ మనవాళ్లు ప్రయత్నం చేశారు. వాళ్లు కూడా చేసిన తర్వాత ఇప్పుడు ఒకటే ఆలోచిస్తున్నాం. పోలీస్ ఎంక్వైరీ పెర్‌ఫెక్ట్‌గా చేస్తాం. కొంతమంది డౌట్ కూడా... ఏదైతే మీరు ఎంక్వైరీ చేస్తున్నారో మళ్లీ ఏమైందో మాకు తెలియడం లేదు. దానివల్ల కూడా ప్రమాదం వస్తోంది. కాబట్టి కఠినంగా శిక్షించి, కఠినంగా శిక్షించామని ప్రజలకు కూడా తెలిస్తే భయపడతారని చెప్పారు. దీనికి డెఫినెట్‌గా ఒక టైం బౌండ్ ప్రోగ్రాం పెడతాం. Conviction ఇప్పిస్తాం, punishment ఇప్పిస్తాం, అదేమారుగా ఆ రిపోర్టు అవసరమైతే ఈ సభలో మళ్లీ పెడతానని చెప్పి కూడా నేను మీకు హామీ ఇస్తున్నాను. అది కూడా చేపిస్తాం.

3.00 PM

అదే సమయంలో ఒక standard operational procedure తయారుచేయాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో ట్రాన్స్‌పోర్టేషన్‌లో మనం ముందుకుపోతున్నాం. Water transportation అన్నింటికంటే cost effective. అదేవిధంగా Tourism Promotion కి వాటర్ చాలా ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. కేరళ రాష్ట్రం Water Tourism తో చాలావరకు ముందుకు వెళ్లగలిగింది. అందుకు standard operational procedure తయారుచేయడం, అవసరమైతే దీనికి ఒక వ్యవస్థను పెడతాం. వ్యవస్థను పెట్టి ఎక్కడిక్కడ రెగ్యులేషన్‌ను తీసుకొస్తాం. Modern Boats ను తెప్పిస్తాం. ఆపరేషన్‌కు పనికి

రాని బోట్లను, సేఫ్టీకి ప్రమాదం ఉంది అన్న బోట్లను కండం చేస్తాం. డ్రైవర్స్ అందరికీ లైసెన్సులు ఇస్తాం. రోడ్లపై నడిచే వాహనాలకు ఎలాగైతే మనం పర్మిషన్స్‌ను time to time regularize చేస్తున్నామో అదేవిధంగా సేమ్ విధానం పెడతామని నేను మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఎక్కడికక్కడ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను తయారుచేయడం, ఆ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను standardized చేయడం, దానిని నిర్వహించడం చాలా అవసరం, అది కూడా చేపిస్తానని నేను మీకు తెలియజేస్తున్నాను.

నిన్న ఎవరైతే చనిపోయారో వారందరికీ మనం సంతాపం ప్రకటించాం. ప్రతి ఒక కుటుంబానికి కాకుండా ప్రతి ఒక వ్యక్తికి కూడా రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తాం. చిన్న వాళ్లు గానీ, పెద్ద వాళ్లు గానీ ప్రతిఒక్కరికీ.. ఇప్పటివరకు 19 మందే కాక crew extra ఉన్నారు. ఆ crew ఏమి చేయాలో ఆలోచించాలి. కాబట్టి 19 మందికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తాం. కాపాడిన ఇద్దరు ఫిషర్‌మెన్స్‌కు కూడా ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పన ఎక్స్‌గ్రేషియా ఇస్తాం. ఇది కాకుండా ఎవరైతే హాస్పిటల్‌లో ఉన్నారో.. అందరూ వెళ్లిపోయారు, ఇంకా నలుగురు మాత్రమే ఉన్నారు. అందులో ఒక్కరే ప్రమాదంలో ఉన్నారు. ఇంకొకరిపై ఇంకా కొంచెం కాన్సంట్రేట్ చేయాల్సి ఉంది. వారి ఇద్దరితో నేను మాట్లాడాను. వారు బాగానే ఉన్నారు. ఎవరైతే హాస్పిటల్‌లో ఉండి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారో వారిద్దరికి ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున డబ్బులిచ్చి, ఇంకోపక్క ఎవరైతే కొంచెం సీరియస్‌గా ఉన్నారో, వారి ప్రాణాలు కాపాడాలని డాక్టర్‌కు, మేనేజ్‌మెంటుకు ఒకటే చెప్పాను, ఏ డాక్టర్‌ని అయినా, ఏ ఎక్విప్‌మెంటునైనా తీసుకురండని, అవసరమైతే పేషెంట్‌ను షిఫ్ట్ చేయాలంటే చేయండని, ప్రాణం కాపాడుదాం అని కోరాను. ఆ ఇద్దరి విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను. మరొక్కసారి ఈ సంఘటన పట్ల చాలా బాధ కలుగుతోంది. ఒక్కొక్కసారి జరిగిపోయిన తరువాత మనం ఎన్ని ప్రయత్నాలు చేసినా, కొంతవరకు ప్రమాదాన్ని నివారించ గలిగాం గానీ, ప్రాణాలు కాపాడలేకపోయాం.

ఈ విషయం నాకు తెలిసినప్పటి నుంచి దీనిపై నేను శ్రద్ధ పెట్టాను. ఉదయం వచ్చిన వెంటనే స్పాట్‌కు వెళ్లి చూశాను. హాస్పిటల్‌కు వెళ్లి చూసి ఇక్కడకు వచ్చాను. First Hand Information తో వచ్చాను. ఇక్కడ ఉండే వారందరికీ నేను హామీ ఇచ్చేది, భవిష్యత్తులో ఈ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకొని, ఒకప్రక్క ఈ Boat safety గానీ, బోట్‌లో ఉండే ఎక్విప్‌మెంట్ గానీ, ఇంకొకప్రక్క నిర్వాహణ బాగా చేయడం గానీ, అదే మాదిరిగా వాటర్ కండిషన్ గానీ, monitoring weather conditions గానీ, ఎంతమంది ప్యాసింజర్స్.. 20, 25 మంది ఎక్కే బోట్లో45 మందిని ఎక్కించారు. అక్కడ ఇంకా జనాలు ఉండివుంటే ఇంకా ఎక్కించేవారు. అంటే ఎంత ఆత్రమంటే డబ్బుల కోసం కక్కుర్తి పడి ఇలాంటి తప్పులు

జరుగుతున్నాయి. దీనిని కూడా రెగ్యులేట్ చేస్తాం. ఎంతమంది బోట్‌లో ఎక్కాలో అంతమందే ఎక్కాలి. ఒకరిని ఎక్కువ ఎక్కించినా తప్పకుండా పనిష్మెంట్ ఉండేవిధంగా, దీనిపై సూపర్‌విజన్‌ను పెడతాం. దానికొక వ్యవస్థను పెట్టి అన్ని విధాలా సూపర్‌వైజ్ చేస్తామని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఎక్కడికక్కడ ఈ బోట్లను అక్రిడేట్ చేయడం, సేఫ్టీ గానీ, ఇవన్నీ చేయడం, దీనికి ఒక Professional Body ని క్రియేట్ చేయడం, అదే కాకుండా అవసరమైతే best practices available all over the world ఉంటే అవన్నీ తీసుకురావడం, ఒకపక్క safety equipment, boasts safety, దీనిని ఎప్పటికప్పుడు accredited చేయడం, అదేవిధంగా safety precautions తీసుకోవడం, training institute పెట్టి వీరందరికీ ట్రెయిన్ చేయడం, ఎప్పటికప్పుడు రెగ్యులేట్ చేయడం, అన్ని విధాలా చేసి, పడవలలో పోయే వ్యక్తులకు ఎక్కడా ప్రమాదం జరగకుండా చేయడం కోసం, ఏమేమి చేయాలో అన్ని చర్యలు తీసుకుంటానని తెలియజేసుకుంటూ మరొక్కసారి.. చనిపోయిన వాళ్లను తీసుకురాలేము గానీ మన ప్రగాఢ సానుభూతి తెలియజేసుకుంటూ ఆ నలుగురిని అన్ని విధాలా ఆదుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఇద్దరికి లక్ష లక్ష రూపాయలు ఇస్తామని నేను చెప్పాను, ఇంకా ఇద్దరు సీరియస్‌గా ఉన్నారు. వారిని పూర్తిగా కాపాడి, ఇంకొకరికి అయితే రూ.50 వేలు చొప్పున ఇద్దరికి ఇస్తాం. ఒకావిడ రికవరి అయితే ఆవిడకు లక్ష రూపాయలు ఇస్తాం. ఇంకోఆవిడ రికవరి అయిన తరువాత ఆవిడకు కూడా ఒక లక్ష రూపాయలు ఇస్తానని తెలియజేసుకుంటూ.. ఏదిఏమైనా ఈ సంఘటన పట్ల బాధ పడుతూ ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పి మరొక్కసారి ఈ సభ ద్వారా ప్రజలకు హామీ ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను, నమస్కారం.

మిస్టర్ స్పీకర్: గౌరవ మాజీ శాసనసభ్యుల మరణాల పట్ల సంతాప ప్రతిపాదన.

సంతాప ప్రతిపాదనలు :

1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ నందిగం రంగ స్వామి నాయుడు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ నందిగం రంగ స్వామి నాయుడుగారు 1983-84 మరియు 1985-89 సంవత్సర కాలంలో చిత్తూరు జిల్లా కుప్పం శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు.

వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2017 వ సంవత్సరము జులై 5వ తేదీన మరణించారు.

2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఉప్పలపాటి అప్పల సూర్య నారాయణ రాజు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ ఉప్పలపాటి అప్పల సూర్యనారాయణ రాజు 1972–78 సంవత్సర కాలంలో విశాఖపట్నం జిల్లా జామి శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2017 వ సంవత్సరము జూలై 22వ తేదీన మరణించారు.

3 ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పిట్ల వెంకటసుబ్బయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ పిట్ల వెంకట సుబ్బయ్య గారు 1967–72, 1972–78 మరియు 1978–83 సంవత్సర కాలంలో నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2017 వ సంవత్సరము ఆగస్టు 23వ తేదీన మరణించారు.

4 ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు డా. రావెల వెంకట రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

డా. రావెల వెంకట రావు గారు 1978–83 సంవత్సర కాలంలో గుంటూరు జిల్లా సత్తెనపల్లి శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2017వ సంవత్సరము సెప్టెంబర్ 6వ తేదీన మరణించారు.

5 ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ జుత్తు జగన్నాయకులు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ జుత్తు జగన్నాయకులు గారు 2009–2014 సంవత్సర కాలంలో శ్రీకాకుళం జిల్లా పలాస శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2017 వ సంవత్సరము నవంబర్ 4వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి మృతికి సంతాపంగా ఈ సభ రెండు నిమిషాలు మౌనం పాటిస్తుంది.

(అనంతరం సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

దయచేసి కూర్చోండి.

All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

1. A copy of the "Andhra Pradesh Electricity Regulatory Commission, APERC (Adaptation) Regulation, 2014 (Regulation No.4 of 2014 and First Amendment to APERC (Licensee's duty for supply of Electricity on request) Regulation, 2013 (Regulation No.5 of 2014) in compliance with section 182 of the Electricity Act,2003."

2. A copy of the 46th Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year 2014-15 (02.06.2014 to 31.03.2015) as required under section 394 of the Companies Act,2013".

3. A copy of the 3rd Annual Report of the Andhra Pradesh Electricity Regulatory Commission for the year 2016-17 as required under sections 104 & 105 of the Electricity Act,2003.

PAPER PLACED:

A copy of the "Report of the decisions of the Business Advisory Committee taken at its meeting held on 10th November, 2017."

MR.SPEAKER: Now, introduction of the Government Bills. I request the Minister for Water Resources to move the motion for leave to introduce the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2017.

SRI DEVINENI UMAMAHESWARA RAO (MINISTER FOR WATER RESOURCES) : Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2017."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2017."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR. SPEAKER: I shall now request the Deputy Chief Minister (Home) to move the motion for leave to withdraw the Andhra Pradesh Money Lenders Bill, 2015. (L.A.Bill No.28 of 2015).

SRI N.CHINA RAJAPPA, DEPUTY CHIEF MINISTER (HOME): Speaker Sir, I beg to move:

"That leave be granted to withdraw the Andhra Pradesh Money Lenders Bill, 2015.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to withdraw the Andhra Pradesh Money Lenders Bill, 2015.

(PAUSE)

The motion was adopted and the Bill was Withdrawn.

Mr. SPEAKER:Now, I shall request the Minister for Transport on behalf of the Minister for Panchayat Raj, Rural Development & Information Technology to move the motion for leave to introduce the Andhra Pradesh Panchayat Raj, (Amendment) Bill, 2017.

SRI K.ATCHANNAIDU, MINISTER FOR TRANSPORT ON BEHALF OF THE MINISTER FOR PANCHAYAT RAJ, RURAL DEVELOPMENT & INFORMATION TECHNOLOGY: Speaker Sir, on behalf of the Minister for Panchayat Raj, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj, (Amendment) Bill, 2017.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj, (Amendment) Bill, 2017.

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Transport to move the motion on behalf of the Deputy Chief Minister (Revenue, Registration & Stamps) for leave to introduce the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2017.

SRI K. ATCHANNAIDU, MINISTER FOR TRANSPORT ON BEHALF OF THE DEPUTY CHIEF MINISTER (REVENUE, REGISTRATION & STAMPS): Speaker Sir, on behalf of the Deputy Chief Minister (Revenue), I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2017.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2017.

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Transport to move the motion on behalf of the Minister for Agriculture for leave to introduce Dr.Y.S.R.Horticultural University (Second Amendment) Bill, 2017.

SRI K.ATCHANNAIDU, MINISTER FOR TRANSPORT ON BEHALF OF THE MINISTER FOR AGRICULTURE: Speaker Sir, on behalf of the Minister for Agriculture, I beg to move:

"That leave be granted to introduce Dr.Y.S.R. Horticultural University (Second Amendment) Bill, 2017."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce Dr.Y.S.R. Horticultural University (Second Amendment) Bill, 2017."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Water Resources to move the motion for leave to introduce the Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Bill, 2017.

3.10PM

SRI DEVINENI UMAMAHESWARA RAO, MINISTER FOR WATER RESOURCES: Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Bill, 2017.

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Water Resources Development Corporation (Amendment) Bill, 2017.

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

MR. SPEAKER: The House stands adjourned to meet again tomorrow at 9.00 a.m.

(The House then adjourned at 3.14 p.m. to meet again at 9.00 AM on Tuesday, the 14th November 2017)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati”.